# అనుభవము - Experience

మనము ఎన్నో మార్లు విన్న ప్రకారం, మనము ఎన్నో పాఠములు అనుభవముచేతనే నేర్చుకుంటాము - ఇది ఎంతైనా నిజం. అనుభవం అనునది గొప్ప గురువు. అయినప్పటికి, జ్ఞానవంతుడు ప్రతి పని వ్యక్తిగత అనుభవంచేత నేర్చుకొనుటకు ప్రయత్నించడు. ప్రతిది ఈ విధంగా నేర్చుకొనుటకు జీవితం ఎంతో చిన్నది.

తెలివిగలవాడు లేక జ్ఞానవంతుడు ఇతరుల అనుభవాలనుండి నేర్చుకొని మేలు పొందుటకు వారి తప్పు ఒప్పులను గమనించును. రెండవ ప్రపంచయుద్ధం తదుపరి మొదటి "క్రైసర్" వాహనం తయారీ దీనికి శ్రేష్ఠమైన ఉదాహరణ. ఒకవేళ దీనిని తయారు చేసినవాడు మొట్టమొదటి వాహనములను సృష్టించినవారివలె మొదలుపెట్టి ఉండిఉంటే, అతని కారు మొదటి గుర్రముల అవసరత లేని రథమువలె వుండెడిది. వారికున్నంత అనుభవం లేకపోయినను, అతడు వారి వాహనములయొక్క ఆకారమును, రూపమును, దాని ఉద్దేశ్యములను బాగుగా అధ్యయనం చేసెను. అందుచేత వారి అనుభవంనుండి అతడు మేలు పొందెను.

ఈ తెలివి లేక జ్ఞానం మనందరిలోను కనబడదు. ఎందుకనగా, ప్రతి తరంవారు తమంతట తామే కష్టపడి చాలా విషయాలు నేర్చుకొనుటకు పట్టుపడతారు. వారు వారి తల్లిదండ్రుల అనుభవమును పట్టించుకొనక, వారి తాతముత్తాతలవలె చేతులు కాల్చుకొన్నంత వరకు పట్టు విడువరు.

ఎన్నో విషయాలు స్వంత అనుభవంచేత నేర్చుకొనుటకు కష్టతరమగును. వీధిలో ఆటలాడుట హానికరమని తెలుసుకొనుటకు వాహనములవలన అకస్మాత్తుగా దుర్ఘటన సంభవించినచో, అది ఎప్పటికీ మరువలేని పాఠమగును. కాని ఈ అనుభవంనుండి మనం మేలు పొందుటకు మనం ఎక్కువకాలం జీవించలేకపోవచ్చు

తల్లిదండ్రులుగా, మన పిల్లలు మనమాటవిని నేర్చుకొనినట్లయితే మనం వారిని ఎంతగానో కాపాడగలము. అందుచేత మనం వారికి సూచనలను పదేపదే చెప్పి, అవి వారి హృదయములయందు ముద్రించబడునట్లు చూస్తాము.

పౌలు మనకు చెప్పుచున్న ప్రకారం - "ఏలయనగా ఓర్పువలన లేఖనములవలన ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:4).

అటుపిమ్మట మనకు బైబిలును అనుగ్రహించి, తద్వారా ఆయన పరిశుద్ధ సిద్ధాంతములను నేర్పుట, హెచ్చరించుట మరియు బోధించుటలో దేవుని ప్రేమ మరియు జ్ఞానమును చూడగలము.

జ్ఞానవంతుడు దేవుని వాక్యముయొక్క ప్రాముఖ్యతను పదేపదే చెప్పటలోని అవసరతను గ్రహించును. అందుచేత పేతురు మాటలు మనం జ్ఞాపకముచేసుకొనగలము. "ప్రియులారా, ...మీకిప్పుడు వ్రాయుచున్నాను... అపొస్తలులద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకముచేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను". బెరయ ప్రాంతమందు శిష్యులు థెస్సలొనీకలో ఉన్న వారికంటె ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతి దినమును లేఖనములు పరిశోధించిరి.

మనము మన అనుదిన బైబిలు పఠనముయొక్క ప్రాముఖ్యతను గ్రహించి, ప్రతి దినం మన లేఖనములయందు పఠనములను చదువుటకు ఈ అద్భుతమైన పనిముట్టును ఉపయోగించెదము. దీని పేరు "ది బైబిలు కంపేనియన్". దీని ప్రకారం చదివితే, మనం సంవత్సరమునకు పాత నిబంధన ఒక్కమారు మరియు క్రొత్త నిబంధన రెండు మార్లు పూర్తి చేయగలము. అనుదిన బైబిలు పఠనము ఎంతో మంచి అలవాటు. దీనిద్వారా మనం దేవునిచే ఎన్నుకొనబడిన ప్రజలయొక్క శోధనలు మరియు అనుభవములు మరియు వారి తప్పిదములనుండి మనము నేర్చుకొని బుద్ధిహీనులవలె అంతులేని పరిహారము కట్టకుండ మేలు పొందగలము. దేవుని బిడ్డలుగా

# ఆలోచన - Thinking

హెన్రీ ఫోర్డ్ అనబడు ఒకానొకడు ఈ విధంగా అనెను - "నీవు చేయగలవని అనుకొనినచో చేయగలవు; నీవు చేయలేవని అనుకొనినచో చేయలేవు".

ఈ చిన్న సందేశం ఎంత త్వరగా మొదలయినదో అంత త్వరగా ముగిసినది, అయినను అది మనకు నేర్పు పాఠము శక్తివంతమైనది. అది క్రీస్తు యేసు మాటలతో ఏకీభవించుచున్నది. "(నమ్ముట) నీవలననైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమే". (మార్కు 9:23).

అన్ని గొప్ప కార్యములు ఒకానొకప్పుడు వట్టి ఆలోచనలే. మన ఆలోచనే మన స్వభావమును నిర్ధారించును. మరియు అందువలన రాజైన సొలొమోను ఇట్లనెను - "అట్టివాడు తన ఆంతర్యములో లెక్కలు చూచుకొనువాడు". (సామెతలు 23:7).

మన వ్యక్తిత్వం మన ఆలోచనలయొక్క ప్రతిఫలముగానున్నది. ఈ రోజుల్లో చెడుతలంపులు అధిక వ్యామోహముతో కూడినవిగానున్నవి. వైద్యశాలలు జీవితంలో ఓడిపోయినవారితో నిండియున్నవి. దీనికి కారణమేమనగా, వారు సరియైన ఆలోచనలు కలిగియుండలేదు. మనం సఫలమగుటకు, ఆనందంగానుండుటకు మరియు దేవునికి అంగీకారముగానుండుటకు సరియైన ఆలోచనలు కలిగియుండవలెను.

మనం విశ్వాసంకలిగి నమ్మకం కలిగియుండగలమని అనుకొనవలెనని క్రీస్తు మనకు బోధించెను. "మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి (దొరకినవని) నమ్మినయెడల మీరు వాటినన్నిటిని పొందుదురని వారితో చెప్పెను" (మత్తయి 21:22).

ఆయన ఆవగింజంత విశ్వాసం ఉన్నను వారు కొండలను కదిలించుదురని శిష్యులతో చెప్పెను. "అందుకాయన - మీ అల్పవిశ్వాము చేతనే, మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి - ఇక్కడనుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును" (మత్తయి 17:21). పేతురు ఆ పెద్ద పెనుగాలిని చూచి భయపడినప్పుడు ఆయన పేతురును గద్దించెను. యేసు ఇట్లనెను - "అల్పవిశ్వాసీ, యెందుకు సందేహపడితివని" అతనితో చెప్పెను (మత్తయి 14:13). పేతురు నడువగలనని అనుకున్నప్పుడు నీళ్ళమీద నడువగలిగెను, కాని ఎప్పుడయితే అతడు చుట్టుప్రక్కలు చూచి సందేహించెనో అతడు మునగసాగెను.

మనం కూడ జీవితమనే పెనుతుఫానుతోకూడిన సముద్రము మీద నడువగలమని నమ్మినప్పుడు నడువగలము. మరియు దేవుడు వాగ్దానముచసినదానిని తప్పక నిలబెట్టుకొనునని నమ్మవలెను. మనం సందేహించినట్లయితే, సమస్యలనబడు అలలచేత కొట్టబడి మునిగిపోవుట ఖాయం. అందుచేత మనం మునగక నీటిపై తేలుటకు పొలు మనలను నిశ్చయమైన ఆలోచనావిధానం కలిగియుండమని చెప్పెను. ఆయన ఈ విధంగా చెప్పెను - "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి".

మన వ్యక్తిత్వమేమిటో మన ఆలోచనలు నిర్ణయించునని మరియు నమ్మినవానికి సమస్తమును సాధ్యమని, మనం విశ్వాసముతో ప్రార్థించినయెడల మనం పొందగలమని నమ్మినయెడల మనం దేవునికి ఇష్టపూర్వకమైన ఒక స్థిరమైన గట్టి నమ్మకమును అలవరచుకొందుము. మరియు మనం బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే మన వెంటవచ్చునని మరియు చిరకాలము మనం ప్రభువు నివాసమందు ఆనందించెదమని తెలుసుకొందుము.

జ్ఞాపకముంచుకొనుడి - "నీవు చేయగలవని అనుకొన్నచో చేయగలవు, నీవు చేయలేననుకొనినచో చేయలేవు".

# బాధ - Trouble

"స్త్రీ కనిన నరుడు కొద్ది దినములవాడై మిక్కిలి బాధనొందును" యోబు 14:1.

మనం ప్రతి రోజు వార్తాపత్రికల నిండా ఘోరమైన విషయాలు, క్రూరమైన మరణాలు, భయంకరమైన కరువులు, యుద్ధములు మరియు తెగుళ్ళనుగూర్చి చదువుతాము. అయినప్పటికి, ఇవి మనకు లేక మన దగ్గర బంధువులు, స్నేహితులకు జరిగితే తప్ప, మనం మన దారిన ఆనందంగా వెళతాము. వార్తాపత్రికలలోని ముఖ్య అంశాలలో ఎన్నో లెక్కలేని కోట్ల వ్యక్తిగత సమస్యలు ఉన్నవి, వీటినిగూర్చి కొద్ది మందికి మాత్రమే తెలుసు.

ఇది వింతగా అనిపించవచ్చును, కాని బాధ అనునది మన జీవితంలోని ఎంతో ప్రాముఖ్యమైన అంశము. మరియు ఇది లేనట్లయితే ఒకరి వ్యక్తిత్వమందు ఏదో లోటు కనిపించును. మనం ఈ విధంగా చెప్పబడినాము - "ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును". మనం ఇక్కడ ఆగిపోయి, బాధల్లో ఉన్నామనునది దేవుడు మనలను ప్రేమిస్తున్నాడనడానికి సాక్ష్యమనుకొనవచ్చు కాని ఇది ఆవస్యకముగా ఇట్లు ఉండనవసరంలేదు. కొన్ని సమస్యలు దేవుడు మనపై మోపితే, కొన్ని మనంతట మనం తెచ్చుకున్నవి. తరచు మనం మనంతట మనం కొని తెచ్చుకొన్న బాధలకు దేవున్ని బాధ్యునిగా నిలబెడతాము. అయినప్పటికీ, మన సమస్యలకు మన ప్రతిక్రియ మరియు మన బాధలకు మన పరిష్కారమంతటిని భూమంతటికిని న్యాయాధిపతి చూచుచున్నాడు. మన బాధలు మనకు ఓర్పును సహనమును ఇవ్వవు, కాని వాటికి మనం ఏ విధంగా చలిస్తున్నామన్న దానిబట్టి మన వ్యక్తిత్వముండును. మనం గద్దింపును ఉపదేశమును ధరించవలెను గాని ముడుచుకొని సోలిపోకూడదు. మరియు దేవుడు మనకు పాఠం నేర్పిస్తున్నాడని గమనించవలెను.

యోనా తన చేతులతో తాను చేసిన తప్పిదమునకు దానివలన తనకు కలిగిన బాధకు దేవుని బాధ్యునిగా నిలబెట్టలేకపోయెను. కాని అతడు ప్రభువువైపు తిరిగినప్పుడు, దేవుడు అతనికి విడుదలనిచ్చెను. కొన్ని మార్లు మనం దేవుడు మనకు చూపిన దారి విడిచి ప్రక్కదారి పడతాము. ఆ దారిలో దేవుడు మనలను మార్చుటకు ఒక అడ్డురాయి వేసినప్పుడు, మనం తెలుసుకొనక లేచి మరల ఆ (తప్పు) దారియందే కొనసాగుతాము. దేవుడు బాలాకునొద్దకు వెళ్ళవద్దని బిలాముతో చెప్పెను. మరియు మనంకూడ తరచు బిలామువలె మనకిష్టమైనది చేయుటకు నిశ్చయించుకొని, మనకు అనుకూలంగా పరిస్థితులను త్రిప్పకొనుటకు ప్రయత్నిస్తాము. మనం బాధల్లో చిక్కుకొన్నప్పుడు వీటికి కారణం దేవుడని నిందించి, వాటినుండి తప్పించబడిన తరువాత అదే దారిలో సాగుతాము.

బాధలు మనకు పాఠమునేర్పు గురువుగా నుండవలెను. మనం అధ్యయనంచేసి పరీక్షలో సఫలంకానట్లయితే, దేవుడు మనకు నేర్పగోరిన పాఠమును కోల్పోయినట్లే.

మనం బాధలచేత కొట్టబడి హింసించబడి పడిపోయినప్పుడు మనం తిరిగి గుడ్డిగా లేచి మరల పరుగు తీయుటమాని, మన పరిస్థితిని తేరిచూచుకొందుము. బహుశా మనం దేవుని దారిలో నడువడంలేదేమో. చేప కడుపులోనుండగా యోనా ఆలోచించుకొనుటకు ఎంతో సమయం దొరికెను. మన జీవనశైలి ఎంత వేగంగానున్నదంటే, మనం ఆలోచించుటకు సమయం ఇవ్వదు, కాని పరుగుకు మాత్రమే సమయమున్నది. బాధలు మనకు ఆలోచించుకొనుటకు సమయమునిచ్చుచున్నవి. మనం ఎందుకు బాధల్లోనున్నాము? మనం ఏమి చేసి సమస్యల్లో చిక్కుకున్నాము? మనం ఇందులోనుండి ఏ విధంగా బయటపడగలము?

మనం ఈ బాధలను భరించుటకు మనకు అందులోనుండి తప్పించుకొనుటకు ఒక దారి చూపించునని దేవుడు వాగ్దానం చేసెను. కాని, మనం ఈ దారిని ఉపయోగించుకొనవలెనని జ్ఞాపకముంచుకొనవలెను. మనం మన తప్పిదములద్వారా లాభం పొందునట్లు చూచుకొనవలెను. లేకపోయినట్లయితే, దేవుని గద్దింపు మరియు ఉపదేశమును వృథా అగును. మరియు దేవునికి మనం నిష్ప్రయోజనకరమైన దాసులమగుదుము.

# మన ఆధారము - Our Platform

ఈ సంవత్సరం ఎన్నికలు జరుగుతున్నవి. ప్రతి రాజకీయ నాయకుడు రాజకీయంగా ఉచితమైన పనిని మాత్రమే చేయుచున్నాడు. ఉపరాష్ట్రపతియైన నిక్సన్, ఈ మధ్య ఒక ఫుట్‌బాల్ ఆట సందర్భంగా తను రోజ్‌బౌల్‌గేమ్‌లో "ఎవరికీ ప్రాముఖ్యత ఇవ్వలేను, ఎందుకనగా ఈ సంవత్సరం ఎన్నికలున్నవని" పరిహసించెను. రాజకీయాల్లోకి ప్రవేశింపదలచిన ప్రతివాడు ఏదైనా మాట్లాడుటకుగాని చేయుటకు గాని ఎంతో జాగ్రత్త వహించుచున్నాడు.

నిజమైన క్రైస్తవులుకూడ వీరివలెనున్నారు. మనం ఒక తత్కాలికమైన కిరీటం కొరకు వెదుకుటలేదు కాని దేవుని రాజ్యమునందు స్థానముకొరకు వెతుకుచున్నాము. తరచుగా మనం ఇతరులు బాధపడే విధంగా మాట్లాడతాము, పనులుచేస్తాము. రాజకీయాల్లో గొప్పవారగుటకు ఆశగలవారు రాజకీయాల్లో పలుకుబడిగలవారి స్నేహితులను నొప్పించకుండ జాగ్రత్తపడతారు.

యేసు మనకు చెప్పెను - "మీరు క్రీస్తు వారని నా పేరట మీకు గిన్నెడు నీళ్ళు త్రాగనిచ్చువాడు, తనకు రావలసిన ఫలము పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మార్కు 9:41). మనం రోగగ్రస్థులయినవారిని తల్లిదండ్రులులేనివారిని కలుసుకొన్నప్పుడు అది మనం ప్రభువుయందు చేయుచున్నాము. ఎన్నికలముగింపునందు ఎవరినయితే ఎక్కువమంది ఎన్నుకొని వోటువేశారో వారే అధికారంలోకి వచ్చెదరు. యేసు లోకమంతటిలో అతిపెద్ద ఎన్నికల్లో ఫలితాలు వచ్చునప్పడు ఆయనతో పాటు లోకాన్ని ఏలుటకు కొందరిని ఎన్నుకొనును, ఆ సమయమునుగూర్చివర్ణించుచు నీతిమంతులు ఆయనను ఈ విధంగా అడుగుతారని చెప్పెను. "ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? .. అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకరికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను" (మత్తయి 25:37,40).

మనం మన దినచర్యలోనుండగా, ఒక రాజకీయనాయకుడు ఏ విధంగా తనచుట్టునున్నవారిని చూచునో ఆ విధంగా చేయవలెను. అతడు తన ప్రజల అవసరాలను తెలుసుకొనుటకును, వారిని సంతోషపరచుటకును ప్రయత్నించును.

మన సంగతి చూచినట్లయితే, మనం ప్రభువు కొరకు చేయగలిగిన ఒకే ఒక్కపనేమనగా, ఆయన ఇతర పిల్లలతో ప్రేమ మరియు జాలికలిగియుండుట. ఆయనకు నేరుగా మనం చేయగలిగినది ఏమి లేదు, కాని మిక్కిలి అల్పులైన సహోదరులలో ఒకరికి మనం చేసినచో, అది ప్రభువుకు చేయుటయగును.

ప్రభువు మనతోనుంటే మనం ఖచ్చితంగా ఆయనను ప్రేమతోను జాలితోను చూస్తాము. ఆయన రోగముతోనున్నను చెరసాలలోనున్నను ఆయనను కలుసుకొనుటకు మనకు సమయం తేలికగా దొరుకును, కాని ఆయన సహోదరులైన అల్పులు రోగగ్రస్థులైనను, చెరసాలలోనున్నను వారిని కలుసుకొనుటకు మనకు ఎన్నో పనులవలన తరచు సమయం దొరకదు.

రాజకీయ నాయకుడు తనకు అసహ్యమైన ఇష్టములేని పనులుచేయును. అతడు చిన్నపిల్లలను ముద్దుపెట్టుకొనును, అందరితో చేతులు కలుపును మరియు పేదవారిని కలుసుకొనును, అతడు తన ఆశయం నెరవేర్చుకొనును.

మన ఆశయం తిరుగులేనిది, దీనిని ఏ ప్రభుత్వముతోను మనం పోల్చలేము. మనం రాజులుగా యాజకులుగా క్రీస్తుతోకూడి పరిపాలించుట అనునది వర్ణనాతీతమైనప్పటికీ మనకు అసహ్యమైన ఇతరులకు ఆనందానిచ్చేపనులు మనం చేయుటకు ఇష్టపడము. రోగగ్రస్థులైన వారి ఇల్లు లేక చెరసాల కంటె వెళ్ళుటకు ఎన్నో మంచి ఆహ్లాదకరమైన ప్రదేశాలున్నప్పటికీ, వారు క్రీస్తు సహోదరులైతే వారి ప్రక్కనుండి వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత మనమీదనున్నది.

# మరణము - Death

“చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినెనైను నీ శక్తిలోపము లేకుండ చేయుము, నీవు పోవు పాతాళమునందు పనియెనైను ఉపాయమెనైను తెలివియెనైను జ్ఞానమెనైను లేదు ” (ప్రసంగి 9:10).

మరణముకంటె మామూలు విషయం ఏదియు లేదు, అది ప్రతిరోజు మనచుట్టు తిరుగుచున్నది. తిరుగుచున్న ఈ మరణ చక్రంలో ఎన్నో పేర్లున్నవి, అయినప్పటికీ మన కుటుంబ సభ్యుల పేర్లు అందులో ఎప్పడో ఒకసారి ఉండును, కాని కొంత కాలానికి, ఏదో ఒక రోజు మన పేరు కూడ ఆ చక్రంలోనికి చేరును.

మరణమన్నది ఎంత నిజమో అందరు ఎరిగినప్పటికిని, మనుష్యులు ఏదో చిరకాలం జీవించేవారివలె జీవించుదురు. మనం ఎప్పడు అంతా మనమంచికి అన్న ఆలోచన కలిగియుండుటవలన ఇలా ఉంటాము, కాని మనం చేదు నాజాలను ఎదుర్కొనుట ఇష్టంలేక ఎక్కువగా ఈ విధంగా జీవించుచున్నాము. అందుచేత మనం నెమ్మదిగా స్థిరంగా మన సమాధినొద్దకు వెళ్ళుచున్నామని మన మనసులోనుండి తీసివేయుటకు ప్రయత్నిస్తాము.

చాలా మంది ఒక ఖచ్చితమెన గమ్యంలేక మానవత్వమనబడు సముద్రమందు అటు ఇటు తేలుచుందురు, ఆఖరికి ఓడినందువలన సమాధిలోకి మునిగిపోవుదురు.

వారి సమయమంతయు, డబ్బంతయు, ఆలోచనంతయు స్వల్పమెన, అనావస్యకమెన విషయములకు అర్పించబడెను. మన చుట్టునున్నవారు మరియు మన తోటి పనివారికి శ్రద్ధ కలిగించు ముచ్చట్లనుగూర్చి చూద్దాం. అవి ఆటలు, టీవీ, కార్లు విహారయాత్రలు మొదలగునవి. ఒకానొక రచయిత వ్రాసిన మాటలు ఎంత సత్యముగానున్నవి అతని గమ్యం వ్యర్థం, చప్పడు, ప్రదర్శన అంతయు వ్యర్థం, అతని మనసునందు ఆలోచనలన్నియు నిష్ఫలమెనవి, అతడు దుఖముతో తన ఐశ్వర్యమును అభివృద్ధిపరచుకొనును, చనిపోయి అదంతయు వదిలిపోవును.

సొలొమోనుకూడ దీనిగూర్చి హెచ్చరించెను. మనం చేయుటకు ఏదో ఒక పని వెదకి దానిని మన శాయశక్తులచేయుటకు, సమయం ఆసన్నమెనది. మనం ఎంతకాలం జీవించుచున్నామన్నది ఎంత ప్రాముఖ్యమెనదో, మనం ఏ విధంగా జీవించుచున్నామో కూడ అంతే ప్రాముఖ్యమెనది. “మెతూషెల దినములన్నియు తొమ్మిదివందల అరువది తొమ్మిదియేండ్లు” (ఆది.కా. 5:27). క్రీస్తు ముఫెమూడేండ్లు బ్రదికెను. మెతూషెల అన్ని ఏళ్ళు ఏమి చేసెనో మనమెరుగము, కాని క్రీస్తు బోధించిన మూడున్నర సంవత్సరములలో ఎంతో సాధించెను.

మనం బ్రతికున్నంతకాలం, మనం చేయుటకు పని ఉన్నది. మనందానిని వెదకి చేయవలెను. అంతే కాదు చేయుటకు చాలా ఉన్నది. మనం దీనిని మనశాయశక్తులచేయవలసివున్నాము. మనం మనోపూర్వకంగా చేయకపోతే సఫలమగుట కష్టం. ఈ రోజు గడుచుటకు ఎంత తక్కువ చేయగలమన్న ఆలోచన మనుష్యుల్లో యిమిడిపోయినది. మన శాయశక్తుల పనిచేద్దామన్న అభిప్రాయం మనసులో ఎవ్వరికీ లేదు. అందరు తప్పదు అన్నంతవరకే చేసి ఊరుకుంటున్నారు.

దేవుని రాజ్యంలో అడుగుపెట్టుటకు మనం చేయవలసిన కనీసమెన పనియే శ్రేష్ఠమెనది. యేసు మనకు చెప్పెను - అటువలె మీరును మీకు ఆజ్ఞాపించబడినవన్నియు చేసిన తరువాత - “మేము నిష్ప్రయోజకులమెన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పడనెను” (లూకా 17:10).

మనమెరిగిన ప్రకారం నిత్యజీవమనునది దేవునివరమెయున్నది కాని దానిని ఆయన తనను శాయశక్తుల ఆయనకు సేవచేసినవారిపెన మాత్రమే క్రుమ్మరించును.

మనకు ముందుగానే తెలిసిన విధంగా పాతాళమునందు పనియెనైను, ఉపాయమెనైను, తెలివియెనైను, జ్ఞానమెనైను లేదు. గనుక మనం ఇప్పడే ఒక పనిని వెదకి, దానిని మన శాయశక్తుల చేయవలెను. మనెమంత కాలం జీవించామనునది ప్రాముఖ్యమెనది కాదు. మనం మన శేషజీవితమును ఏవిధంగా జీవించామన్నది, మన

# నెమ్మది - Quiet

పౌలు మొదట థెస్సలొనీకయులకు వారిని పరులజోలికి పోకయుండవలెనని వ్రాసెను. మనం ఆయన మాటలు 20వ శతాబ్దపు వారికంటె మొదటి శతాబ్దపు వారికి మరియెక్కువ ప్రాముఖ్యమైనవనుటలో ఆశ్చర్యంలేదు.

కనీసం, వారికి రేడియో, టీ.వీ, కంప్యూటర్ వంటివి వాతావరణాన్ని శబ్దంతో కలుషితంచేయుటకు లేకుండెను. అయితే మన జీవితంలో కంటె వారి జీవితాలలో నెమ్మది మరియు సుఖముతో కూడిన ఘడియలు తప్పక ఎక్కువగా నుండి ఉండవచ్చు వారు నెమ్మదిగా నుండుటకు చదువవలసివస్తే, మనమయితే, సుదీర్ఘమైన అధ్యయనంచేయవలసియున్నాము.

పూర్వకాలిక విశ్వాసులయొక్క మంచి అలవాట్లను నేర్చుకొనుటకు మనం ఆ సంఘటనలను భద్రపరచితిమి. "సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింపబయలువెళ్ళి కన్నులెత్తి చూచినప్పుడు ఒంటెలు వచ్చుచుండెను" (ఆది.కా. 24:63) ఇందునుబట్టి మనం నేర్చుకొనవలసిన మంచి అలవాటు ఏదనగా "ధ్యానించుట". దావీదు కూడ ఎన్నో రాత్రులు మౌనంగా ధ్యానించెనని మనం చదివినాము.

"నా పెదవులు నిన్ను స్తుతించును - నా మంచముమీద నిన్ను జ్ఞాపకముచేసికొని రాత్రి జాములయందు నిన్ను ధ్యానించునప్పుడు... ఉత్సహించు పెదవులతో నా నోరు నిన్నుగూర్చి గానముచేయుచున్నది" (కీర్తనలు 63:4,6).

మన ప్రభువు ఆ దినములయందు, "ఆయన ప్రార్థనచేయుటకు కొండకు వెళ్ళి, దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను" (లూకా 6:12) ఇంకొక సందర్భమందు యేసు తెల్లవారకమునుపే లేచి, ప్రార్థించినట్లు చూస్తాము-"ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్ళి, అక్కడ ప్రార్థన చేయుచుండెను".

మనం జీవించుచున్న ఈ హడావిడి లోకంలో మనం కేవలం మన ఆలోచనలతో ఒంటరిగానుండు క్షణములు ఎంతో అరుదు. సాధారణంగా మనం ఇతరులతో కలిసి బ్రతుకుతాము, పనిచేస్తాము, మరియు ఉద్యోగమునకు వెళ్ళి వచ్చుటకూడ ప్రభుత్వ వాహనమందే జరుగును, లేక ఇతర ప్రయాణికుల ముచ్చట్లతో లేక రేడియో పాటలతో కూడిన ఇతర వాహనంలోనో ప్రయాణిస్తాము.

"మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి, **నెమ్మదిగాను సుఖముగాను** బ్రదుకు నిమిత్తము, ...చేయవలెనని హెచ్చరించుచున్నాను. ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. (1తిమోతి 2:3).

యెషయా మనకు ఈ విధంగా చెప్పచున్నాడు - "నీతి సమాధానము కలుగజేయును, నీతివలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును. అప్పుడు నా జనులు విశ్రమ స్థలమందును ఆశ్రయస్థానముల యందును **సుఖకరమైన** నివాసములయందును నివసించెదరు" (యెషయా 34:17).

మనం నెమ్మదిగా సుఖకరముగా నుండుటకు అధ్యయనం చేసెదము. మనం ఆత్మీయ సంగతులనుగూర్చి ధ్యానించుటకు సమయమును కేటాయించుకొనుటకు ప్రయత్నించెదము. మనం యేసువలె తెల్లవారకమునుపే లేచినను, లేక ఇస్సాకువలె సాయంకాల సమయమందు పొలములో నడుచుటయినను, లేక దావీదువలె రాత్రి జాలములయందు ధ్యానించినను, ఏదెనైప్పటికీ, మనం ప్రార్థనద్వారా దేవునికి దగ్గరగుటకు సమయమును ఖచ్చితముగా వెదుకవలెను. మనం ఈ లోకపు హడావిడినుండి శారీరికంగా మనలను మనం వెనక్కిలాక్కొని దేవుని మంచితనమును, ఆయనను **మౌనంగా** ధ్యానించవలెను.

ఇటువంటి సమయములయందే మనలోని ఆత్మీయ మనిషి తిరిగి శక్తిపొంది జీవితంలోని వత్తిళ్ళను తట్టుకొనుటకు శక్తిని సమకూర్చుకొనును. మన ప్రాణములు సేదదీర్చబడును, దేవుడు మనలను నీతిమార్గములలో

# కొండెములాడుట
## (Gossip)

### పనికి  రానమాటలు

"సంభాషణ అనగా ఒకరి ఆలోచనలు ఒకరు బదులుపర్చుకొనుట. కాని  కొండెములాడుట అనగా ఇతరుల గూర్చి పనికిరాని మాటలు చర్చించికొనుట. గొప్ప మనుష్యులు మంచి ఆలోచనల గూర్చిమాట్లాడుదురు. సాధారణ మలుష్యులు చిన్నవిషయములగూర్చిమరియు ఇతర మలుష్యుల గూర్చి మాట్లాడుదురు ".

పై అంశమునుగూర్చిక్రీస్తునందు నిద్రించుచున్న ఒక ప్రియసహోదరుడు దుష్టకరమైన కొండెములు అను చర్చపై బోధించునప్పుడు వ్రాయబడెను. సత్యము అనేది ఈ మాటలద్వార ఎంతో బలంగా వివరించబడినది. కొండెములాడుట అనేది చాల దుష్టకరమైనది మరియు హానికరమై సమయమును వృధా చేయునది. చాలమంది దాని గూర్చి వారి మనస్సుకు వచ్చునట్లు మాట్లాడుచుంటారు.

ఇది తన స్వంత అహంకారాని పైకెత్తుకొని, తనని  గొప్పగా ఎంచవలెనని ఇతరుల తప్పలను  గూర్చిచెప్పచు నివసించును, ఏసుక్రీస్తు ఇటువంటి విషయములను పుర్తిగా అడ్డుకొని మాన్పించి ఈ విధముగా చెప్పెను:

మీలో ఎవరెతై వాపము చేయలేదో వారు ఆ స్త్రీ పై ముందుగా రాయి విసరవలెను మనలో ప్రతి ఒక్కరు పాపము చేసినవారే కాబట్టి మనలో ఎవ్వరు కూడ ఇతరుల తప్పలనుగూర్చిమాట్లాడ కూడదు.

కొండములాడువారినే కాక వ్యర్థమైన నిషయాలను చర్చించే వారిని, వనికి రాని మాటలు మాట్లాడేవారినిగూర్చి పౌలు చాలా స్పష్టముగా వ్యతిరేకించాడు.

విచిత్రం ఏమిటంటే వ్యర్థమైన మాటలు మాట్లాడేవారు, వనికిరాని మాటలు మాట్లాడే వారందరు  పని పాటా లేని వారు. ఒకవేళ వీరంతా పనికి పోయి వారి సంపాదన కొరకు పోతే వారికి వ్యర్థమైన మాట్లలు మాట్లాడుటకు సమయము ఉండదు. అందుకే గొప్ప బుద్దిమంతులు వట్టి కథలను చెప్పరు ఒకవేళ ఏసు క్రీస్తు లేదా పౌలు మరియు పేతురు ఇటువంటి నిజమైన కథలను చెప్పినా అవి మనము నమ్మము... విచారకరము ఏమిటంటే ఇటువంటి కథలన్నీ వక్రీకరించబడుతాయి.

మన ఆందరికి తెలుసు రాజైన దావీదు నీతిపరుడై ఉండి కూడ ఒకసారి తప్పచేసియుండెను. రాజు చేసిన తప్ప మనకు తెలిసి ఉండి ఇశ్రాయేలు రాజుకు చెప్పగలమా? క్రీ స్తుయొక్క ఆజ్ఞ ప్రకారము అతని తప్పగూర్చి నీమధ్యను మరియు అతని మధ్యనుమాత్రమే చర్చించుట ఇదిమన బాధ్యత కాదా? సాధారణంగా ఇటువంటి విషయములలో మనము ఊహించినట్టు జరుగుట అసాధ్యము. బాధకరమైన సంఘటనలు జరుగుకముందు అదృష్టవశమున సత్యమును గ్రహించగలము.

మనము ఆర్పలేనటువంటి నిప్పను రాజేయుట సాధ్యము ఒక చిన్నఅగ్గిపుల్ల అడివి మొత్తమును కాల్చివేయగలదు. యాకోబు మన నాకుకను నిప్పకు పోలుస్తూ ఈవిధంగా చెప్పచున్నాడు:

"నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును. ఎంత కొంచెము నిప్ప ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును. నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమైన సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచు ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును " (యాకోబు 3:5,6).

ఇది నిజమా? అనునది పరీక్షించుకొనుటయే నిజమైన పరీక్షకాదు. కొన్ని నిజమైన సంగతులు తెలియజేప్పకూడదు. మరియొకసారి తిరిగి తెలుసుకొనుటకుముందు పౌలు పరీక్షించబడిన అన్నిపరీక్షలు ఎదురుకొనవలెను. ఏవి

## విత్తుట - కోయుట
## Sowing and Reaping

పోస్టు మాన్ ఈ నెల యునెటైడ్ స్టేట్స్ స్టీల్ కార్పోరేషన్ నుండి రావలసిన చెక్కును పంపలేదు, అయితే యిది ఆశ్చర్యకర మైన విషయమేమి కాదు - ఎందుకంటే ఆ సంస్థకి నాకు ఒక ఉద్యోగిగా గాని లేక ఒక్క మెంబరుగా గాని ఎట్టి సంబంధము లేదు. గనుక చెప్పాలంటే ఈ చెక్కును గూర్చి అడుగవలసిన అర్హత నాకు లేదు. మనమూహించకుండ ఒక చెక్కు వచ్చిన యెడల దానికి ఆశ్చర్యపడువలెను. ఎందుకంటే మనమేమి చేయలేదు గనుక.

ఇదే విషయము దేవునికి సంబధించిన విషయములకు సూచించిన మిలియన్లకొలది జనులు తాము విత్తని దానిని కోయవలెనని తలంతురు. వీరు పూర్తిగా లోకరీతిలో నడచుచు లోకాశలకు తమ జీవితాలను అంకితము చేసి దేవుని కిగాని ఆయన వాక్యమునకుగాని తమ మనస్సులలో ఆలోచనలో తాము లేకుండ చేసిరి. క్రీస్తుకు పూర్వమే ఈలాగు జరిగియుండెను గనుక క్రీస్తు చెప్పిన రీతిగా నోవాహు దినముల జరిగిన రీతిగా మనుష్య కుమారుడు వచ్చునప్పుడు ను జరుగును. నోవాహు కాలములో వారు తినుచు, త్రాగుచు, పెండ్లి చేసికొనుచు పెండ్లికియ్యబడుచు, నోవాహు అతని కుటుంబము ఓడలోనికి ప్రవేశించు వరకు జరిగెను. ఆ పిమ్మట జలప్రళయము వచ్చివారందరిని ముంచివే సెను. అయితే ఇవన్నియు వారి దృష్టిలో తప్పులు కానేకావు. ఎట్లనగా దేవుని గూర్చిన జ్ఞానము వారికి లేకపోయెను. ఇది ప్రభువైన క్రీస్తు హెచ్చరిక. నోవాహు దినములవలెనే ఈ హెచ్చరికను ఎవ్వరూ పట్టించుకొనుట లేదు, ఆయన గలలీయ సముద్ర తీరమున నడచుచు బోధించిన బోధలు ఎవరికినీ చెవికెక్కలేదు. జనులు దేవుని మాట వినుటకు సమయము వారికి లేకుండెను. దేవుని తట్టు తిరుగుటకు వారికి సమయము లేకుండెను. ప్రతియొక్కరు జీవించు టకు పనిచేయవలెను. అంతేగాక విశ్రాంతి కెంతో సమయము కావలెను. అయితే దేవుని కొరకు సమయమెక్కడు న్నది? దురదృష్టవశాత్తు దేవుని కొరకు సమయము మిగిలియుండలేదు.అయినను సపవా లేదు. దేవుడు మనలను కాపాడును అనుకొని కోషెకెలులు కానుక పెట్టెలో వేసి తిరిగి తమ స్వంత పనులకు సంతోషము కొరకు వెళ్ళిపోదు రు.

ఒక్కొక్కసారి తెలివిగలవారు ధనర్జనకొరకు తప్పు బోధనలకు కూడ అంగీకరింతురు పేతురు చెప్పినట్లుగా వీరుమంత్ర గత్తెలను, సోదెచెప్పవారిని గుర్తించి వారిని అనుసరించి దేవుని త్యజింతురు. అదే వ్యాపార విషయములోనికి వచ్చు సరికి ఈ తెలివిగలవారే ఒక రిపోర్టును నమ్ముటకు అనేక సాక్ష్యధారములు, ఋజువులు అడుగుదురు. ఎందుకంటె ధనములో కూడిన విషయములు గనుక. అదే మతములోనికి వచ్చుసరికి ఇతరుల బోధలను నమ్మెదరే గాని స్వయ ముగా లేఖనములను పరిశీలించు సమయము వారికి లేదు.

మనము దేవుని ప్రక్కన పెట్టి మన సంతోషము కొరకు వెదకుట చెప్పకొనుటకు సంతోషముగా నుండెను గాని మన ఆలోచనా విధములో లోపమున్నది. దేవుడేదో విధముగా మనలను రక్షించును అని తలంచుట పొరపాటు, యాకోబు ధనవంతులకు ఇట్లుహెచ్చరించుచున్నాడు - "ధనవంతులారా! మీ మీదికి వచ్చు కష్టములకు ఏడ్వుడి. మీ ధనమంతయు మోసకరమే, మీ దుస్తులన్నియు చిమ్మెట కొట్టినవే..... మీరు సుఖభోగములలో ఈ భూమి మీద నివసించిరి, చెడ్డవా రైయుండిరి."

మనము ఏమి వితెదమో ఆ పంటనే కోయుదుము ఈ లోకములో మీకు ధనము, ఘనతయు కావలసిన యెడల కూర్చుకొనుడి, కాని రక్షింపబడెదరని మాత్రము తలంచకుడి. మీరు క్రీస్తు వచ్చునాటికి అంగీకరించుబడవలెనని అందుకు మీరు సిద్ధము కావలెను. మీరు యు. ఎస్స్. స్టీలు కంపనీనుండీ చెక్కు పొందవలెనని మీరు డిపాజిటర్ కావలెను, అలాగే క్రీస్తు రాజ్యములో చోటు కావలెననిన మీరు ఆయన వారైయుండవలెను, ఇదిగో ఈయన మన దేవుడు మన

క్రైస్తవులన బడువారు Flabby Christians 40

నీవొక క్రైస్తవుడవా? నీ జవాబు అవును అయినట్లైతే నాతో కూడ రమ్ము. క్రైస్తవులందరిని గుంజ దగ్గర కాల్చవలసి యున్నది. కొంచము కాలము క్రిందటి వరకు ఈ కార్యక్రమము సక్రమముగా జరుపబడుచున్నది. ఈ రోజు మనము మతస్వాతంత్ర్యము కలిగియున్నాము. ఇది మనకెంతో ఆశీర్వాదముగానున్నది. దీని వలన మనము మనకిష్టమైన మతమును అనుసరించవచ్చును. దీనికి మనము ప్రభుత్వమునకు కృతజ్ఞులమేగాని దీనివలనే అనేకమైన వాటిని దేవుడుగా ఆరాధించుహక్కు యివ్వబడినది.అయితే క్రీస్తును దైర్యముగా ఒప్పకొని ఆయన కొరకు మరణించు వారెవరు?

మనము ఆత్మీయముగా బలవంతులమేనా? అయితే మన సున్నితమైన జీవితము మనలను పుష్టిగల క్రైస్తవులనుగా చేయుచున్నదా? ఒకప్పడు బైబిలు చదువుట మరణశిక్షకు పాత్రులమైయుండెను. అయినను అనేకులు మిణుకు మిణుకు మనచున్నక్రొవ్వొత్తిలో చదివియుండిరి. మధ్యరాత్రిలో చదివియుండిరి. ప్రాణములకు తెగించి చదివి యుండిరి.అయితే ఈ రోజున మనము చక్కని ఈజీ కూర్చీలో కూర్చొని ఎప్పడు అవసరమైతే అప్పడు బైబిలు చదువుచున్నాము. దీనివలన ఎట్టిప్రమాధము ఎట్టి భయము లేదు గాని విచిత్రమేమనగా యిప్పడు చదువుట తగ్గి యున్నది.

చిన్న చిన్నగ్రూపులు కూడి ప్రాణములకు తెగించి దేవునిని ఆరాధించెడి వారు, కాని ఈనాడు మనము అందమైన కారులో వెళ్ళి మీటింగులో లేక ప్రార్ధనాకూటములో పాల్గొని రావచ్చును, కాని అనేకులు గుంపులు గుంపులుగా దూరముగా నిలబడి చూచుచున్నారు.

క్రీస్తు మన కొరకు వ్యర్ధముగా మరణించెనా? ఆయన మనకొరకు తన్నుతాను తగ్గించుకొని ఈలాగు చెప్పచు న్నాడు: "ఎవరైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను తగ్గించుకొని తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింప వలెను. మనమాయనను అనుసరించుచున్నామా?" సుఖమైన జీవితము - టి. వీలు. క్రీడలు, మనము ఆత్మీయ ముగా వ్యాధిగ్రస్తులనుగా చేసియున్నవి.

ఈ విధముగా అటుయిటు మనముండగా మనము రక్షింపబడుదుమను ఆశ మనకు గలదా?

ఒక్కొక్కసారి మనము జీవితార్ధమును, జీవాశయమును వదలివేయుచున్నాము. మన దీక్ష ఏమిటి? మన వార్త ఏమిటి? జీవిత ధ్యేయమేమిటి? మనకు మనమే సరదాగ గడుపుట, తినుట, త్రాగుట, సంతోషముగాగడు పుటయేనా? మనము చేయుపనులను లెక్కించుము. మన సంతోషము కొరకు మనమెన్నిచేయుచున్నాము? దేవుని సంతోషము కొరకు మనమెన్నిచేయుచున్నాము? మనకు యిబ్బంది కలిగించునవన్నియు మనము ప్రక్క న పెట్టి మనముందుంచబడిన పరుగు పందెములో ఓపికతో పరుగెత్తుదము.

మనము నిజక్రైస్తవులమేనా? నిజమైన క్రైస్తవుడు క్రీస్తును వెంబడించునని మనకు తెలియును. క్రైస్తవులని చెప్ప కొను అనేకులు క్రీస్తును అనుసరించుట లేదు. వారాయన చెప్పినవి కూడ నమ్ముట లేదు. మనము నమ్ముచు న్నామా?

యేసు -"నేను నా యిష్టమును నెరవేర్చుటకు రాలేదుగాని తండ్రి యిష్టమును నెరవేర్చుటకు వచ్చియున్నానని చెప్పె ను". మనమాలాగు చెప్పగలమా? క్రీస్తుకొరకు తమ ఉద్యోగములను, తమ యిండ్లను, తమ జీవితములను పోగొ ట్టుకొనినవారు చెప్పగలరు.

క్రీస్తు - ఎవరైనను నా కొరకు తన యింటిని కాని, తన సహోదరులను గాని, తనసహోదరీలనుగాని, తన తండ్రిని గాని, తన తల్లిని గాని, భార్యను గాని, బిడ్డలను గాని పోగొట్టుకొనినవాడు వందరెట్లు నిత్య రాజ్యము పొందునని మాటయిచ్చెను. మనము ప్రభువు కొరకు ఏమి విడిచిపెట్టినామని చెప్పగలము? మనము ఒక బైబిలు క్లాసుగాని. లెక్చ రుగాని, కొంచము అలసి పోయిన యెడల ఒక పెద్ద త్యాగము చేసినామని తలంతుము. మనము నిజముగా మన

## చెట్టునరుకుట Pruning

మేమీ మధ్య ఒక పీచ్ చెట్టును కొట్టివేసితిమి. అది పువ్వులు పూసి, నీడనిస్తుంది గాని దాని కాయలు మాత్రము ఎందుకు పనికి రానివి.అంతేగాక వాటి వలన పురుగులును, కీటకములును ఆకర్షించుచున్నది. ఆ బాధ మరిత ఎక్కువగానున్నది.

లేఖనములు చెట్లగురించి చాలచోట్ల ప్రస్తావించుచున్నవి. క్రీస్తు చెప్పియుండెను - పండును బట్టి చెట్టు పిలువబడుచున్నదని. దెవ్వని వాక్యములో చెట్లు ప్రముఖ పాత్రవహించుచున్నవి. ఇశ్రయేనీయులు అంజారపు చెట్టుకు పోల్చబడియున్నారు మరియు దావీదు వీరిని గూర్చి కీర్తనలు 1 అధ్యాయములో ఈలాగు చెప్పచున్నాడు - అతడు నీటిగాలవల యోరను నాటబడినదై ఆకు వాడక (వడీవు) తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును అతడు చేయనదంతయు సఫలమగున్తు.

అవసరములేని చెట్టును గూర్చి ఒక ముఖ్యమైన కథకలదు. మరియు క్రీస్తు ఒకడు తుదకు గల ఫలములు కాయని చెట్టును గూర్చి ఈలాగు చెప్పటున్నాడు. అయన ఈలాగు అజ్ఞాపించెను. దీనిని కొట్టివేయుడు. ఇది భూసారమును ఎందుకు పీల్చవలెను?

మనమొక చెట్టును పడవేయవలెననిన మొదటి దాని పైనుండి మొదలుపెట్టి ఒగ్కొక్క కొమ్మను కొట్టివేసి చివరకు అడుగు నున్నపెద్ద కాండమును కోయుదురు, మరియు ఆ పిమ్మట పెద్ద పెద్ద వేర్లన్నియు కోసివేసి మూల వేరును త్రాడు కట్టి చివరన వరకు బయటికి వచ్చులాగి వేయుదురు. ఇది సులభమైన మార్గము.

ఇగే విధముగా మన ఆత్మీయ జీవితములో కూడా అడ్డుబండలను తొలగించుకోనవలెను. ఇవి కూడా పైనుండి మోదలుపెట్టి కొంచము కొంచముగా చిన్న చిన్న పొరబాట్లను మానుకొనవలెను, ఈ విధముగా క్రమక్రమముగా పెద్ద పెద్ద సమస్యలనుండి విముక్తి పొందవచ్చును, మనము ఆత్మ పరిశీలన చేసికొని మనలను మనము సరిచేసుకొనవచ్చును, చిన్న చిన్న విషయముల మీద కోపపడి మనలను అల్లరి చేసిగొనగుడదు, మనము వీలైనంత మటుకు శతృవులను ప్రేమించుట నేర్చుకొనవలెను. అయితే దీనికి మూలముగా మనము ప్రేమించుచున్నవారిని మరిందగా ప్రేమిచుట నేర్చుకొనవలెను. కాని మరీ అంత ప్రేమకుడా మంచిది కాదు. వాళ్ళమంచి దారికొరకు ప్రయత్నించుము. వాళ్ళను గూర్చి ఆలోచించుటకు, మరియు వారి మంచి లక్షణమునను యితరులకు చెప్పటకు నేర్చుకొనవలెను. వీటీ ద్వారా మనకు కొంచమూగా తెలిసిన వారిని కూట ప్రేమించుటకు అలవాటు పడుదుము.

ఇటు వంటి అవసరమైన లక్షణములన్ని మనము చెట్టునుడి కొట్టివేసి అయిష్టత కోపము, అనాలోచితము, అల్పత్వము మొదలగు వాటిని తీసివేసి అసలు మనలో నున్న అతిపద్ధచెడులక్షణములను తోలగంచుకొనిన అనేకసమస్యలు విడిపోవును. మనము లోపలనున్న పాపమూలమును తొలగించుకొనవలెలు, పాప మూలమును తొలగించిన కాండము భూమిపై నినువలేదు, అట్లే మన హృదయము.

అయితే ఈ వని చాలా కష్టము. కోపము, చెడుతనము, స్వార్థము, అసూయ, గర్వము మొదలగునవి. దీనికెంతో పని చేయవలెను, అయితే వేళ్ళుత్రవ్వచున్నప్పడు మనమూహించిన దానికంటే ఎంతో పెద్దగా లోతుగా వ్యాపించియుండును.

మనమిప్పడే తోటమాలి తీర్పు తీర్చవరకు ఆగకుండ యిప్పడే పాపమును తీయవలెను. మనలను మనము నిజాయితీగా పరిశీలిచుకొనిన యెడల యిట్ట వాటిని తోలగించుకొనుటకు కావనసిన శక్తిని ధైర్యము నిమ్మని దేవుని వేడుకొనవలేను. మనజీవితము హానికరమైన చెట్టలను పీకివేసిన మన తోటలో చెట్లు మదచి కాయలుకాయును. మంచి చెట్టు దగ్గరలో సాధారణముగా చెడ్డ చెట్లు చేరి వాటిని నాశనము చేయుట తోటమాలి గ్రహించును. అందుకే మనంతట మనమే యిట్టివాటిని తోలగించి ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘాశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము మొదల గునవన్ని మన చెట్టుకొమ్మలు బనమైన

## నీవెంత బరువు తూగుచున్నావు? How much do you weigh?

మే మీ మధ్య ఒక చిన్నకథ విన్నాము. ఒక కుర్రాడు వాళ్ళ నాన్నతో కలిసి వెళ్తుండగా ఒక బరువు తూగే మిషను కనిపించింది. వాడు వెంటనే నేను బరువు తూగనా నాన్నా? అని అడిగాడు. వాళ్ళ నాన్న ఈలోపు ,సరేనని జేబులో నాణెం కొరకు వెతుకుతున్నాడు. ఈలోగా కుర్రాడు ఆ మిషన్ మీద నిలబడ్డాడు. వెంటనే అతడికి కన్నీళ్ళు వచ్చాయి. అప్పడు తండ్రి ఏమైంది నీకు అనీ అడిగాడు. కుర్రాడు డయలవైపు చూపించి నాన్నా నేనేమీ బరువులేను అన్నాడు. అందుకు తండ్రి నాణెం వేయకుండా ఎవరూ తూగరునాయనా అన్నాడు.

క్రీస్తు చాలాసార్లు తన ఉపమానాలలో నాణెం గురించి ఉదహరించాడు. ఆయితే ఆరోజులలో బరువు తూగు మిషన్లు లేవుగాని మనము దేవుని తీర్పు రోజున నిత్య జీవమునకు అర్హులు కావాలంటే తప్పకుండా మనమాయన కొరకు సమర్పించుకొనునది సమర్పించవలేను, లేదా మనకు తీర్పునాడు నిత్యజీవము లభించుట అసాధ్యము.

మనమేల్లప్పడు గుర్తుంచుకొనవలసిన దేమనగా మన మేమి పెట్టుబడి పెట్టు చున్నామో దానికే పోదుదుము. ఇవి బరువు తూగు మిషను విషయములోను, పంటకోయు విషయములోను, నిత్యజీవిము పొందు విషయము లోను సత్యమెయున్నవి.

మనము తూగు మిషనులో నాణెం వేయనిదే బరువు తెలియదు. మనము బాప్తిస్మము పొందువరకు, క్రీస్తు ఇశ్రాయేలును కామన్ వెల్త్ రాజ్యములన్నింటినుండి ప్రత్యేకపరచి సమకూర్చువరకు నిత్య జీవము మనకు లభించదు. దేవుని వాగ్దానమునుబట్టి జరుగును. అప్పడు మనము కొంత విలువైన వారమగుదుము. ఒక క్రొత్తగా పుట్టిన బిట్టనుబరువు తూచి ఆవెరుగుదలను చార్టు గీయుదురు.

బాప్తీస్మము మన విశ్వాసమును నిరూపించు ఒక క్రియ అయతే క్రీస్తు నందలి వసివాడు వాక్యమును పాల ద్వారా తన ఆత్మహారమును, ఆ పిమ్మట ఆత్మీయ మాంసమును ఆహారముగా పొందవలెను.

పేతురు కూడ ఈలాగు చెప్పచున్నాడు. ఆత్మయనెడి పాలను స్వచ్ఛందముగా తీసికొనవలెను, అనగా యిది వాక్యరూపమైయున్నది. దీనివలన మనలో ఆత్మీయ ఎదుగుదల లభించును. ఈ విధముగా మనమూ పెరిగి ఆత్మీయ బరువును పొందుదుము, అప్పడు మనము దేవుని కొలతలో ఎక్కువ బరువు తూగుదుము.

ఆయితే మనమెక్కటి గుర్తింపవలెను. క్రియలు లేని విశ్వాసము వ్యర్థము. మనము ఆత్మీయ బరువు తూగవలెన నిన ఆత్మీయముగా నుండవలెను. మనము పంట కోయకమునుపు విత్తనములు విత్తవలెను. మనము విత్తిన దాని కంటే అనేక రెట్లుపంట కోయుదుము. ఒక్క చిన్నవిత్తనము భుమిలో నాటిన ఒక చక్కని చెట్టు బచటికి మొలుచును, చిన్నవిత్తనమునుండి అది విశాలమైన ఓక్ చెట్టు మొలుచును. అయితే ఆ చిన్నవిత్తనము లేనిదే పెద్ద ఓక్ లేనేలేదు.

మన ఆత్మీయ బరువు పెరగవలెనంటే మనమేమి చేయవలెను? వాక్యమనే పాల ద్వారా పెరగచ్చును, మనము సహనము కలిగి అన్నింటినీ తాళుకొనిన యెడల ఆత్మీయ ఆకలి పెరుగును, మనము జ్ఞానములోను, క్రమముగాను దేవుని వాక్యము చదువవలను. లేఖనములు పఠించవలేను. దేవుని వాక్యములను ధ్యానించవలంను. మన ఆనందము దేవుడే చిన్నవిత్తనములవలే నిటికాలువన యేరను నాటబడిన గొప్పవృక్షముగా మారవచ్చును. అదితన కాలమందు ఫలమిచ్చురీతిగా, ఆకువాడక యుండునట్లు, అతడు చేయునదంతయు సఫలముగును.

ఇది ఒక్కరాత్రిలో జరుగదు, ఇది జీవిత కాలప్రణాళిక, మనము దీనిని వెంటనే ప్రారంభించవలెను, జీవితాంతము నడువవలెను. తీర్పునందు క్రీస్తు ఎదురుగా మనమందరము తూచబడుదుము. మనము చెల్లాసరువలె కాకుండ విడు వక ప్రార్థన చేయవలెను.

## మనము వెళ్ళనిదే - మనము పొందలేము **We don’t go - We don’t get**

దక్షిణ ప్రాంతములో ఒక ముసలివాడు చిన్న పడవ కలిగియున్నాడు. అతడు 10 సెంట్లకు ప్రయాణికులను ఒక మైలు దూరమున నున్న నది అవతలి ఒడ్డుకు చేర్చుచుండును. అతడ్ని ఒక ప్రయాణికుడు ఎన్నిసార్లిలా రోజుకి తిరిగుతావు అని అడిగాడు. అందుకా ముసలివాడు ఎన్ని సార్లు వీలైతే అన్నిసార్లు తిరుగుతాను - ఎందుకంటే ఎన్ని సార్లు తిరిగితే అంత డబ్బు వస్తుంది. తిరగక పోతే రాదు కదా అన్నాడు. అనేకమంది జ్ఞానులకు మరచిన విషయము ఈ ముసలి వాడు కనిపెట్టాడు. మనమీనాడు సబ్సిడీలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, ప్రజారక్షణల ప్రాముఖ్యతలో జీవిస్తున్నాము. ఉదాహారణకు స్వీడన్ దేశాన్ని చూస్తే అది ఉయ్యాల నుండి సమాధి వరకు సమాజశ్రేయస్సును గూర్చి తగిన చర్యలు తీసుకుంటుంది. అయినా ప్రపంచ దేశాల్లో అన్నింటిలోను స్వీడన్ దేశము అత్మహత్యలలో ప్రధమ స్థానము వహిస్తుంది. లాత్స వెగాత్స వంటి దేశాలలో ప్రతి ఒక్కరు ఏమియు చేయకనే ఏదో ఒకటి పోందాలని చూస్తున్నారు. అంతే గాక వీళ్ళ మత పిచ్చి ఎక్కువై తాత్కాలిక రక్షణ వ్యాపింపజేయుచున్నారు. ఈ వృద్ధునివలే కాకుండ వీరు వెళ్ళకుండనే ఏమైనా పొందవచ్చునని నమ్ముచున్నాను. పెద్ద పెద్ద ప్రసంగీకులందరు ప్రజల కేమి యిష్టమో అదే చెప్పచున్నారు.

ప్రజలు తమకీష్టమైనవన్ని చేయవచ్చును. తమకిష్టమైనవన్ని నమ్మవచ్చును, అయినను చివరికి వీరందరికీ రక్షణ దొరుకును. అంతమందు ప్రతియొక్కరికి రక్షణ లభించును - అని తలంచుచున్నారు.

ఈ రకమైన ఆలోచనా విధానము ముందే మలాకీ ఈ విధముగా ప్రవచించియున్నాడు - ఇట్టి ఆలోచన గలవారితో దేవుడు విసికియున్నాడు. మలాకీ - మీ మాటలతో ప్రభువును విసికించియున్నారు. ఇంకను మేమాయనను ఎచ్చట విసికించితిమి? అనుచున్నారు. పాపము చేయువారిని చూచి దేవుడు జాలిపడుచూన్నాడని. అనుచున్నారు. అయితే దేవుని తీర్పు ఎక్కడ? అనుకొనుచున్నారు.

అవును మీరు దేవుని విసికించితిరి. చెడ్డవారిని చూచి దేవుడు మంచి వారుగా లెక్కించుచున్నాడని అనుకొనుచున్నారు. వారు దేవుని నిర్లక్ష్యముచేసి తమనుండి తొలగించియున్నారా? తమ సమయము, శక్తి అంతటిని స్వానుభవముల కొరకు వాడుచున్నారు అయినను దేవుడు తమకు నిత్యజీవమిచ్చునని తలంచుచున్నారు.

మరియొక విధముగా ఆలోచించిన లేఖనములు మనము నిరంతరమైన ఓర్పుతో మంచితనముతో ఆయన మహిమ, ఔన్నత్యము, నిత్యజీవముల కొరకు వెదకిన వారు మాత్రమే నిత్యజీవము పొందగలరు.

నిత్య జీవము దేవుడను గ్రహించు బహుమానము ఎందుకనగా దీనిని ఏ విధముగను కొనలేము సంపాధించలేము గాని, స్థిరముగా, నిలకడగా మంచితనముతో నిరీక్షించినయెడల నిత్యజీవము అను బహుమానము దేవుడనుగ్రహించును. మనము వెళ్ళనిదే మనము పొందలేము, మన బరువంతయు ప్రక్కన పెట్టి మనము ఓపికతో పరుగెత్తిన యెడల మనము బహుమానము గెలుచుకొందుము.

ఏమియు చేయకయే ఏదో ఒకటి పోందుట అనువాక్యము ఎక్కడను లేదు. ఈ జీవితములో గాని, రానైయున్న జీవితములో గాని యిట్టిది లేదు. మనము వెళ్ళకనిదే పొందలేము.

ఆ ముసలి పడవవాని వాక్యము మన జీవితములలోను, ఉన్నతమైన విషయములలోని అన్వయించుకొని జీవించవలెను. కొందరు ఏమియు చేయకనే, వెళ్ళకనే పొందవలెనను తత్వము కలిగియుందురు. ఈ ఆలోచన చాలా దురదృష్టికరము. సంవత్సరమను మార్గములో మనము ఎన్నిసార్లు వీలైనయెడల అన్ని సార్లు వెళ్ళవలెను. యేసు మనలను ఎచ్చటికి వెళ్ళవలెనని కోరుచున్నాడో అచ్చటికి వెళ్ళవలెను. మన పనుల ద్వారా మన విశ్వాసమును ఋజువుచేసికొందము గాక రోగగ్రస్తులను దర్శించవలెను. మనము క్లాసులకు, లెక్చర్లకు హాజరు కావలెను. ఒంటరిగానున్న వారికి పత్రములు వ్రాయవలెను. మనమెల్లప్పడు, చేయుచు, వెళ్ళుచునుండవలెను.

బలము తెచ్చుకొనుడి, పనిచేయుడి అని సైన్యములకధిపతి యగు యెహోవాసెలవిచ్చుచున్నాడు. మన రక్షణకొరకు మనము జాగ్రత్త పడువలెను గనుక మనమందరము లేచి వెళ్ళుదముగాక ఏలయనగా మనము వెళ్ళనిదే పొందలేము.

నిప్పు రవ్వ -పెద్ద మంట **Small flame - Big fire**

చిన్న నిప్పు రవ్వ ఒక పెద్ద కట్టెల కుప్పను కాల్చివేయును, ఈ మధ్య లాస్ ఏంజల్స్‌లో జరిగిన గొప్ప అగ్నిప్రమాదములో బహు ఖరీదైన పోష్ ఏరియా లోని అడవి ప్రాంతములో మనము వినియున్నాము. ఈ విషయం వాన్ పాసెన్ ఈ విధముగా వివరంచియున్నాడు - ఈ చిన్న అగ్నికీల 457 కట్టడములను కాల్చివేసి ఏబది మిలియనుడాలర్ల ఆస్తిని నాశనము చేసినది.

నిప్పు కూడ నీళ్ళువలే మనిషికి గొప్ప స్నేహితులు మరియు భయంకరమైన శతృవులు కూడ వాటి ఉపమోగమును బట్టి లేక దుర్వినియోగమును బట్టి మానవుడు తాను ఆ పనిలేని పనిని మొదలు పెట్టిన యెడల ఆ చిన్న నిప్పు రవ్వ ఒక మహార్ణ్వ మును పూర్తిగా దారికడ్డము వచ్చిన ప్రతి దానిని, ఆ నిప్పురవ్వవేసిన వానిని కూడా కాల్చివేయును.

మనము నిప్పుకూడ మన జీవితాలను ఎలాపోలియున్నదో చూడవచ్చును. దీనిని సరిగా ఉపయోగించినచో ఇవి ఎంతో ఉపయోగకరముగాను, సహాకారులు గాను ఉండును. కాని దుర్వినియోగము చేసిన యెడల ఇవే మన పతనమును చూచును.

యాకోబు దీనికి ఉదాహరణగా నాలుకను గూర్చిచెప్పచున్నాడు - నాలుకా ఒక అన్యాయకరమైన నిప్పువలే మన లోనే పనిచేయుచున్నదని చెప్పచున్నాడు. ఒక విధముగా నాలుకే మన శరిరమంతటిని అపవిత్రపరచుచున్నది. సృష్టిలో నిప్పును అంటించుచున్నది. మరియు నరకములో ని అగ్నికీలలను కూడ నాలుక సృష్టించుచున్నది. మరియు యాకోబు నాలుక చేయగల మంచిని అది చేయగల కీడుతో పోల్చుచున్నది. మనము దేవుని ఆరాధించి కీర్తించి, స్తుతించి అవే పెదవులతో మానవులను దూషించి శపించుదమని యాకోబు చెప్పచున్నాడు. ఒకేనోటినుండి స్తుతులు, పాపములు జరుగకూడదు అని యాకోబు హెచ్చరించుచున్నాడు.

యాకోబు నాలుక గురించి మరింతగా ఆశ్చర్య పడుచున్నాడు. చూడుడి చిన్న నాలుక ఎంత అగ్నిమంటలను రేపుచున్నది. అయితే అగ్నిచేయగల హానిని బట్టి దానిని పూర్తిగా తొలగించలేము.ఏలయనగా అది మనకు అనేక విధముల మేలుచేయును. నాలుక విషయములో కూడా ఇదే పర్తించుచున్నది. నాలుక పలుకు భయంకరమైన మాటలను బట్టి దానిని పెరికి వేయలేము ఎట్లనగా మనకు అది చేయు సేవ అంతయింత కాదు. నాలుకను పెరికివేయుట కాదుగానీ దానిని హద్దులో నుంచవలెను.

అగ్ని విషయములో మనము కొన్ని జాగ్రత్తలు తీసికొనిన దీని బారినుండి మనలను మనము రక్షించుకొనవచ్చును. నిప్పు ఉన్నప్రాంతమును శ్రద్ధగా శుభ్రముగా చూచుకొనవలెను. దగ్గరలో నున్న చెత్తను తీసివేయవలెను దగ్గరలో నూనె గుడ్డలు ఉంచకూడదు. ఒక చిన్న నిప్పునారుఎ పరికరము సుంచుకొనవలెను. చేతికి దగ్గరలో నుండవలేను. ఈ జారత్తలన్నియు తీసికొన్నచో మనము మన ఆస్తిసురక్షితముగా నుండవచ్చును.

ఇదే విధముగా నాలుకను కూడ హద్దులో పెట్టుకొనినచో అవసరమైన చెడ్డ మాటలు రావు.

యేసు పరిసయ్యులతో "మీరు మంచి మాటలు పలుకుచు చెడ్డ పనులు ఏలాగు చేయుచున్నారు? - ఏలయనగా మనహృదయమేలాగుయునో అదేనోటికి వచ్చును."

ఊహించని రీతిగా ఒక్కొక్కసారి నిప్పు ఎలా అంటుకొనునో అట్లేనాలుకనుండి ఊహించని విధముగా చెడ్డమాటలువచ్చును. దీని నుండి తప్పించుకొనుటకు మనము సమస్య యొక్క మూలమునకు వెళ్ళి మన ఆలోచనలకు హద్దు ఏర్పరచుకొనినచో సమస్యతీరును. మనము మంచి ఆలోచనలు చేయుటకు ఆలోచించినచో మన నాలుక నుండి మంచి మాటలే వచ్చును. మనమేమి ఆలోచించుచున్నామో అదే మనము. అందువల్లనే పౌలు మన ఆలోచనలు హద్దుకలిగి యుండుటకు తర్ఫీదు నివ్వవలెనని చెప్పియున్నాడు. "ఏవిసత్యమైనవో, ఏవి నిజాయితీగలవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి మాన్యమైనవో వాటినే అనగా విలువైన వాటిని, ఉన్నతమైన వాటిని వీటిని గూర్చి ఆలోచించుడి" అని పౌలు చెప్పచున్నాడు.

## చీకటి నీడలు

# Blind spots

మానవుని కన్ను ఎంతో ప్రాముఖ్యమైనది. గ్రుడ్డివారు ఎల్లప్పుడు కంటిగురిచి, దృష్టిగురించి ఆలోచిస్తుంటారు. కాని దృష్టిఉన్న వారు ఎల్లప్పుటు వారి దేవుడిచ్చిన దృష్టి అనే దీవెనలను బట్టి వారు దృష్టి విషయము కాకుంట వారు తమకు కావసిన వాటిగురించి, తమకు లేని వాటిగురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారు.

మనందరికీ దృష్టిఉన్నప్పటికి మనందిరకీ కొన్ని కొన్ని చీకటి నీడలుండును, వీటిని బ్లైడ్ స్పాట్స్ అంటారు ఇవి వీటిని కంటి డాక్టరు నల్ల ప్లానెన్ బోర్డును, తెల్లని చుక్క ఉన్న ఒక్క పాయింటర్‌ను ఉపయోగించి గీయగలడు. గాని ఈ బ్లైండ్ స్పాట్స్‌లో మాత్రము చుడలేము.

ఆయితే ఆత్మీయముగా కొన్ని విషయములలో మనము గ్రుడ్డిగా నుందుము, నిజముగా గ్రుడ్డివాడు అసలు చుడనే చూడడు మాములు మనిషి అన్ని వైపులు విశదముగా చుడగలడు గాని రెండు ప్రత్యేక భాగములలో మాత్రము చుడలేడు.

ఎంతో తెలివితేటలతో లెఖ్ఖలు, ఫిజిక్స్ లాంటి సబ్జక్టులను చదువగలిగినవారు, వాటి వాటి క్రియ విధానములను అర్ధముచేసుకొనగలవారు, పెద్ద పెద్ద మెషీనులను పనిచేయించగలవారు,పెద్ద పెద్ద అంతర్జాతీయ వ్యాపారములు చేయగలవారు, ఎంతో నేర్పుగలిగిల క్రీటా కారులను మనము చాస్తున్నము గాని విరిలో అనేకమందికీ బైబిలు గురించి బత్తిగా ఏమియు తెలియదు తెలిసికోవెనెను కోరిక కూట ఉండదు. గనక మతము, దైవత్వము అనవి వారి బ్లైండ్ స్పాట్స్ అని చెప్పవచ్చును. మనము దేవునివైపు మళ్ళకనిన యెడల మన కండ్లలోని బ్లైండ్ స్పాట్స్ పోవుగాని లోకాశలకు, లోకములోని వవిధ ఆకర్షణలకు అంధుల మగుదుము. మనము మన చుట్టు నున్న అనేక రంగు రంగులకు గ్రుడ్డివారమైన యెడల మనమెంతో ఆశీర్వదింపబడి ఎంతో జ్ఞానవంతులమగుదుము. పాపముతో కూడిన చూపుమలను పాపములోని కీడ్పుమాడుకారణములలో ఒకటియైయున్నది. మనము పాపవు పనులు క్రియలవైపు మనము చూచినయెడల మనము పాపములోనికీడ్పు అలేక మందినుండి, అనేక క్రియలనుడి రక్షింపబడుదుము.

దురదృష్టవశాత్తు ఈ బ్లైండ్ స్పాట్స్ మన చెడుతనమునకు మాత్రమే పరిమితము కాలేదు. మనకేమాత్రము తెలియక ఇతరులకు మాత్రమే కనిపించు అనేక రకమైన చీకటి నీటలు మనలో ఎన్నకలవు. టువంటి తప్పులు కూడ మనము పరిశీలించి, సరిదిత్తుకొనగలిగిన యెడల అది యింక ఏమాత్రము చీకటినీడ కాకుండును.

ప్రకృతి సిద్దముగా చీకటి నీడను తప్పించుకొనుడకు మన తల త్రిప్పిగాని, వెలుకకు జరిగి దృష్టికోణము మార్చుట ద్వారా ధృక్వదమును చికటి ఆలోచనల స్థానములో నిలిపినచో మనమేమాత్రము తొట్రుపాటటుపడము.

క్రీస్తు అనుచరులైన పేతురు, పౌలు విశ్వాసులలో ప్రప్రధమ స్థానములో నిలిచి యుండియు ఒకానొక సమయమున చీకటి నీడలో తొట్రిల్లిరి. పేతరు తమ కార్యము జరిపి ఆ పిమ్మట ఆలోచించెను. ఒకసారి ఒక నిముషము పాటు క్రీస్తును తన కాళ్ళు కడుగవద్దని వాదించి మరునిముషమే తన కాళ్ళు మాత్రమే కాదు గాని తన చేతులు, తలకుడా కడుగుమని బ్తిమాలెను. ఒక క్షణము తన కత్తి తీసి క్రీస్తును రక్షించుటకు తన చెయ్యి చావెను, మరొకక్షణము క్రీస్తు తనకు తెలియదనిబంకెను.

పౌలు ఒకప్పుడు తాను నమ్మినదే సరియైనదని దేవుని కూర్చిన జ్ఞానము వ్యర్ధమని తలంచి వినలేదు, సైఫను చెప్పుచున్న బోధలు విని అతనిని వ్యతిరేకించి అతని మరణమునకు అంగీకరించెను.

ఈ మనుష్యులిద్దరూ ప్రభువైన యేసుక్రీస్తును బట్టి తమ అంధకారము నుడి తప్పించుకొనిరి. మనము కూడ అయనవైపు తిరిగిన యెడన విషయములు అతని విశ్వాసము వ్యర్దము కాకుండునట్లు ప్రార్ధించెను పౌలు విషయములో క్రీస్తు తానే స్వయముగా ప్రత్యక్షమై అతని రక్షించుటకు తాత్కాలికముగా ఆతనికి చీకటి నిటలను సృష్టంచెను. అనగా బౌతికముగా చీకటి కలుగచేసి ఆత్మీయవెలుగులేనికి నడిపించెను.

మనందరికి చీకటి నీడనున్నవి. మనమే మన కంటినో నిమొద్దును బయటికి తీసికొని ప్రపంచమును స్పష్టముగా చూడవలెను. యేసు వివరముగా – మొదట నికంటిలోని తూలమును తీసివేసిన దుటివాని కంటిలో నలుసు కనిపించునని చెప్పియుండను. గనుక మనమందరము మన కంటిలోని దూలములను తీసివేసికొందము. అప్పుటు మనము తొట్రపటము.

క్రీస్తుయొక్క యూదులు

కొద్దికాలం క్రితం ఒక పత్రికలో వచ్చిన ప్రకటనలోని ప్రతి ఇది రోమ్ ఓడించిన గోత్‌కాదు. ఇది ఉచితంగా సర్కస్‌లు విలాసవంతములు, శక్తి నిర్లక్ష వైఖిరి బలముగల రోమియులను మెత్తగా మార్చడమైనది

చక్రవర్తులు వారి గోప్పతనము కోరకు ఉచిత రొట్టి సర్కస్ సులబముగా జీవించుడకు ఇచ్చేను గావున రావన్లు రాజ్య కాంక్ష కష్ఠించి పనిచేయుట మాని సున్నితులైరి వార్త పత్రిక నడుపుటకు వేలాది డాలర్లు వెచ్చించి న్యాయపరంగా సున్నితమైన కష్ఠము లేని ఈరోజుకోరకు.

వారు భయపడుచుడిరి శత్రుపులు పచ్చి వారిని జయించి యునైటెడ్ స్టేట్‌ను స్వాతంత్రంటుకొకందురని వారిలోని బలహీనము వలన.

నిజమైన క్రీస్తు యూధును స్వాయపరంగా మేలు కొలువు ధ్వాని చేయవచ్చు బయటి శత్రువులనుంచి భయము కాదు కాని మాకు తంలుసు, దేలని ఏర్పాటు ఈయొక్క భూమితో మాకు తెలును ఏ శక్తి ఇదవ ప్రపంచ రాజ్యమును స్ధాపించుటకు శక్తి లేదు ఎందుకనగా ఇదర ప్రపంచరాజ్యమును దేవుడు దైవ సంబంధముగా బయలు పరిచెను. ఇనప్పుటికి ఈ యొక్క సుఖమైన జీవవితము వలన రోమను సామ్రామజ్యము మన స్వయం నాశనమనకు దారి తీయును

దేవుడు కూడ ఆయనను కాదని స్వంతగా చేయు నారిని ఇష్ఠపడడు క్రీస్తు మనతో చెప్పెను నిన్ను వెంబడింపగోరు వాడు, తన్ను వెంబడింప వలేను. లేనిచో నా శిశ్యుడు కానేరడు.

ఇప్పుడు మనకు ఇబ్బంది కరమైన ప్రశ్న? మన సమయమును మము ఎలా ఖర్చు పెట్టుచున్నాము, ఈరోజు మము మనకు ఇష్ఠమైల రీతిలో సర్కస్‌లు టీ. వి లు, రేడియో, కోల్ఫ్, చేస్ బార్డు, క్రికటు మోదలకనవి చూచి ఆలందిచున్నాము ఇంకా లెక్కమేన్నన్ని సంతోషాలుతో మనము ఇష్ఠమాన రీతిలో మన సమయమును ఆనుభవించిచున్నాముచ. రోమన్లు మాదిరిగా నిజమాన క్రీస్తు యోధులు ఎలానడుచు కోవాలి.

పాలు మనకు చెప్పుచున్నాతి ఏమనిషి మనకు తాను ఓడిచిక్కుల్లో పడచడు. అలాఎంగురు రారుడగు పాలు? అతను మామూలుగా చెప్పెను, అతను తన్ను ఎన్నుకొనబడిన వాని సంతోష పెట్టుటకు. ఇపుడు శక్తిగలపాఠము కాబట్టి కష్ఠమును ఓర్పుతో సహించి క్రీస్తుయొక్క నిజమాన యూధుని లాగ.

ఇపుడు మనకు రెండవ కఠినమైన ప్రశ్న? క్రీస్తు కొరకు మనము ఎటువంటి కష్ఠమును ఓర్పుతో సహించుచున్నము. మనకు ఇష్ఠములేని దానిని మనము చేముచున్నాము.

మనము ఒక కాగితమును తీసుకోని ఒగ పట్టికచేయనిచో మనము కష్ఠములో ఉన్నము దీని అర్ధము ఏమిటంటే క్రీస్తుయోధుని లాగ సహించట లేదు. దీని అర్ధము మన డుట్టూ ఉన్న మనుషును సుఖమెన జీవితము అనుభవించుచు వారి శరీర సుఖము కోసం జీవించుటకు ఇష్ఠపడుచున్నాము.

హాక్సితీ ఇలా చెప్పుచున్నాడు నీకు వీటవగల షలితమునీ విద్యద్వార రావాలి అంటే నీకు నీవుగా చేయవలసిన వని చేయాలిఅన్న, చెప్పకూడదన్న చయవలెను ఈ యొక్క ఉద్దేశమును వార్త పత్రికలో చెప్పను.

ఇది మనకు నేర్పిర్పినది ఏమలగా క్రీస్తు యూధులు అందరు కదిలు లేచి వారి పనులలో ప్వస్తులప్పవలేను.

టివిని కట్టి వేయండి బైబిలజి చదవండి, వ్యాధిగ్రస్తులను కలువండి. ఆటలు మాని నిజమును తెలుసుగొన వారిని కలిసి వారుతో చర్చించండి అప్పుడు ప్రేమ అను విషయమును చూటగలము. ఇదంతా మనము ఎవరి ప్రేమించెదమో వారి కోసం ఇంక మన కోసం మనము చేసుకొన్నచో, మనకూటికోసం మనం చూసుకొన్నచో మన వాపములో మనము మరణించెదము రోమన్లులాగ మనము నిజముగా తేవుని పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనస్సుతో, అప్పుడు మనము క్రీస్తును ప్రేమించెదము. అప్పుడు లేచి చేయు పనులన్ని క్రీస్తుయొక్క ఉపదేశమును లాగ

## క్రీస్తు  సైనికులు

**ఖౌజాఘీజ్ఫీటటౌజ ఇజిటజీట్టు**

కొద్దికాలం ఈ విషయం ఒక న్యూస్ వీక్ మెగజెన్‌లో వచ్చింది– అదేమిటంటే గాతలు కాద రోమను ఓడించింద్తి అది ఫ్రీ సర్కసులు, విలాసములు, పేరుప్రఖ్యాతలు, నిర్లక్ష్యవైఖరి – ఇవన్నీ రోమలో నిండుకొని రోమనులను సుకమారులుగా మార్చివేశాయి. రోమా చక్రవర్తి మంచి పేరు తెచ్చుకోడానికి తన ప్రజలకు వారు కోరిన సౌకర్యాలు, విలాప భరిత జీవితాలను సమకూర్చాడు, ఉచిత ఆహారము, ఉచితమైన సర్కసు, వినోదాలు, జీవన విధానాలు ఇవన్నీ కల్పించాడు, ఇవన్నీ కలసి రాజ్య లక్ష్యం, కష్టభరిత జీవితాలు, మొరటతనం ఇవన్నీ గల గాతుల వంద రోమనులు బలహీనులైరి.

న్యూస్ వీక్‌లో ఈ ప్రకటన కొరకు వేలకొలది డాలర్లను వెచ్చించుచున్న వార్త వారు ఈనాటి మన సున్నితమైన, సులభతరమైన జీవితాలను చూసి ఎంతో బాధపడుతున్నారు. ఈ విధమైన జీవితాలు కొనసాగితే శతృవు తమకుకూడా ఇలాంటి పరిస్థితి కలుగజేస్తాడేమోననే ఆలోచన వారిలో వచ్చింది.

అలాగే క్రీస్తు సైనికులుకూడా ఇదే పధతిలో ఆలోచించవలసియుండును. బయటి శతృవును గురించి కాదు గాని ఒకక్రైస్తవునిగా తమకు ఈ సృష్టి విషయములో దేవుని ప్రణాళిక మనకందరికీ తెలిసినదే, మరియు ఈ భూమి దేవుని చిత్తములో ఏమికానున్నదో ఐదవ ప్రపంచ మహా సామ్రాజ్యము ఎట్లుండునో ఎవరును కనిపెట్టలేదు; శాస్త్రమేమియు ఊహించలేదు. ఎట్లనగా ఇది ఒక సుఖ సౌఖ్యములు వారిని బలహీనపరచుటయేగాక వ్యక్తిగతముగా కూడా మనలను బలహీనపరచును, దేవుడు తనకుకాక ఎవరికి వారు స్వంతపనులు చేసికొనుటను ఇష్టపడడు. ఎవరైనను నా యొద్దకు వచ్చి, తన జీవితమును ప్రేమించిన యెడల అట్టి వాడు దేవుని పరిచారకుడు కానేరడు. మరియు ఆయనకొరకు తనను సిలువనెత్తుకొని వెంబడింపనివాడుకూడ నా శిష్యుడు కానేరడని క్రీస్తు చెప్పియుండెను.

ఇప్పుడు ఒక ఇబ్బందికరమైన ప్రశ్న అదేమనగా– మన సమయమును మనమెట్లు వాడుచున్నాము? మనలను మనము అనందపరచుకొనుటకా? ఫ్రీ సర్కసులకా? టి.వి. చూచుటకా? .... దేనికి? ఈ విధముగా చెప్పాలంటే దీనికి అంత ఉండదు. మనము రోమనులకేమి తక్కువకాము. అయితే క్రీస్తు సైనికులేమి చేయవలసియున్నది?

పౌలు ఏమని చెప్పుచున్నాడు – యుద్ధవీరుడెప్పుడుకూడ ఈ లోకవిషయములలో చిక్కుకొనడు, అయితే పౌలు మాత్రము ఎందుకు? అతడు మనకు వివరముగా చెప్పుచున్నాడు – తనను తన సైనికునిగా ఎంచుకొనిన వానిని సంతోషపరచుట తన విధియని గనుక క్రీస్తు యొక్క నిజమైన సైనికునిగా తప్పక కష్టమును ఓర్చుకొనియుండుడి. యేసు క్రీస్తు యొక్క మంచి సైనికునిగా నిలబడవలెను.

ఇది రెండవ ఇబ్బందికరమైన ప్రశ్నకు దారితీయుచున్నది– మనమేమి కష్టము భరించుచున్నాము? మనము క్రీస్తు కొరకు ఏమైనను కష్టము భరించుచున్నామా?

మన కిష్టములేనిది క్రీస్తు కొరకు మనమేమైన చేయుచున్నామా? అలాగే మనకిష్టమైనది ఆయన కొరకేమైన చేయకూండ వదలుకున్నామా? మనమొక పేపరు తీసికొని ఒక పొడవైన లిస్టు తయారుచేసిన యెడల మనమెంతో కష్టములో పడుదుము. అనగా మనము క్రీస్తు యొక్క మంచి సైనికునిగా కష్టములను భరించుటలేదన్నమాట. అనగా మనముకూడా మన చుట్టునున్న వారివలే మన సమయమును సున్నితమైన, విలాసవంతమైన జీవన విధానమునకు శరీరాశలకు సమర్పించియున్నామన్నమాట.

హక్స్‌లీ అనే మేధావి నిజమైన విద్యయనగా మన కిష్టమున్నను, లేకున్నను మనము చేయవలసినది మాత్రమే చేయుటయని అర్థమని చెప్పుచున్నాడు.

ఈ ఆలోచనయే న్యూస్‌వీక్‌లోని ప్రకటనకు దారితీసినది. ఈ ఆలోచనే క్రైస్తవులందరినీ నిద్రలేపి ఓర్పులో అన్నియు సహించుకొని నడువుమని హెచ్చరించుచున్నది. టి.వి. కట్టివేసి బైబిలును చదవండి. ఈ లోక జీవితంలోనుండి లేచి బలహీనులను, రోగపీడితులను సందర్శించుడి. గాల్ఫ్, తారీఖ కొట్టివేసి  సత్యమునుగూర్చి తెలిసికొనగోరు దారి యొద్దకు వెళ్ళుడి.

ఇదంతయు ప్రేమగా నిర్వచింపవచ్చును. మనమందరికంటే ఎక్కువ ఎవరిని ఆరాధించుచున్నామో దానిపై ఆధారపడియుండును. మనలను మనము ప్రేమించుకొనినయెడల మనముకూడ రోమనులవలెనుందుము. మనము దేవుని ప్రేమించినయెడల మన పూర్ణాత్మను, పూర్ణ మనసును, పూర్ణ శక్తిని ఆయనకిచ్చినయెడల మనము కూడా క్రీస్తువలె – నా చిత్తముకాదు – నీ చిత్తమే సిద్ధించుగాక! అను వానికి ప్రతిరూపమగుదుము.

# జ్ఞానము - Knowledge

ఈ వ్యాధి లాస్ ఏంజిలిస్ లాంటి లైబ్రరీ రెండవ మిలియన్స్ పుస్తకములను సేకరించి పెట్టారు. ఇది సొలొమోను చెప్పిన పుస్తకములకు ముగింపు అనునది లేదు అను దానికి పరస్పర సంబంధమును ఋజువుచేయుచున్నది. అంతే గాక సమూయేలు అనేక విద్య శరీరమును కృశింపజేయునని చెప్పియుండును. నేడు ప్రతి విద్యార్థి కాలిక్యాలస్ థియరీ గాని, బయాలిజీ పుస్తకములను గాని చదివి కృశించిపోవుచున్నది.

శరీరము ఏమైనప్పటికీ, కృశించిపోయినప్పటికి విధ్యార్థులు జ్ఞానసమపార్జన కొరకు అనేక పుస్తకములు విడువక చదువుచున్నారు. ఈ లోకపు జ్ఞానము కొరకు అనేకులు పిచ్చి తృష్ణగొనియున్నారు గాని మనమాలోచించినచో ఈ తృష్ణ దేవుని పుస్తకముల విషయములో చూపించినచో మనకెంతో మేలు కలుగును. హైస్కూల్స్, కాలేజీలు యునివర్సిటీలు జ్ఞానములో వెనుకబడిపోయినవి.

ఈ యుగములో అనేకులు జ్ఞానసమపార్జన చేసికొనుచు దేవుని మరచుటకు ఒక ముఖ్య కారణమున్నది. ఏమనగా ఈ లోకమునుగూర్చిన జ్ఞానము దేవుని దృష్టిలో వెర్రితనముగా ఎంచబడుచున్నది. మరియు సిలువవేయబడిన క్రీస్తును గూర్చిన జ్ఞానము గ్రీకులకు వెర్రితనముగా నుండెను. ఈ విషయమును పౌలు సరిగా గ్రహించి యుండెను. ఈనాటి ఈ మేధావులందరూ **ముఖ్యమైన** అనబడు అంశములను చదువుచూ బైబిలును ప్రక్కనపెట్టియున్నారు.

ఈ అనేకమైన జ్ఞానముతోను పరిష్కారము కాని సమస్యలతోను ప్రపంచ నిర్మూలనా భయముతోను ప్రతి యొక్కరు తెలివితేటల కొరకు దేవుని, బైబిలును ఆశ్రయించుచున్నారు. ఓదార్పు వివేచన, సహాయముల కొరకు బైబిలు తట్టు తిరుగుచున్నారు. కొందరు అలాకాకుండా రాత్రి స్కూల్సునందు చేరుచున్నారు. ఈ రోజు యింటిలో వంటచేయు వారు ఎక్కడో ఒక చోట చేరి చుదవుచున్నారు. ఈ సందర్భములో అది పురాతాన కాలమునాటి వంట చేయు వాని సర్వస్వము కోల్పోయినది.

లోకజ్ఞానము పాపముకాదు గాని దేవునికి యివ్వవలసిన సమయమును అది ఆక్రమించుట చాల చెడ్డపని యగును. మనకెంతో సమయము ముందున్నది. అయితే దేవుని విషయములకు ప్రథమ స్థానము మనమిచ్చుచున్నామా? మనము రెండు మిలియన్ల పుస్తకములను సంపూర్తిగా గ్రహించలేము గనుక మనమేమి చదువవలెను? ఏ పుస్తకము ముందు చదువవలెను అనునది సందిగ్ధమైయున్నది.

ఒకవేళ మనము జీవించుకాలము ఆరు నెలలు మాత్రమే అయినచో మనకు నక్షత్ర శాస్త్రముగాని, భౌతిక శాస్త్రముగాని, గత చరిత్రగాని, భూగోళ శాస్త్రముగాని ఏమి తెలియకను మనకేమి యిబ్బంది లేదు. ఇవన్నియు ఎంతో జ్ఞానయుక్తమైన విషయములేగాని ఆరు నెలల కాలములో వీటిని నేర్చుకొని ఎట్లు, ఎక్కడ ఉపయోగించెదము? అట్టి అవకాశమే లేదు. ఇట్టి

చింతించుట అనగా సమయమును వ్యర్థపరచుటయే:

# Worry is a waste of time 49

చింతించుట అనగా సమయమును వ్యర్థపరచుటయే:

ఒక వృద్ధుడైన నిరాశవాది ముఖం చిట్లిస్తు యిలా అన్నాడు - నాకిప్పటికీ చాలా సమస్యలు వేదిస్తున్నాయి. వీటికి తోడు మరొకటి నన్నువేదించాలంటే నాకు జూలై రెండవ వారం దాటితేగాని నాకు బాధపడటానికి సమయంకుదరదు.

ఈ మాటలు వినడానికి ఎంతో విచిత్రంగా హాస్యాస్పదంగావున్నాయి. బాధపడటంచాల కష్టమే గాని చెప్పడం సులువుగా వుంటుంది. అసలు మన వేదనలన్నీ చూస్తే వాటిలో 40% గతం గురించి, 50% భవిష్యత్తు గురించి, 10% వర్తమానం గురించి జరుగుతున్నాయి. అయితే ఈ 10% సమస్యలన్నీంటిని మనము తలంచుకొని దిగులు చెందవద్దు. ఎందుకంటే ప్రభువైన క్రీస్తు చెప్పినట్లుగా రేపటినిగూర్చి చింతించకుడి. రేపు తనను గురించి తానే చుచుకొనును అనునది పాటించవలెను. అలాగే పౌలు చెప్పిన రీతిగా వెనుకతట్టు చూడక ముందుకు సాగిపోవలెను. గతంనుండి మనము అనేక విషయాలను ఆలోచించి భవిష్యత్తుకు బాట దిద్దుకొనవలసియున్నది. గతములోని పొరపాట్లను మళ్ళీ మళ్లీ చేయవద్దు. దీనివలన మనము వేదన పడకుండా ఉండగలము. మనము తప్పకుండా క్రీస్తును మాదిరిగా తీసుకొని ఆయన తన ముందున్న బహుమానమునకు ఎన్ని శ్రమలు, అవమానములు భరించినాడో ఒక్కసారి జ్ఞాపకము చేసికొనవలసియున్నది. అందువల్ల ఆయన దేవుని సింహాసనమునకు కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు.

అయితే వర్తమానమునుగూర్చి గాని, భూతకాలమును గురించిగాని, భవిష్యత్కార్యముల నుగూర్చి గాని బాధపడడం మరొక విషయమైయున్నది. బాధపడడం అనునది ఒక అనవసర కార్యమైయున్నది. అది మనుష్యుని చిరచిరలాడించి రగులుకొనుచుండును. మనము వీటివలన జరిగిన వాటిని మార్చలేము. అంతేగాక యిది అవిశ్వాసమును బుజువుపరచుచుండును. దేవుడు మనతోనుండగా మనకెవరు వ్యతరేకముగానుందురు? మనము నిజముగా సరియైన పద్ధతిలో నడిచినయెడల అదే మనకు తృప్తినిచ్చును. ఒకొక్కసారి మను వేదనలో ఏదారిలో నడుచుచున్నామో మనకు మనమే యోచించుకొనినయెడల నిజముగా మనలో ఎంతో మార్పువచ్చును. అట్టి సందర్భములలో నిజముగా దేవుడు మనతోనున్నాడాయని ఆలోచించుదుము. ఈ విధమైన ఆలోచనా విధానము మన వేదనను మరింత అధికముచేయును. దీనిని తొలగించుకొనుటకు మనమెల్లప్పడు దేవునితో సన్మార్గములోనుండి మనము చేయునది యావత్తు ఆయనకిష్టమైన రీతిలో నుండునట్లు మొదట మనమాయన రాజ్యమును వెదకవలసియుండును, అప్పడుగాని మనతో దేవుడున్నాడని తృప్తిచెందవచ్చును. అప్పడు ఈ ప్రపంచములో ఏదియు మనకు వ్యతిరేకముగానుండదు. మనమీప్రకారము దేవుని రాజ్యమును మొదట వెదకినయెడల ఒక్కటికాదు - వెయ్యి వేదనలైనను తొలగిపోవును. కాని పౌలు చెప్పిన విధముగా మనము చేయవలసినవి చేయక, చేయ్యకూడనివి మాత్రమే చేయుచుందుము.

ఇదంతయు నిజమేకాని ఈ వేదనను ఎట్లు తొలగించుకొందుము మనము అనుకున్నది జరగనప్పడు ఒకవేళ మనము తగినంతగా జీవించనప్పడు ఎట్లు తలంతుము? దీనికి జవాబు మనకందరికీ తెలిసినదే - ఏలయనగా మనమందరము పాపముచేసి దేవుడనుగ్రహించిన మహిమను పొందలేక పోవుచున్నాము. దీనికి జవాబు మనకు ఈ వాక్యములో దొరుకుచున్నది. మన ప్రధాన యాజకుడు మన పాపముల విషయమై సానుభూతిలేనివాడుకాదు గాని తానుకూడ అన్ని విధములుగా శోధింపబడియు పాపరహితుడైయుండెను. యోహాను మనకీలాగు చెప్పచున్నాడు - సమస్త దుర్నీతి నుండియు మనలను కడిగివేయును.

ప్రభువైన యేసు క్రీస్తు మన ప్రధాన యాజకుడైయున్నందున ఆయన మన బలహీనతలనన్నియు ఎరిగియున్నందున దేవునికి మనకు ఆయన మధ్యవర్తియై మనకు తప్పక పాపవిమోచన జరుగుననెడి నమ్మకముతో మనమాయనయొద్ద మన పాపములను ఒప్పకొనవలసియున్నది.

మన గత పాపములనుగూర్చిమనమేమాత్రము చింతింపనవసరము లేదు. ఏలయనగా దేవుడు మనలో నుండగా ఎవరు మనకు వ్యతిరేకముగా నిలువగలరు? దేవుడు మన పాపములను కడిగివేయసిద్ధముగా నుండగా మన పాపములను ఆయనయొదుట ఒప్పకొనవలసియున్నది. భవిష్యత్తు ప్రతిరోజు దేవునికి సంబంధించియున్నవి. దేవుడు మనలను నూతన శక్తితో నింపుటనుబట్టి రేపటినిగూర్చి చింతిపవద్దు. మనము మొదట దేవుని రాజ్యమును వెదకినయెడల దేవుడు మనము కోరినవి , మనకు అవసరమైనవి అనుగ్రహించును. గనుక దేవుని కుమారుడా! కుమారీ! దేనికిని చింతింపవలసిన అవసరము లేదు.

విరామము: 50 VACATION

ఒకప్పుడు మేము కొన్న బ్రెడ్ చుట్టూ ఉన్న సెల్లోఫేన్ కవరు మీద యిలా వ్రాసివుంది - మీ అద్భుతమైన విరామ సంవత్సరము 1963.

సెలవులకు సంబంధించి ఇది సంవత్సరములన్నిటిలోను సెలవు సంవత్సరముగా ప్రకటింపబడినది. ఈ సందర్భముగా అనేక మిలియన్ల ప్రజలు తమ బిలియన్ల ద్రవ్యమును కేవలము ఒకటి రెండు ద్రవ్యాన్నిసిద్ధంచేసుకుంటున్నారు. ఇచ్చట కెనడాలో సెలవులు అంటే పెద్ద పెద్ద హోటల్ మేనేజర్లకు, వ్యాపారస్తులకు పెద్ద బిజినెస్. హోటల్స్, రిసార్ట్స్, బీచ్‌యజమానులు, విమానాశ్రయధారులు, రైలువేరోడ్స్ వాళ్ళు అంతా ఈ నీళ్ళవాటంగా ఖర్చుపెట్టే సరాదా మనుషుల మీద తమ వ్యాపారం సాగించి మిలియన్లకొద్ది ధనం సంపాదిస్తున్నారు.

ఈ వినోద సమయం అనేక రకాలుగా చిత్రవిచిత్రంగా వెళ్ళి అక్కడ రాత్రంతా గడుపుతుంటారు - జూదం ఆట ఆడుతుంటారు. ఇంతమంది వ్యాపారకంవాళ్ళు బహుదూర ప్రయాణంచేసి తాము కలలోకూడా ఊహించని విచిత్రానందము అనుభవిస్తుంటారు. వీటన్నిటినుండివిరామకాలం ఎలాగడపాలి అనే విషయమును కొంత నేర్చు కొనవచ్చును.

డబ్బువిషయం అలావుంచినా గడిచిపోయిన సమయం తిరిగి ఎంత పెద్ద త్యాగానికి కూడా సమానంకాదు. రోజంతా నిద్రలేమి, అలసట, వడదెబ్బ, నొప్పులు, అంతకుముందెన్నడూ ఎరుగని ఒళ్ళునొప్పులు, దోమకాటులు, దద్దులు ఇవన్నీ మనం అనుభవిస్తుంటాము. జీవితంలో సర్వ సౌఖ్యాలతో జీవించేవాళ్లకూడా దోమలతో కుట్టించుకొన్న గాడిలపైన సైతం ప్రయాణం చేస్తుంటారు. నేలమీద పడుకుంటారు. క్యాన్‌టీన్స్‌లో ఆహారము తింటారు. ఇవన్నీ కూడా వాళ్ళకు చాలా సరదాగా వుంటాయి. వ్యపారకం జీవితాలనుభవిస్తున్నవాళ్ళు హోటల్స్‌లో కుర్చీలో కూర్చుని యూనిఫామ్‌లో ఉన్న వేయిటర్ కోసంఎదురుచూస్తుంటారు.

అదే నిజమైన దేవుని బిడ్డలకు దేవుని నుండి దూరంగా వుండుటకు యిలాంటి సెలవులు ఉండవు. మనము నిజంగా దేవున్ని పూర్ణమనస్సుతోను, పూర్ణాత్మతోను, పూర్ణ హృదయముతోను ఆరాధించేవాళ్ళమైతే ఆయననుండి ఒకటి రెండు వారాలు దూరంగా వెళ్ళాలని ఎప్పుడూ తలంచము.

ఒక్కొక్కసారి మన విరామ వేళలు మనలను మనమే అర్థంచేసుకునేలా చెయ్యవచ్చు మనతోటి విశ్వాసులతో కలసి దేవుని వాక్యము వినిపించే బైబిలు స్కూల్లో గడిపితే అది మనకెంతో లాబంచేకూరుస్తుంది. ఒకవేళ మనం మనుష్యులతో చేయబడిన విగ్రహాలనుచూడాలని ఉబలాటపడుతున్నామా? జాగ్రత్త! ఒకవేళ మనం ఒకవారం ఏ బీచ్‌లోనో, పర్వతంపైనో గడిపితే, అలాంటప్పుడు దేవుని సృష్టినిగురించి ధ్యానిస్తుంటామా? లేదా అంతకుముందు వాళ్ళు విడిచిపెట్టిన, నలిగిపోయి మురికి పట్టిన మేగజిన్స్ చదువుతుంటామా? దేవుని వాక్యము చదవడానికో లేక క్రిస్టడెల్ఫియన్స్ పుస్తకములను చదవడానికో సమయంకోసం మనంచూస్తూంటామా? లేక రోజులో ఉన్న పత్ర చిత్ర ప్రదర్శనచూస్తుంటామా? లేక టీవిలో కార్యక్రమాలన్నీ చూడడానికి ప్రతిగంట ఉపయోగిస్తామా?

ఆదివారం కొంచందూరపు సిటీలో జరిగే మెమోరియల్ సర్వీస్‌కి వెళ్ళడానికి శనివారం ఏర్పాటు చేసుకుని ఆదివారము పూర్తిగా కార్యక్రమానికి హాజరౌతామా? లేక ఆ కార్యక్రమాన్ని పూర్తిగా విడిచిపెట్టేలా వెళతామా? మనం ఒక్కొక్కసారి ప్రయాణంలో క్రిస్టడెల్ఫియన్స్ వారు దారిలో ఉంటే వాళ్ళని దర్శించడానికి ఆగేప్రయాణం ఏర్పాటు చేసుకుంటామా? లేక సమయం లేదు అని మనల్ని మనం సమర్థించుకుంటామా?

మన విరామ సమయాన్ని గడిపే విధానాన్ని బట్టి దేవునికి మనల్ని మనం బయలుపరచుకొంటుంటాము. నిజమైన వేటగాడుగాని, జాలరిగాని వేటాడుటకు గాని, చేపలుపట్టుటకుగాని రాత్రంతయు వేచిచూడడు.

ఇట్టి పరిస్థితిలో ప్రభువునెరుగని వారు తమ కాలమును, ధనమును, శక్తిని తమ యిష్టాలకు ఉపయో గించుచుండగా మనం మన సమయాన్ని, ధనాన్ని, శక్తిని దేవునికొరకు వాడడానికి ఇష్టపడుతున్నామా?

ది యునైటెడ్ ప్రెస్బిటేరియను చర్చివారు కొందరు ఎందుకు చర్చికి రాకుండా గడుపుతున్నారు? అనే అంశంపై సర్వేచేయగా దీనికి కారణాలు చాలా వినదగినవిగా కన్పించాయి.

చాలా మంది చర్చి వెళ్ళవలసినంత అవసరము లేదని భావిస్తున్నారు. కొంతమంది నాసికులు మేము చర్చికి వెళ్ళకపోయినా మేము ంచిగా ఉంటే చాలు; దేవునికి దగ్గరగా ఉన్నట్లేయని తలంచుచున్నారు. చాలా మంది తమతమ స్వనీతినిబట్టి దేవునికి బద్దులమేయని తలంచుచున్నారు. వీరు ఒక సంఘమంటూ లేనివారని చెప్పవచ్చును. కొందరు చర్చికి వెళ్ళువారినిగూర్చి పరలోకము తమకు నరకము తమ పొరుగువారికి చెందుననెడి స్వభావము గలిగియుందురు. మరికొంతమంది చర్చిలో ఎప్పడూ ప్రతిదానికి ఇచ్చుట ఇచ్చు ఇచ్చుట..... ఇదే ప్రార్థనయని తాము చర్చికి రాని కారణము వివరింతురు.

మనమెందుకు చర్చికి వెళ్తున్నామనేడిది ఆలోచించుట మన కర్తవ్యమైయున్నది. ఒక మెమోరియలు సర్వీసు గాని, ఒక బైబిలు క్లాసుగాని హాజరగుటలో మనమేమి పొందుచున్నామో ఆలోచించుకొందుము. మనలను మనము పరిశీలించుకొనిన యెడల చర్చికి వెళ్ళకపోవుటకు మనమేమి కారణము చెప్పగలము? మనకు మనమేమి చెప్పి సమర్థించుకొందుము? మనముండవలసిన చోటులో ఉండకపోవుటకు కారణమేమిటో ఆలోచించుకొనవలెను.

మనము క్రిస్టడెల్ఫియను వేడుకకు హాజరు కావలసియుండగా మనము వెళ్ళవలసిన అవసరము లేదని తలంచుట భావ్యము కాదు. ఎచ్చట ఇద్దరు ముగ్గరు ఆయన నామమున కూడియుందురో అచ్చట తానుందునని వాక్యము వివరించుచుండగా సతో కార్యక్రమములలో మనము హాజరు కావలసిన అవసరము లేదని మనము తలంచరారు. మనమెక్కడనున్నను, ఏ సమయమందైనను దేవునికి సమీపముగానున్నామని తలంచవచ్చును గాని ఒక మీటింగుకు హాజరు కాకుండ అదే సమయములో యింటివద్దనుండి దేవుని ధ్యానించుట చాలని తలంచరాదు. ఎందుకనగా ఈ పద్ధతిలో దేవుని దూరమగుట జరుగును గాని దగ్గరగుట జరుగదు, ఏలయనగా ప్రార్థన యందును కూడిక యందును నిర్లక్ష్యముచేయకూడదని మనము ఆజ్ఞాపించబడియున్నాము.

మనము ఎట్టి పరిస్థితిలోను మీటింగుకు హాజరు కాకుండుటకు వీలులేదు. ఎట్లనగా నీకంటే పరిశుద్ధుల మేయను మన సర్వము మనలో ఉండకూడదు. అయినను ఈ కారణముచేత మనము దేవునికి దూరమగుట భావ్యముకాదు. ఆయన శిష్యులే ఆయన పద్ధతులను నూటికి నూరు సార్లు ఆచరించలేకపోగా మనమెంత? ఆయన పండ్రెండు మంది శిష్యులుకూడ మచ్చలేని వారు కారు. మనము చేయు తప్పపనులకు ఇతరుల అభిప్రాయములను కారణముగా చూపించుట మన రక్షణకెంత అపాయము కలుగజేయుచున్నది. ఇది ఎంతో అవివేకమైన పని. మనముకూడ ఒకవేళ మీకంటే పరిశుద్ధులమేయను అభిప్రాయముతో నున్నయెడల దానిని తీసివేయవలెను. ఇట్టి సందర్భములో యేసు పరిసయ్యులకు తగిన సమాధానము ఎలా చెప్పారో జ్ఞాపకముచేసికొనుడి. ఆయన పరిసయ్యుల నీతిని ఆయన సహించడు.

మనము స్వనీతి ఎలాంటిదంటే రెండు ★ రెండు = 5 అన్నట్లుగానుండును. స్వనీతి యిలాగేనుండును. సొలొమోను దీనినిగూర్చి యిలా చెప్పియుండెను. ఒక మనుష్యుడు తాను నడుచుచున్న మార్గము సరియైనది తలంచునుగాని తుదకు అది మరణమునకు దారితీయును. దేవుని ఆరాధించుటకు ఒక్కటే మార్గము అని ఆయన చెప్పినది చేయుటయే.

మనము విస్వాసుల యింటివారమైన యెడల డబ్బుదాచుకొనుటకు మీటింగులు మానుట మంచిదికాదు. ఏలయనగా మనమందరము ప్రభువు బిడ్డలముగానున్నాము. యోబు చెప్పినట్లుగా - ప్రభువే యిచ్చెను, ప్రభువే తీసికొనెను. ప్రభువు స్తుతించబడునుగాక! పౌలు చెప్పినదేమనగా సంతోషముతో నిచ్చెడు వారిని దేవుడెంతో ప్రేమించును. ప్రభువు పనికొరకు అది మన భాధ్యతయని కాకుండ సంతోషముతో ఆయన పనికొరకిచ్చుట మనకెంతో

ధన్యత, దేవుని పనికి ఖర్చుజరుగుచుండగా ఈ లోకపు ఆశలకొరకు మనము ఖర్చు పెట్టుట భావ్యముకాదు. ఈ ఖర్చుమనము చిమ్మెట కొట్టివేయబోవుటగాని, తుప్పపట్టు చోటగాని వేయుట లేదు. దొంగలు దొంగలిడు చోట పెట్టుట లేదు.

మీటింగుకు హాజరు కాకుండుటకు మనమేమి వంక చెప్పగలము? మనము అలసిపోయినందువలన మీటింగుకు హాజరు కాలేమని తలంతుముగాని, క్రీస్తు, పౌలు యింక అనేకులు నీతివిషయమై ఎన్ని శ్రమలు ఓర్చుకున్నారు? మనలను మనము సంతోషపరచుకొనుట ప్రాముఖ్యముకాదు. ఆయన శిష్యులు తమను చేర్చుకొనిన వార్త తొందరపెట్టు వరకు ఆహారమునుకూడ పట్టించుకొనలేదు. దీని విషయమై యేసు మీకు తెలియని ఆహారము నాకున్నది అని చెప్పియుండెను. ఆయన శిష్యులు ఇది గ్రహించలేకపోయినప్పుడు దేవుని పనులు పూర్తిచేసి ఆయన చిత్తము నెరవేర్చుటయే నా ఆహారము అని చెపిపయుండెను. మనముకూడ ఆయన వాక్యము పండించి ప్రచారము చేయుటయే మన ఆహారమైయుండవలెను. ఎవరుకూడ మన పెదవులతో బోధించునది వినరుగాని మన నిస్సారమైన కుంటి సాకులు గ్రహించుచుందురు.

దయ - 52 Kindness

కొద్ది మంది ఒక్కొక్కరి విషయములో తాము చూపిన దయ ఎక్కువేమోనని ఒక్కొక్కసారి బాధపడుతారు గాని, ప్రతి యొక్కరు తాము తొందరలో కఠినముగా మాట్లాడిన మాటలకు తప్పక పశ్చాత్తాపపడుతుంటారు.

చాలాసార్లు మనము యితరులను అన్నమాటలను బట్టి కాదు గాని, ఆ మాటలు అన్న విధానమునుబట్టి మనము దయతో మాట్లాడామా? లేక కఠినముగా మాట్లాడామా? అనునది తెలుపుతుంది.

దయగల మాటలు హృదయకవాటాలను దూసుకువచ్చే తియ్యని స్వరాలుకాగా, దేవునియెడల, మనుష్యుల యెడల మనము చూపవలసిన దయనుగూర్చి చెప్పనవసరములేదు.

చాలా సార్లు మనమత్యుతమ ప్రేమ చూపవలసిన వారిని చాలకొద్దిగా ప్రేమించుచుందుము. ఉదయాన్నే మనము ఒకరినొకరము ప్రేమతో సత్కరించుకుంటున్నామా? లేక ఇతరుల మీద ఆ పేపరెక్కడ? బ్రేక్‌ఫాస్టు (ఉదయపు టిఫిను) రెడీకాలేదా? అంటూ గర్జిస్తుంటామా?

దయ అనునది మంచి వ్యాదివలె భయంకరమైన అంటువ్యాది. దయ వర్షమును కురిపించును. దయ అనునది చెప్పకొనుటకు పనికివచ్చు మాటలు కాదు, గాని అవి క్రియారూపము ధరించవలెను, మరియు అది దేవుని సూటియైన ఆజ్ఞయైయున్నది. పౌలు ఈ విధముగా చెప్పచున్నాడు - “మీరు ఒకరియెడల ఒకరు దయ గలిగియుండుడి” దేవుడు, క్రీస్తునుబట్టి మనలను క్షమించిన రితిగా మనముకూడ ఇతరులకు దయచూపుచు, మృదువైన స్వభావము కలిగి ఇతరులను క్షమించవలెను.

మానవులందరు అలవాటును తప్పక అవసరం తీసికొని నడుస్తుంటాము. వ్యక్తిగత సమస్యలను బట్టిగాను, పునస్థిమితము లేకగాని దయ చూపించుట మనము మరచిపోవుచుందుము. మనకు మనము దయగలవారమని, మంచి వారమని చెప్పకొనుచుందుము గాని మన ప్రవర్తనను ఎదుటివారు గమనిస్తారు. గనుక దీనిని బట్టి మనమెక్కడనున్నను తప్పక దయ చూపించుచు, యాదార్థత హృదయము కలిగి ఒకరినొకరు క్షమించుచు, ఒకరినొకరు ప్రేమించుచు నుండవలెను. ఆశ్చర్యకరముగా మనము దయచూపించిన యెడల ఎదుటివారు మన యెడల మరింత దయగలిగియుందురు.

మనందరికీ సమస్యలు, బాధలు, వేధనలున్నవిగాని ఒక్క దయగల మాట మనకెంత ప్రియముగా నుండునో మనమూహించవలెను. నిరాశా అంచులలో తులక్రిందులు కాబోవుచున్న వారికి ఇట్టి దయగల మాటలు ఎంతో ఆదరణ నిచ్చును. ఇట్టి ప్రేమ, దయ మన జీవితాలలో నిండుకొనిన యెడల అది మన ప్రవర్తనను సరాళముచేసి పరిపక్వత కలిగించును. ఇది మనలో క్రీస్తును ప్రతిభింబించును, క్రీస్తు - మానవులందరు మంచివారు, చెడ్డ వారుకూడ దేవుని బిడ్డలే గనుక మనము ప్రతియొక్కరిని ప్రేమించవలసియున్నదని చెప్పియుండెను. ఎట్లనగా దేవుడు మంచి వారిని, చెడ్డవారినికూడ ప్రేమించుచున్నాడు.

గనుక మనము కృతజ్ఞత లేనివారిని కూడ ప్రేమింతుము గాక! మన క్రైస్తవ్యమును మన నిత్యజీవనములో ప్రతిభింబింపజేయవలెను. లేనియెడల మనము కపటముగలవారమగుదుము.

అందువలన మనము దేవుడు చెప్పిన విధముగా పరిశుద్ధులముగాను, ప్రేమగల వారముగాను, కృపచూపు వారముగాను, దయచూపువారముగాను, మానసికముగా తగ్గింపుగలవారముగాను, సాధువులుగాను, ఓర్పు గలవారముగాను, ఒకరినొకరు భరించువారముగాను, ఒకరినొకరు క్షమించువారముగాను, ఎవరైనను మనతో పోట్లాడినయెడల క్రీస్తు క్షమించిన రీతిగా మీరును క్షమించుడి. వీటన్నిటిని మించితే ప్రేమను ధరించుకొని యుందుము. ఇదే పవిత్రతకు బంధమైయున్నది.

సర్వ సృష్టికర్త మన న్యాయాధిపతిగా వచ్చునప్పడు మనము కఠినులమని ఏమాత్రము తలంచకుండ యుండునట్లు చూచుకొనవలెను.

## మన శత్రువు - Our Enemy 53

ఒకప్పుడు నెపోలియను యిలా అన్నాడు - నేను తప్ప మరెవ్వరూ నాకింత హాని చెయ్యలేదు. దీనినే విశాల హృదయంతో ఆలోచిస్తే మనమంతా మన విషయములో మనకు మనమే శత్రువులమని ఒప్పకోవలసిందే.

మనకు మనమే భయంకర శత్రువులము, ఈ విషయం గూర్చి మనము పెద్దగా ఆలోచించముగాని ఏ విషయంలోనైన ఏ పనిలోనైనా మనం ఎదుటివారిని నిందిస్తూ ఉంటాము ఎప్పడైతే చెయ్యవలసినది చేయకున్నను, చేయరానిది చేసిననూ ఇది మానవ నైజం, అయితే మనం తప్పచేసిన్నప్పడు తప్పక మన మనసులో ఒప్పకుంటాము. అంతా మనవల్లే జరిగిందని.

పౌలు ఈ విషయాన్ని గ్రహించడానికి అతనిలో ఆత్మగౌరవాని జయించాడు. మన సమస్యలను బాధలను దాచిపెట్టడానికి ప్రయత్నిస్తాము. ఎందుకంటే వాటిని జయించే పరిస్థి మనలో లేదు గనుక మనమెప్పడైతే మన తప్పలను ఒప్పకుంటామో అప్పడే సహాయము పొందుతాము. ఇచ్చట పౌలుచేసినదదే. అతన్ని ప్రశ్నవేసుకున్నాడు - మరణ మందే ఈ శరీరంనుండి నన్నెవరు రక్షిస్తారు?

అయితే నిజమేమిటంటే పౌలు మాత్రమే కాదు. మనమందరము చెడ్డవారమై రక్షణ పొందుటకు ఆసక్తులమైయున్నాము. రక్షణ మనుష్యులలో అసాధ్యముగాని దేవునితో సాధ్యముగనుక పౌలు తన పాపమంతయు తండ్రియొద్ద ఒప్పకొని తన రక్షణ భారము ఆయనపై పెట్టియున్నాడు. ఎందుకంటే ఆయనే ఆధారణ కర్తయని, అన్ని పాపములనుండి ఆయనే విమోచించునని అతనికి తెలియును. పౌలు దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకొనుచు యిలా అన్నాడు - నేను మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకొనుచున్నాను. మనమెప్పడైతే మానవ హస్తమును ఆధారముచేసికొనుట విడిచిపెడుతామో అప్పడే ఈ లోకపు విషయాలన్నింటిలో ముందు వరుసలో ఉంటాము.

అయితే యిది సామాన్య విషయముకాదు మనము ఒక యుగములో ఒక దేశములో నివసిస్తూ శారీరక శక్తిని తృణీకరించలేము. దేవుడే మానవ వేధస్సును అనుగ్రహించెను. మరియు మానవుడు తన వేధస్సుకీ ప్రత్యేక స్థానమిచ్చెను. ఈ అల్పుడైన మానవుడు తన వేధస్సుకీ ప్రత్యేక స్థానమిచ్చెను. ఈ అల్పుడైన మానవుడు దేవున్ని నిర్లక్ష్యముచేసి ఆయన ఉనికినే సవాలుచేస్తున్నాడు. ఈ క్రియను బట్టియే మానవుడు నెపోలియన్ను చెప్పిన సత్యాన్ని ఋజువుచేస్తున్నాడు. మానవుడు తనకు తానే శత్రువు అగుటనుబట్టి అతడు తన చరుతునుబట్టి మానవాళినే ఈ భూమిపైనుండి సమూలధ్వంసము చెయ్యాలని తలంచుచున్నాడు.

ఈ యుగాన్ని మనమేమీ చేయలేముగాని వినుశక శక్తులనుండి మనలను మనము జాగ్రత్తచేసికొనుటయే ఉత్తమ మార్గము. ప్రతియొక్కరు తలలు బాదుకుంటున్నారని మనముకూడా మన తలలు త్యాగించనవసరము లేదు.

మనకు మనము నేర్చుకొననియెడల మనమెంత చెడ్డవారము? లవోదికయ సంఘానికి క్రీస్తు చెప్పిన మాటలు మనుకూడ అనుసరించవచ్చును. నేను గొప్పదానననియు, అనేక సరుకులున్నవనియు, దిగంబరివనియు, కోవిలో కాల్చి నీవు గొప్పదానివిగాను, తెల్లని అవిశేషముగా, దుస్తులు ధరించిన దానిగాను, నీ దిగంబరత్వమును కనిపించకుండ నీ కండలను మూసి నీ కండ్లుచూచునట్లుగా చేతును.

మనము తెలిసికొనకపోవుట ప్రమాదము. తమ్మును తాము ధనవంతులుగా ఎంచువారు దేవుని సహాయము కోరుటలేదు. తమకున్న వాటితోనే సరిపెట్టుకొనుచున్నారు. వారు తమకు లేమిలేదని తలంతురుగాని వాస్తవముగా వారు ఎంతో అల్పులును, వారికి ఎన్నో అవసరములున్నవనియు ఎరుగరు.

నిప్పలో కాల్చిన బంగారము ఒక్కచోటనే లభించును, దేవుడు మాత్రమే తన మాటద్వారా మనకండ్లకు అంజనమువేసి మనకు దృష్టినిచ్చును, గనుక తీర్పుదినమున క్రీస్తుయొక్క సింహాసనము ఎదుట మనము నిలిచినప్పడు మనము చేయవలసినవి చేయకుండా, చేయరానివి చేసినందుకు నిందించడానికి ఎవ్వరూ ఉండరు. తప్పచేసినది నేను తప్ప మరెవ్వరూ కాదు దేవుడు తప్ప మరెవ్వరూ మనకు పుటము వేసిన బంగారము తెల్లని దుస్తులను యివ్వరు.

Communication with God 54

దేవునితో సంబధము

బహుదూరములోనున్న ఒక్క ఆత్మీయునితో మాట్లాడడం మనకెంతో ఆనందాన్నిస్తుంది. చాలకాలం క్రితం చూసిన ఒక టెలిఫోన్‌కాలుద్వారా వాళ్ళను ఎంతో దగ్గరగా చూసినట్లు అనిపిస్తుంది. ఒకసారియైన కావలసిన వ్యక్తితో మాట్లాడడం మనకెంతో హాయినిస్తుంది. ఆ పిలిచిన మనిషియెడల మనకున్న ప్రాముఖ్యతను బట్టి ఆ పొందే ఆనందాన్ని లెక్కించవచ్చును. దగ్గరలోనేవుండి సరదాగా వచ్చే టెలిఫోను కాలు మనం సరదాగానే తీసుకుంటాము గాని దూరంగా ఉండి ఎంతో కాలంతర్వాత ఒక ఆత్మీయుడు చేసే టెలిపోను కాలు ఎంతో ముఖ్యంగా జాగ్రత్తగా తీసుకుంటాం. చెప్పాలంటే నోరు కూడా వణకుతుంది.

మనలో చాలా తక్కువ మందికి గొప్ప గొప్ప వాళ్ళతో మాట్లాడే అవకాశం కలుగుతుంది. అలాంటి సందర్భం ఏర్పడినప్పుడు అవతలి వ్యక్తి ఎంతో ప్రముఖ వ్యక్తిగా మనం తెలిసికోగానే మనం పరిసరాలనే మర్చిపోతుంటాము. అంత గొప్ప స్నేహితునితో మాట్లాడేటప్పుడు మనమేమి వింటున్నామో ఏమి మాట్లాడుతున్నామో అతి జాగ్రత్తగా వింటుంటాము.

మనం దేవుని విషయం ఆలోచించినట్లయితే దేవుడు ఎంత ప్రముఖ వ్యక్తి అని ఆలోచించి మాట్లాడాలి. ఎందుకంటే ఆయన కన్ను ఎల్లప్పుడు నీతిమంతులవైపు చూస్తుంటాయి. ఆయన చెవులు వారి ప్రార్థనవైపు వింటూ ఉంటాయి.

నిజంగా మనం ప్రార్థన చేసేటప్పుడు ఆయనతో మాట్లాడుతుంటాము, ఒక ప్రముఖ వ్యక్తితోనే మనమెంతో మర్యాదగా, జాగ్రత్తగా మాట్లాడేటప్పుడు దేవునితో మాట్లాడేటప్పుడు మరెంత జాగ్రత్తగా ఉండాలి? మన సర్వసృష్టికర్తతో ఏలా మాట్లాడాలి! ఆలోచించండి. ఈ విషయం సలొమోను యిలా చెప్పుతున్నాడు – నీ నోటి మాటలో పాపముచేయకుము. నీ హృదయముతో తొందరపడి దేవుని యెదుట అధికముగా మాటలాడకుము – ఏలయనగా దేవుడు ఆకాశమందున్నాడు. నీవు భూమి మీదనున్నావు గనుక నీ మాటలు కొద్దిగానుండవలెను.

ప్రార్థన ఎంతో విచిత్రమైనది! ఆయన ఆకాశమందున్నప్పటికి మనము భూమి మీదనున్నప్పటికి మన ప్రార్థన వినాలని ఆయన నిరీక్షిస్తున్నాడు. మీరు నన్ను పిలువుడి, మీరు నాకు మొరపెట్టుడి, నేను మీకు ఉత్తరమిచ్చెదను అని ఆయన చెప్పియున్నాడు. మీరు నన్ను వెదకుడి, మీ హృదయపూర్వకముగా నన్ను వెదకినచో నన్ను కనుగొందురు.

ప్రార్థన ద్వారా రాత్రిగాని పగలుగాని తప్పక మనము విశ్వసించినచో ఆయనతో మాట్లాడగలము. ఆయన వింటాడని మనము విశ్వసించినచో ఆయన తప్పక మాట్లాడును. అయితే ఇది తోటి మనిషిని పిలిచిన రీతిలో కాదు. మనుష్యులతో ఒక సమావేశముగా గాని మరొకరితోగాని కొనిన ప్రత్యేక విషయములు మాట్లడగలము. కాని మన పరలోకపు తండ్రి మనము పెట్టు మొరకు ఆయన ఎల్లప్పుడు చెవినిచ్చును. మన ప్రార్థన అంగీకారయోగ్యమైనయెడల ఆయన ఎన్నడు నిర్లక్ష్యముచేయడు.

మనమాయనకు చేయు ప్రార్థన స్వచ్ఛముగా మన జీవన భాగముగానుండవలెను. మనమాయనకు సమీపముగా నుండవలెనని కోరుకున్నచో ఆయన మనకు సమీపముగా నుండును. యాకోబు చెప్పినట్లుగా మన ప్రార్థన అంగీకారయోగ్యముగానుండవలెను. లేనియెడల అవి అంగీకరించబడవు.

కష్టములోన్ను బిడ్డ తన తండ్రికొరకు ఎంతో ఆశపడికేకలు వేయును. తండ్రి రాగానే ఎంతో సంతృప్తిచెందును.

కొన్నిసార్లు తల్లిదండ్రులు సహాయము చేయగలరు. ఒక్కొక్కసారి చేయ్యలేరు. కాని మన తండ్రిని మనము సమీపించిన యెడల ఆయన అన్ని విధముల సహాయము చేయనొల్లకుండునట్లు ఆయన హస్తము కురచకాలేదు. విననొల్లకుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. (యెషయా 59:1)

## సలహాలు యిచ్చిపుచ్చుకొనుట On giving & Taking advice 56

మా టేబులు మీది గ్లాసు క్రింద ఈ వాక్యం ఉంచి మేము మీ సమస్యలు తీర్చలేకపోవచ్చుగాని, తీరేమార్గం చెప్పగలము; మీకు సంతోషంగా సలహాలివ్వగలము.

చూడగానే ఈ వాక్యం పిచ్చిగా అర్థం పర్థం లేనట్టుగా అనిపిస్తుందిగాని ఆలోచిస్తే అంత తక్కువకరంగా మాత్రం లేదు. చాలా సార్లు చాలా మంది మనకెంతో సహాయంచెయ్యాలనే మనస్సున్నవాళ్ళు సలహాలనే ప్రక్కకు పెడుతుంటాము. జ్ఞానవంతుల సలహాలు వినడంలో మనకు తగిన జ్ఞానం ఉండాలి. విన్నప్పడే మనం జ్ఞానవంతులుగా నిర్ణయించబడుదుము. యేసు క్రీస్తే మనకాలాగు చెప్పియున్నాడు - "శాస్త్రులు, పరిసయ్యులు చెప్పదురుగాని వారు చేయరు. గనుక వారు చెప్పినది చేయుడి గాని వారు చేసినది చెయ్యకుడి."

మనకు సలహాలు చెప్పినవాడు చెడ్డవాడైనంత మాత్రమున అతని మాటలు వినకూడదని తలంచనక్కరలేదు. కొన్ని సార్లు లభించును. అయినను మనము క్రీస్తు ఆజ్ఞలే పాటించవలెను. కొన్నిసార్లు తన స్వకీయకారణములవలన పాటించలేని వ్యక్తులనుండి మంచి సలహాలు లభించవచ్చును. ఈ సందర్భములో ఒక పరుగుపందెము నేర్పు వ్యక్తి సలహాలు గుర్తు వచ్చును. అదేమనగా అతడు మనం ఎలా మొదలుపెట్టాలి, ఇలాంటి సూచనలన్నీ చెప్పగలిగెను అతడు మనకంటే ఎక్కువగా, వేగంగా పరుగెత్తలేకపోవచ్చును - అంతమాత్రాన అతడు చెప్పినవన్నీ తప్పలని మనం పాటించకూడదని అనుకోకూడదు.

మన జీవితంలో కూడా ఒక్కొక్కసారి మంచి సలహాలను ప్రక్కకు తోస్తుంటాము. ఎందుకంటే మనమంతకంటే మంచి మార్గాలు పాటించామనే ఉద్దేశం మనకుండవచ్చును. పబ్లికు మీటింగుల్లో మనం మాట్లాడేటప్పడు జనం మనల్ని చూస్తారు గాని మనలను మనం చూసుకోము. అట్టి సందర్భంలో ఒక మంచి వ్యక్తి మనకు మంచి సలహాయిచ్చినప్పడు తప్పక అది మనం స్వీకరించాలి. ఇట్టి సలహాలు పాటించనిచో అది మన తెలివితక్కువతనాన్ని ప్రకటించుకోవడమే అవుతుంది.

ఈ విషయములో సొలొమోను ఈలాగు చెప్పియున్నాడు - "అపహాసకుని గద్దింపకుము. అతడు నిన్ను ద్వేషించునేమో. ఆ జ్ఞానిని సరిదిద్దుము. అతడు నిన్ను ప్రేమించును. జ్ఞానికి బోధించుము అతడు నేర్చుకొనుటలో అభివృద్ధిచెందును. " మనము యితరులనుండి అనేక విషయములు నేర్చుకొనవచ్చును. మనలను ఎవరైనను విమర్శించినప్పడు మనము దానిని స్వీకరించు విధానమును బట్టి మనమెట్టివారమో ప్రదర్శింతుము. మనము జ్ఞానవంతులమైనయెడల మన శత్రు వు మనలను కఠినముగా విమర్శించినప్పడు మరింతగా మనము దానికి స్పందించవలెను. ఎట్లనగా కఠినమైన విమర్శలో ఆవగింజంత నిజమైనను దాగియుండును.

ఈ నాణెమునకు మరియొక ప్రక్క ఉండును. ఒకవైపు సలహానిచ్చు భాగము. ఒకవైపు మన సమస్యలలో మనము మునిగియున్నను తోటివారికి అవసరమైనప్పడు వారికి తగిన సలహాలతో సహాయముచేయవలెను. తోటివారికి మనము సహాయము చేయుటకు మన సమస్యలు తీరు వరకు వేచియున్నచో అసలు మనము మొదలేపెట్టలేము.

మనలను మనము ప్రేమించునట్లుగా యితరులను ప్రేమించినయెడల మనము నిజముగా యితరులకు కూడ సహాయము చేయుదుము. ఇతరుల అవసరములను తీర్చుటలో మన లేమి లోపములు అడ్డురాకూడదు. మనము సహాయము చేయవలెను గాని ఏదో కాలక్షేపము చేయగూడదు. హృదయాంతరంగముల నెరిగిన దేవుడు మన చర్యలను గమనించును. ఇతరులకు సహాయము చేయుటలో మనము నిజాయితీగా వ్యవహరించవలెను. పాపము చేయని వారెవ్వరము లేము, గనుక మనము యితరుల విషయములో పూర్తిగా వారి సమస్యలను పరిష్కారము చేయలేనప్పటికీ వీలైనంత సహాయము చేయుటకు ప్రయత్నించవలెను. దీనికి మన వ్యక్తిగత సమస్యలను అడ్డుతేకూడదు.

మరియొక గ్యాలను నీరు 57

ఒకప్పుడు ఒక స్నేహితుడు ఈ క్రింది విషయమున్నకార్డును యిచ్చాడు "నీవు నయాగరా జలపాతములో పడు ఒక గాలను నీళ్ళవలే చరిత్రలోకెక్కుతావు" అని ఆ కార్డుమీద వ్రాసివుంది.

అయితే మనము లేని ప్రపంచముందని మనకు తెలియదు. ఎందుకంటే మనమున్నదే ప్రపంచం కాబట్టి, జీవితానికి కావలసిన ఆ ముఖ్యభాగములను విడిచి మన చిన్నవిషయాలతో చిన్న ప్రపంచాన్నేర్పరచుకొని జీవించడం కూడా సాధ్యమే.

మనం నయాగరాపై మరియొక గాలను నీళ్ళు ఏవీ కావు. ఇది వింటే ఒక జలపాతంలో మరియొక గాలను నీళ్ళు ఏ మాత్రం? ఇది వినడానికే హస్యాస్పదంగా వుంది. అలాగే వంద సంవత్సరాల క్రితం జీవించిన వాళ్ళు చరిత్ర పూటల్లో ఇలాగే అనిపిస్తారు.

ఈ క్రింద యివ్వబడిన వాటిల్లో మూడు మనం చెయ్యవచ్చు మొదటిది: మన జీవితం కూడ మరియొక గాలను నీళ్ళవలే గుర్తింపులేకయే ప్రపంచంలో పడికొట్టుకుపోవచ్చును. రెండవది: మనం ఒక ప్రత్యేక విషయంపై మన సమయాన్ని వెచ్చించి వీరెవరు? మేము ఫలానా వాళ్ళము అని చెప్పకునే విధంగా చరిత్రలో కెక్కువారిగా నుండవచ్చును. అయితే యిలా చేయాలంటే అంకిత భావంతో మనం సరియైన పని చెయ్యాలి. మనం ఒక ప్రత్యేకత సంతరించుకోవాలంటే వెళ్ళిన తర్వాత ఏమి చెయ్యాలో ఆలోచించుకోవాలి, దీనంతటికీ గమ్యం ప్రపంచంలో గొప్పపేరా? తప్పు, ప్రపంచంలో నేటి నాయకులు రేపు మరుగుపడిపోతారు. చరిత్రలో మనమొక గొప్పపనిచేశామంటె దానివల్ల మనకేమి లభిస్తుంది? ఒకవేళ ఎన్సైక్లోపిడియాలో కొన్నిలైన్లు లేక ఒక పేజీ వ్రాస్తారు, అయితే దానివలన మనకు వ్యక్తిగతంగా జరిగేదేమిటో ఈ విషయంలో దావీదు యిలా వ్యాఖ్యానించాడు- "మూర్ఖుడు మరణించి నట్లుగానే జ్ఞానికూడా మరణించును." మరి పశువులా మనిషికూడా మరణిస్తాడు. వీళ్ళంతా తాము సంపాదించింది యితరులకు వదిలివెళతారు, వారి మనోభావము లేవనగా తాము కట్టిన యిల్లు అలాగే తరతరాలకూ ఉంటుందని తమ పొలాలకు తమ పేర్లే పెడతారని తలంచుతారు. నిజమే మానవుడు తాను సంపాదించినది యావత్తూ విడిచి పెడతాడు. గాని అతను కూడ పశువువలెనే నశించిపోతాడు.

మూడవమార్గమేమనగా - ప్రపంచ పోకడలన్నింటినీ ప్రక్కన పెట్టి మన సర్వశక్తులను ఉపయోగించి మన పేరు జీవగ్రంథములోనుండునట్లు చూచుకొనుట అతి ప్రాముఖ్య అంశమైయున్నది. దీనికి కూడ శక్తి వంచన లేని అంకిత భావము కావలసియున్నది. దీనికి ఆధారముగా సరియైన వ్యక్తులను ఎన్నుకొనవలసియున్నది. (ఉదా:- యేసు, మోషే, దానియేలు, పేతురు, పౌలు మొదలగువారు) మరియు ఇది సరియైన ప్రదేశములో సరియైన సమయములో చేయవలసియున్నది (సండేస్కూలు, మీటింగులు, లెక్చర్లు, బైబిలు క్లాసులు) . మనము ప్రముఖమైన వారము కానక్కరలేదు మన పొరుగువారు మనలను మెచ్చుకోనక్కరలేదు. మన పేర్లు దేవుని జీవగ్రంథములో లిఖింపబడితే చాలు. మనమేమియు పట్టించుకోనక్కరలేదు. మనం చరిత్రకెక్కకపోయినా నిత్యజీవం కలిగి దేవుని రాజ్యములో ఎల్లప్పడు జీవిస్తాము. మరణించిన గతంలో ఉండేకంటే నిత్యజీవముగల భవిష్యత్తు మనకెంత మేలు. నయాగరా జలపాతంలో అధికంగా పడిన మరియొక గాలను నీళ్ళవంటి వరము గాక పవిత్రమైన జీవజలములో స్వచ్ఛమైన స్పటికం లాంటి జీవితం దేవుని సింహాసనం ఎదుట గొర్రెపిల్లతో పాటు సాగిపోవడం ఎంతో ధన్యత.

ఈ మూడూ చాలా వివరంగా యివ్వబడినవి. మొదటిది మూర్ఖునివలె మరణించాడు. రెండవది ప్రపంచ ప్రఖ్యాతి పొంది ఆ పిమ్మట మరణించుట. మూడవది నిత్యజీవములో క్రీస్తుతో నుండుట. ప్రతి రోజూ మనం ప్రార్థిస్తూ ఈ మూడింటిలో మనం దేనిని కోరుకుంటున్నాము ఆలోచించండి.

జూన్ - June (61)

జూన్ నెల పట్టభద్రులకు, వివాహాలకు అనుకూల సమయం. ఇందులోని వ్యక్తులకు నూతన జీవన విధానాలు సమకూర్చుతుంది. ఈ జీవిత సముద్రంలో పట్టభద్రులు పెండ్లి కుమార్తెలు, పెండ్లి కుమారుల కండ్లలో ఆశల మెరుపులు మెరుస్తుంటాయి. నూతన అనుభవాలకోసం ఎదురుచూస్తుంటారు.

పౌలు యిలా చెపుతున్నాడు- నీ యవ్వనాన్ని వ్యర్థపరచుకోవద్దు. కాని నీవు మాటలలోగాని, సంభాషణలోగాని, ప్రేమలోగాని ఆత్మలోగాని, నమ్మకములోగాని పవిత్రతలోగాని నమ్మకస్తులుగా నుండవలెను. యవ్వనస్తులు వారి వారి క్రియలలో ప్రావీణ్యత గలిగియుండియు చిన్నవారైనంత మాత్రమున తక్కువగా అంచన వేయవలసిన పనిలేదు, అట్లే చిన్నవారు తమ పెద్దలను గౌరవించవలెను. పౌలు తిమోతికి ఈలాగు వ్రాసియుండెను- పెద్ద వారిని విమర్శించవద్దు. అతనిని నీ తండ్రివలే గౌరవీచవలెను. ఇశ్రాయేలీయులకు దేవుడు ఈలాగు చెప్పియుండెను- తలనెరిసిన వృద్ధుని ముందు నీవు వేచినిలబడవలెను. వృద్ధుని ముఖమును గౌరవించవలెను. దేవునికి భయపడవలెను.

మార్కు తన తండ్రికి ఏమీ తెలియదని తలంచి యిల్లు విడిచి వెళ్ళిపోయి తిరిగి వచ్చేసరికి ఆయన ఎంతో అభివృద్ధిచెందడం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది. యవ్వనస్తులు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే తమ పెద్దల విషయములో ఎన్ని జూన్ నెలలు గతించిపోయాయో; ఎన్ని అనుభవాలు, ఎన్ని కష్టసుఖాలు అనుభవించారో ఎన్ని పాఠాలు నేర్చుకున్నారోనని ఇలాంటి పాఠాలు మనకు స్కూలులో నేర్చుకోడానికి ఎవ్వరూ చెప్పరు. జీవితం ప్రారంభించే వాళ్ళు జీవన సాగరాన్ని దాటిన వాళ్ళనుబట్టి అనేక విషయాలు నేర్చుకొనవచ్చును. వృద్ధుని ముఖము కూడ యవ్వనస్తుని బలాతిశయముద్వారా ప్రోత్సహించబడవచ్చును.

వృద్దులకు, యవ్వనస్తులకు మధ్య ఎట్టి వైవిధ్యము లేదు. ప్రతి వయసుకు కష్టసుఖాలుంటాయి. అన్ని వయసులకు వారు ఒకరికొకరు సహాయము చేసికొనవచ్చును. మనము దేవుని ప్రేమలోనున్నట్లైతే ఒకరినొకరు కించపరచుకోవలసిన పని లేదు.

ఈనాటి యవ్వనస్తులు వారి తల్లిదండ్రుల కాలములో లేని అనేక క్రొత్త పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అయినా మానవ స్వభావం మారడం లేదు. పౌలు తిమోతితో యవ్వన ఉద్రేకములను తరిమివేయమంటున్నాడు. ఎందుకంటే ఆధునికత ముసుగులో ఎన్నో అకృత్యాలు సర్వసాధారణమైపోయాయి. అంతేగాక పౌలు తిమోతిని యిలా హెచ్చరిస్తున్నాడు- కష్ట దినములు సమీపంలో ఉన్నాయని. ఈనాడు యవ్వనస్తులు మాత్రమేగాక అనేకులు దేవునికంటే అధికంగా తమ్మును తాము ప్రేమిస్తున్నారు. సరదాలను ప్రేమిస్తున్నారు. ఈనాడు అనేక రకాలైన సరదాలు ప్రపంచాన్ని నడిపిస్తున్నాయి. అసలు సరదా అనేదే పాపం కాదు గాని ఈ సరదాలే మానవుడ్ని పాపంలోనికి నడిపిస్తున్నాయి. మోషే దేవుని కొరకు శ్రమలు సహించడాన్ని కోరుకున్నాడుగాని పాపముతోకూడిన సుఖభోగాలను కోరుకోలేదు. మనము దేవునికంటే అధికంగా ఏ సరదాని ప్రేమించినా అది పాపమే అవుతుంది. నిజమైన ఆనందం మనకు దేవునిలోనే లభ్యమౌతుంది. ఈ విషయం దావీదు ఎలా చెప్పాడంటే- నీవు నాకు జీవమార్గాన్ని చూపిస్తావు. నీ సమక్షంలోనే నాకు ఆనందం లభిస్తుంది. నీ దక్షిణ హస్తంలో నిత్య సుఖశాంతులు లభిస్తాయి.

పౌలు, తిమోతి గురించి చెప్పినట్లుగా అతడు దేవుని గూర్చిన పనులలో, బైబిలు చదువుటలో, వివరించుటలో, ధ్యానించుటలోను ఆనందము పొందాడు. దీని వలన మనము నిత్య జీవము పొందుట మాత్రమేగాక మన మాట వినే వాళ్ళకుకూడ నిత్యజీవ మార్గము చూపించాలి.

మనం ఒకవేళ గ్రాడ్యుయేషన్ పూర్తిచేయవచ్చు నూతన జీవితం ప్రారంభించవచ్చు రిటైర్‌కాబోతుండవచ్చు మనమెవరైనా ఫర్వాలేదు, ఏ వయస్సైనా ఫర్వాలేదు. దీని సారాంశమేమిటంటే- దేవునియందు భయభక్తులు కలిగియుండవలసియున్నది. ఆయన ఆజ్ఞలు పాటించడం మన జీవిత లక్ష్యం కావాలి. మనము యిలా చేస్తే మన జీవితమంతా సుఖశాంతులు నెలకొంటాయి.

పాపమునకు  దూరముగానుండుట

Avoiding Sin 63

ఒకడు తన హృదయముపై నిప్పునుంచుకొనిన యెడల అతని దుస్తులు కాలకుండునా? ఒకడు నిప్పల పై నడచిన యెడల అతని కాళ్ళు కాలకుండునా?

కొన్నివేల సంవత్సరాల క్రితమే సొలోమోను పై ప్రశ్నలు అడిగియున్నడు. అంయినను మానవుడింకా తాను ఆ మంటలనుండి తప్పించుకొనగలననెడి ధైర్యముతో ఆ పాపమునకు మరీ మరీ సమీపించుచున్నాడు. తమ పూర్వీకులు ఆ మంటలలో కాలిపోయినను మనుష్యుడు పాపమును విడిచిపెట్టుటలేదు.

ఈ సందర్భముగా ఒక చిన్న సంఘటన చెప్పకొనవచ్చును. ఒక ధనవంతుడు తాను ఉద్యోగమిచ్చుటకు మోటరుబండి వారిని ఇంటర్వ్యూ చేయుచు నీవు పడిపోకుండ లోయకు ఎంత దగ్గరగా బండి నడుపగలవు? అని అడిగాడు. అందుకు వాళ్ళంతా తమ నైపుణ్యాన్ని రకరకాలుగా వ్యక్తపరిచారు. అందులో ఒక్కరు మాత్రం నిజాయితీగా తాను ఎట్టి పరిస్థితులలోను లోయ సమీపంలోకి వెళ్ళనని నిష్కర్షగా చెప్పాడు. అతనికే ఉద్యోగం యివ్వబడింది.

మనం కూడా జీవితంలో అనేక రకాలైన అగాధాలలో నడుస్తుంటాము. అయితే ఈ అగాధాలకు ఎంతో సమీపంగా నడుస్తుంటామో ఆలోచించండి? దేవుని రాజ్యమునకు మనము సమీపిస్తుండగా అనేక ఆకర్షణలు మనకు భ్రమలు కలిగిస్తుంటాయి. అయితే ఈ లోకరీతి మనమెట్టి పరిస్థితులలోను నడచుకొనకూడదు. మనము దేవునికి సమీపముగా నడచుచుండగా కాలక్రమేణపాపమంటే అసహ్యము గలిగి తుదకు దానిని పూర్తిగా విడిచిపెట్టుట జరుగును. ఒక దారినుండి మరియొక దారికి వెళ్ళుట సామాన్యము కాదు గాని ఒక్కటి మాత్రం గుర్తుంచుకొనవలెను. అదేమనగా అగాధమునకు సమీపముగా నడిచినంతకాలము మనము దేవుని సమీపించలేము.

అనేక ఆకర్షణలతో కూడిన పాపమార్గమునుండి ఎట్టి ఆకర్షణలు లేని దేవుని రాజ్యమును ఎట్లు సమీపించగలము? దీనికి జవాబు మన ఆలోచనా విధానము పై ఆధారపడియున్నది. మన  ఆలోచనలు సరిగా న్యాయముగానున్నచో మన క్రియల నిందారహితముగా నుండును. మన మనస్సులను స్వేచ్ఛగా నడిపించినచో తప్పక ఒకనాడు అగాధము అంచు కూలి మనము కూడ లోనికి పడిపోదుము.

మనము దేవునికెంత సమీపముగా నుందుమో అగాధమునకు అంత దూరముగా నుందుము. మనము దేవుని చిత్తమును విడిచి స్వయం నిర్ణయానుసారముగా నడిచినచో తప్పక ప్రమాదపు ఊబిలో దిగిపోవలసివచ్చును. రాజైన సొలొమోను జ్ఞానము, ఐశ్వర్యములచేత ఆశీర్వదింపబడినను తాను దేవునిపై ఆధారపడినంతకాలము అతని కార్యక్రమములన్నియు నిరాటంకముగా సాగినవి. అతడు అన్య స్త్రీలను వివాహమాడిన పిమ్మట, తాను కూడ వారివలెనే ప్రవర్తించుచు అగాధపు అంచులవరకు వెళ్ళిన పిమ్మట దేవుడతనికి ప్రత్యక్షమయ్యెను.

దేవుడు వ్యక్తిగతంగా ఎవరికీ ప్రత్యక్షముకాలేదు. అయితే ఆయన విశ్వాసులందరికి వారి వారి ప్రార్థనా ఫలితముగా ప్రతి విధముగా సౌకర్యములు కలుగుచున్నవి. ఈనాడు మనందరికీ దేవుని లేఖనములు, ప్రకటనలు, వాగ్దానములన్నియు అందుబాటులోనున్నవిగాని మన పూర్వీకులకు యిట్టి సౌకర్యములు లేకుండెను. అగాధమునుండి తప్పించుకొనుటకు కావలసిన సహాయము దేవుని నుండి మనకు లభించును గాని, అగాధమును కోరుకొను వారి జీవితములు మాత్రము సొలొమోను నిప్పను హృదయముపై నుంచుకొనిన రీతిగా మనము కూడ అగాధములో పడిపోవలసివచ్చును.

మనము ఈ లోక విషయములో కొట్టుమిట్టాడినయెడల దేవుని రాజ్యమును చేరుకొనలేము. మనకు దేవుని యెడలగల ప్రేమనుబట్టి చెడుతనమును అసహ్యించుకొనవలసియున్నది. పాపము ఎంత ఆకర్షణీయముగా నున్నను మనము దానికి వీపుచూపవలసియున్నది.

ఈ ప్రపంచములో మనమేదైన విషయమును బహుగా ప్రేమించామనుకొండి. ఈ విషయాన్నిప్రార్థనలో పెట్టాలి. దీనిని విడిచిపెట్టుటకు కావలసిన సహాయమునిమ్మని దేవుని వేడుకొనాలి. దేవుని కార్యములలో మిమ్ము‌ను మీరు సమర్పించుకోవాలి. త్వరలో ఆ ఆకర్షణ మిమ్మల్ని విడిచిపెడుతుంది. మనకు తెలియకుండనే అది మనల్ని విడిచిపెడుతుంది. దేవుని హస్తము మనకు సహాయం చేయడానికి ఎల్లప్పడు సిద్దంగా ఉంటుంది. ప్రయత్నంచేసిచూడండి.

## Flag or Rudder 65

పతాకమా పడవతెడ్డా?

ఆలివం వండెల హోమ్స్ యిలా చెప్పాడు - చాలా మంది కొండవీది ప్రసంగాన్ని జీవిత నావకు పతాకంగా భావిస్తారు. మరికొందరు యిదే ప్రసంగాన్ని నావ నడిపే తెడ్డులాగా భావిస్తారు.

యేసు చెప్పిన మాటలు నమ్మవలసిన జీవనసూత్రాలు మాత్రమే కాదు గాని, జీవనమును, జీవన విధానమునైయున్నవి. ఉన్నతోద్దేశములు గల ఒక పతాకము క్రింద నడచుట ఒక విధానమైయుండగా, ప్రసంగ సిద్దాంతాలు ఓడ నడిపే తెడ్డుగా మరియొక విధానములోనున్నవి. ఆలివంవెండెలహోమ్స్ ఇలా చెప్తున్నాడు. కొందరు విచిత్రముగా బైబిలు పై చెయ్యిపెట్టి దేవుని నామమున ప్రమాణము చేయుచున్నారు మరొకవైపు అదే బైబిలు నందు క్రీస్తు - మీరు ఒట్టు పెట్టుకొనవద్దు. మీ మాట అవునంటే అవును; కాదందే కాదు అని చెప్పియున్నాడు. ఇంతకంటే అధికముగా చెప్పినదంతయు దురాత్మను బట్టి మాత్రమే వచ్చును.  ఓడ తెడ్డుకు ఈ కొండమీది ప్రసంగము ఎంతో సన్నిహితముగానున్నది. ఇది పైకి పతాకమువలె లేక క్రిందినుండి జీవితమనే నావను నడిపించు తెడ్డుగానున్నది.

యేసు అన్నియు తాను తలంచినదే చెప్పియుండెను. అవన్నియు మనము పాటించవలెనని ఆయన కోరుచున్నాడు. ఆయన అన్నియు సూటిగా చెప్పియున్నాడు. మనమెందుకు వాటిని నర్లక్ష్యము చేయుచున్నాము? మరియు ఆయన - మనుష్యుల యెదుట మీరు దానమిచ్చుటకు ప్రయత్నము చేయకుడి, దాని ఫలితము అప్పడే మీరు పొందియున్నారు. ఆలాగే మనమెందుకు మన తలంపులమీద మన విరాళముల పట్టిక వ్రాసికొనవలెను? కొన్నికొన్ని హైస్కూల్స్, కాలేజీలు, అసుపత్రుల గోడలమీద దాతళ పేర్లు, వారి వారి విరాళములు ఎందుకు వ్రాయిస్తారు?

యేసు చెప్పిన దేమనగా - పాపములో పడక జాగ్రత్తపడుడి. కాని మనచుట్టు అనేకులు తమ తమ హక్కుల కొరకు పోరాడుచుందురు, అయితే మనము యేసు చెప్పినట్లుగా వినవలసియున్నది - ఎవడైనను నీ మీద న్యాయస్థానమునకు ఫిర్యాదు పెట్టుకొనిన నీ కోటను తీసివేసికొనిన యెడల వానికి నీ అంగీని కూడ యిచ్చివేయుము. ఈ మాటలు యేసు చెప్పియుండెను. గనుక మనము పాటించవలసియున్నది. కాని యేసు నీ కుడిచెంప మీద కొట్టిన వానికి నీ యెడమ చెంపకూడ త్రిప్పమని చెప్పియుండగా కోర్టులన్నింటిలో యిన్ని ఫైల్స్ ఎందుకుపడి యుంటున్నాయి? న్యాయశాస్త్రము ఈనాడు ఆత్మ రక్షణకొరకు హత్యచేయడం కూడ తప్పకాదని సమర్థిస్తుంది.

యేసు నీ శతృవును ప్రేమించుమని చెప్పినట్లుగా మనకు తెలిసినను ఆయన ఇవన్నియు మనలను పాటించుమని ఆదేశించినట్లుగా కొందరే విశ్వసించుచున్నారు. అందువలననే యేసు క్రీస్తు బోధనలు నిర్లక్ష్యముచేయుచున్నారు. ఇవన్నియు మనము చేయవలసిన వానికి వ్యతిరేకముగా చేయుచున్నామని తెలుపుచున్నవి. దీనికి జవాబు ఒక్కటే అదేమనగా వీటన్నింటిని మనము దాటివేయుచున్నాము. ఒక చిన్న దానముచేయగానే ప్రతియొక్కరూ గుర్తించాలని తలంచుచుంటాము. ఎవరైనను మనకు కీడు చేసిన యెడల మనము అంతకంత చేసి తీరాలనిచూస్తుంటాము. అయితే మనము మన స్వంత ఆలోచచొప్పన నడచుకోవాలా? లేక యేసు చెప్పిన ప్రకారం నడుచుకోవాలా అనే సందిగ్దంలో పడినపుడు చాలామంది స్వంత యిష్టప్రకారమే నడుచుకోవాలని తలంచుకుంటారు. మనమొక్కసారి యేసు కొండమీది ప్రసంగం వెనక్కి తిరిగిచూస్తే యిది మనకు కొండమీది పతాకంలా కాదు గాని నావ నడుపు తెడ్డుగా మనల్నీ నడిపించాలని కోరుకోవాలి.

అయితే మనచుట్టూ ఎంతమంది క్రీస్తు మాటలను ధిక్కరించి ప్రవర్తిస్తున్నారో ఆలోచించండి. అలాగే మన హృదయాంతరాలెలా ప్రవర్తిస్తున్నారో ఆలోచించుడి. ఆయన సూక్ష్మాదేశాలను మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగించుకొంటున్నామో చూడండి. అనేకులు వీటిని నిర్లక్ష్యంచేస్తున్నారని తలంచడానికి వీలు లేదు. నోవహు నాటి జలప్రళయములో అందరూ ఒకరినొకరు ఊపిరాడక మునిగిపోవుట చూశారు గాని దానివలన ప్రయోజనమేమి కనిపించలేదు. కష్టాలలో తోడుకావాలని కోరుకుంటాము గాని అందుకోసం కష్టాలే అవసరం కాదు.

నిజమైన శాంతి సమాదానాలు క్రీస్తు ఆజ్ఞలను మనసూర్తిగా పాటించడంలోనే లభిస్తాయి. మనం నిజంగా క్రీస్తును ప్రేమిస్తే మన శరీరాశలను తప్పక శిలవేస్తాము. శరీరాశలను సిలువవేయడం సామాన్యం కాదు గాని దీని వలన మనకు గొప్ప బహుమానం తండ్రినుండి లభిస్తుంది. గనుక మనకు బోధించడం మాత్రమే గాక తన మాదిరి జీవితాన్ని చూపిన క్రీస్తును పోలి మనము నడుచుకొనవలసియున్నది.

Witnesses

ఒక టీచరు తన విధ్యార్థులందరినీ వాళ్ల పెంపుడు జంతువును గూర్చి ఒక వ్యాసము వ్రాయమన్నారు. వాళ్లలో ఇద్దరు కవల పిల్లలిద్దరూ ఒకే వ్యాసం వాళ్ల పెంపుడు కుక్కపిల్లనుగూర్చి వ్రాశారు. టీచరు వాళ్లని ఎందుకు ఒకటే వ్రాశారని ప్రశ్నించారు అప్పుడు వాళ్ళు చెప్పారు - రెండూ ఒకే కుక్కపిల్లగురించని.

ఇద్దరు అంటే కవలపిల్లలైనా సరే కూడబలుక్కొంటే తప్ప ఒకే విషయం గురించి ఒకే విధంగా వ్రాయలేరు. దేవుడు మనలనందరినీ వేరువేరు ఆకారాలతో లక్షణాలతో స్వంతంత్ర జీవనానికి వీలుగా సృష్టించాడు. దేవుడు పౌలుకు చెప్పిన విధముగా మనకు కూడ చెప్పియున్నాడు- ఏమనగా మనందరము ఆయనకు మనుష్యులలో సాక్ష్యులమైయున్నాము.

ఒకే దుస్సంఘటన చూసిన ఏ యిద్దరు మనుష్యులు దానిని గురించి ఒకే విధముగా చెప్పలేరు. ఎలాగంటే చిన్నపిల్లలిద్దరు ఒకే కుక్క పిల్లను గూర్చి వ్రాసిన విధంగా ఉంటుంది. వారి వారి సాక్ష్యాలు ఏ బేధములున్నను నిజమైన సాక్ష్యములైనయెడల వాటిని సులభముగా గుర్తించవచ్చును. న్యాయవాది నేర్పుగలవాడైనయెడల దొంగ సాక్ష్యములను ప్రక్కకు తీసివేయగలడు. క్రీస్తు శ్రమలగూర్చిన వివాదములో ఆయనకు వ్యతిరేకంగా అనేకులు అబద్ద సాక్ష్యాలు సృష్టించారు గాని వారి అబద్ధ సాక్ష్యాలు అన్నీ కూడా నిరాకరించబడ్డాయి.

అయితే యిప్పుడు మనమందరము సాక్షులమైయున్నము. మన జీవితము శ్రమతోకూడినదై దిన దినము పరీక్షింపబడుచున్నది. మనము యిష్టపూర్వకంగా నిజసాక్షులమై యుండవచ్చును, లేదా ఆనాటి దేవుని వ్యతిరేకించిన అబద్ద సాక్షులముగా యుండవచ్చును. ఎట్లనగా యేసు చెప్పినరీతిగా మీలో అబద్ద బోధకులున్నారు. అబద్ద ప్రచారములు జోస్యములు చెప్పుదురు అను ప్రవచనము నెరవేరవలసియున్నది. పౌలు ఈవిధముగా హెచ్చరించుచున్నాడు - మీలో మీరే లేచి ఒకరినొకరు అక్రమముగా విపరీతమైన మాలు పలుకుచు దేవుని శిష్యులను ఆయనకు వ్యతిరేకముగా త్రిప్పుటకు ప్రయత్నించుచు వారిని తమవైపుకు త్రిప్పకొందురు.

అయితే మనమేలాటి సాక్షులము? ఒక సాక్షి నిజమైన వాడా కాదా అని చెప్పుటకు మనకు కొన్ని నిర్దిష్టమైన నిజాలు తెలియాలి. అప్పడే అతడు చప్పినది సరియైనదా కాదా అని నిర్ధారించవచ్చును. అనేకమంది అబద్ద ప్రవక్తలు లోకములో తిరుగులాడుచుండగా యోహాను ఆత్మలను పరిశీలించుమని మనలను ప్రోత్సహించుచున్నాడు. నిజమైన సాక్షులను, సాక్షములను గుర్చించుటకు కావలసిన విధానములను యోహాను మనకు బోధించి మనము సత్య సాక్షులమా లేక అబద్ద సాక్షులమా అనునది గ్రహించవలసియున్నది.

మనమెల్లప్పుడు అబద్ధ సాక్షులనుండి సత్య సాక్షులను గ్రహించుటకు నిజానిజవములను తప్పక జాగ్రత్తగా తెలిసికొనవలసియున్నది. అంతే కాక మన మనస్సులోనున్న నిరీక్షణనుగూర్చి తప్పక సత్య సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగానుండవలెను.

ఒక అమాయకుని సాక్ష్యము సాక్ష్యముకానే కాదు. మనమెక హటాత్సంఘటన గాని, ఒక నేరముగాని జరుగుచున్నప్పుడు ఆ సమయమంతా ఒకవేళ మనము నిద్రిస్తున్నయెడల అట్టి వారు సాక్ష్యమునకు పనికిరారు. దానివలన ఎట్టి ఉపయోగముండదు. అలాగే క్రీస్తు విషయమైన వాస్తవములలో ఆయన పుట్టుక, ఆయన జీవితము ఆయన త్యాగము, ఆయన పునరుత్థానము, ఆయన ఆజ్ఞలన్నింటిని గూర్చిన జ్ఞానము మనకు లేనియెడల మనము విశ్వాస సహిత సాక్షులము కాము.

ఓహో! నీవు క్రిస్టడెల్ఫియనువా? అయితే వారేమి నమ్ముతారు? అని ఎవరైనా మిమ్మల్ని ప్రశ్నిస్తే మీరేమి చెపుతారు? మనమేమి చెప్పలేక పోయినయెడల మనమెంతో సిగ్గుపడవలసివచ్చును. క్రీస్తుకు కూడ అవమానము కలిగింతుము గదా! మనము సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగానున్నామా? అందువలన ఎవరైనను నా నామమునుగూర్చి సిగ్గుపడినయెడల నేనును తండ్రి మహిమతో తిరిగివచ్చునప్పుడు అట్టి వానిని గూర్చి సిగ్గుపడుదునని క్రీస్తు సెలవిచ్చియుండెను.

ఏ ఇద్దరి సాక్ష్యములు ఒకే విధముగా నుండవుగాని క్రీస్తును గూర్చిన సత్యసాక్ష్యము మన హృదయములోనుండి వెల్లడించుటకు ప్రతియొక్కరు యిష్టముతో సిద్దపడియుండవలెను.

దేవుని విషయములో విశ్వాసమునుగూర్చి ఎట్టి సవరణలు లేవు. అజ్ఞానము కూడ క్షమార్హము కాదు. మనము ప్రతి రోజు చేయుచున్న క్రియలలోను చేయవలసియున్నక్రియలలోను, విశ్వాస విషయములోను, అవిశ్వాసములోను, ఒకరికి జవాబు చెప్పటలోను లేక అవమానము పొందుటలో సాక్ష్యము కలిగియున్నాము. అయితే ప్రపంచము నేల న్యాయాధిపతి తీర్పునకు వచునప్పుడు ఒక పెద ప్రశ్నవేయబోవుచునాడు; అదేమనగా మీరు ఎటువంటి సాక్షులు? ఈ ప్రశ్నకు మీ యొద్ద సమాధానము

# ఇదిగో నేనున్నాను, నన్ను పంపండి. 

## Here I am send me “”

“ఇదిగో నేనున్నాను, నన్ను పంపండి” దేవుడిలా అన్నాడు. మీరు వెళ్లి ఈ మనుష్యులకు చెప్పండి. మీరు నిజముగానే వింటారు గాని ఏమియు గ్రహింపరు.

యెషయా వెళ్లి, జనులకు బోధించాడు గాని దేవుడు ముందే చెప్పిన విధముగా వారు విన్నారు గాని గ్రహించలేకపోయిరి, చూశారుగాని గమనించుకొనలేకపోయిరి.

మనకు కూడ యెషయా వలెనే చెవులున్నవిగాని కొందరే దేవుని వాక్యమును విననట్టివారును, కన్నులుండియు ఆయన మహిమను కనుగొనలేనివారునైయున్న పరిస్థితులలోనున్నాము. ఆయన హెచ్చరికలను గాని, కాలజ్ఞానమును గాని గ్రహింప కుండిరి. వాస్తవముగా కొందరు మాత్రమే చూచి, విని నేనున్నాను, నన్ను పంపండి  అన్నంత మాత్రమున మన బాధ్యత పూర్తి కా లేదు. దేవుడింకా మనలను పిలుచుచూనేయున్నాడు. ఆయన నామమున అక్కడ ఒకరిని ఇక్కడ ఒకరిని ఆయన పిలుచుచున్నా డు, పని వారు చాల తక్కువగానున్నారు, దేవుని కొరకు పనివారిని ఎన్నుకొనుటకిది  సమయము కాదు. పని ఎంతో యున్నది; కోత విస్తారముగా నున్నది. అంత విస్తారమైన పని యుండగా మనము విశ్రాంతి తీసికొనుచున్న యెడల దేవునికి ఏమి సమా ధానము చెప్పగలము? యేసు మనకు చెప్పిన ఉపమానమైన -  ఒక యజమాని కొంత పొలముకొని...,

నేను ఐదు ఎద్దులను కొనియున్నాను, మరియొకడు నేను ఒక స్త్రీని వివాహము చేసికొనియుంటిని అందువలన నేను రాలే ను అని చెప్పిన రీతిగా నీవుచెప్పచున్నావా? నేడు అనేకులు చెప్పచున్న సాకులవలనే పైన యివ్వబడినవన్నియు పోలియున్నవి. ఒక భూమి అనగా సామాన్యముగా ఒక యింటి స్థలము కావచ్చులేదా అడవిలో ఒక  భాగము కావచ్చును. లేదా యెడారిలో ఒ క ప్రాంతము కావచ్చును, లేదా ఒకతోట కావచ్చును. ఏమైనను మనమెల్లప్పడు ఏచ్చట కావలియుండవలసిన పని లేదు. ఒక్క శనివారము మాత్రమే అచ్చట ఉండవసివచ్చును.  ఎద్దులు మనకు దేవుని కార్యములకొరకు ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు ఆయన బిడ్డలను తీసికొని వెళ్ళు ప్రయాణ సాధనములుగా ఉపయోగపడుటకంటే ఈ లోక విషయముల కొరకు మనలను తీసికొని వెళ్ళుటకు ఎక్కువగా ఉపయోగపడుచున్నవి. భార్యలు క్రీస్తుకాలములోను, ఈ కాలములోను ఒకే విధముగా దేవుని పనినుండి తప్పించుకొనుటకు అనేక రూఢీయైన వంకలు చెప్పచున్నారు.

మనము సత్య వాక్యమును బోధించుటలోను, మన నిరీక్షణను జనులకు ప్రకటించుటలోను మోషే మాదిరిగా దేవునితో నేను నోటి మాంద్యముగలవాడనే అన్నట్లు తప్పించుకొనుటకు ప్రయత్నము చేయుచున్నారు. కాని మోషేతో దేవుడు ఈలాగు చెప్పెను - మానవుని నోటిని నిర్మించిన వారెవరు? నేనే కదా! నీవు వెళ్ళుము.

దేవుని కార్యములలో పాల్గొను వారికి, తప్పించుకొనువారికి గల తేడా మొదటి వారికి అన్నియు సవ్యముగా జరుగుటయు, కాదు. ఈ రెండు రకము వారు తమ తమ ఆలోచనల చొప్పన ప్రవర్తింతురు గాని ఏమియు సాధించలేరు. దేవుడు వారితో నుండగా వారికి వ్యతిరేకముగా నుండగలవారెవరు అని తలంచుటయే ప్రాముఖ్యమైయున్నది. పని చేయువారు పౌలు వలెనే - క్రీస్తునందు ఆయన శక్తితో నేనీ పని చేయగలనని సాగిపోవలసియున్నది. ఇట్టివారు ఆశ్చర్యకరముగా దేవుని పని ఎంత చేయు దురో అది అంత సులభముగా జరిగిపోవును. వారు అనేక విషయములలో లేమి గలవారైనప్పట్టికి దేవుని పనివారు అత్యధిక ముగా ఇతరులకంటె మరి యొక్కువగా ఆశీర్వదింపబడుదురు. నేను నాను నాకొరకేమియు దాచుకొనలేదు. మీకు లాభకర మైనదేదియు మీగుల్చుకొనలేదు. నేను  బహిరంగముగా బోధించితిని ఇంటింకి తిరిగి వాక్యోపదేశము చేసితిని. నన్ను నేను ఒక మాదిరిగా ప్రదిర్శించుకొంటిని అని పౌలు చెప్పచున్నాడు.

మన చుట్టునున్న వారి ఇండ్లకు వెళ్ళుటకు సిగ్గపడి ఏమైన మరుగు చేసికొనుచున్నామా? మనలనేమైన యితరులు ప్రశ్నిం తురేమాయని నిశ్శబ్దముగా కాలము గడుపుచున్నామా? సందిగ్ధములో పడి కొట్టుమీట్టాడుచున్నావా? మనస్వంత ఆలోచన లు దేవుని మార్గముల కంటే అంత ప్రాముఖ్యమైనవా?

నేను దేవుని సువార్త విషయములో ఏమాత్రము సిగ్గుపడను ఏందుకనగా అయనను నమ్ముకొనిన వారికందరికీ ఆయన అనుగ్రహించిన శక్తియని పౌలు చేప్పచున్నాడు. యేసు క్రీస్తు - కొందరు సువార్తను బోధించుటకు కొందరు సిగ్గుపడుచుందు రు. ఈ పాపలోకములో నన్ను గూర్చిలేక సువార్తను గూర్చి సిగ్గు పడుదురో అట్టి వారిని బట్టి మనుష్య కుమారుడు తన తండ్రి మహిమతో దేవదూతల సమూహములతో ఈ లోకమునకు వచ్చినపుడు అట్టి వారిని గూర్చితాను కూడ సిగ్గుపడుదునని క్రీస్తు చెప్పచున్నాడు.

మనము యెషయాను మాదిరిగా తిసికొన్నట్లెన మనముకూడ తప్పక నేనిచ్చటనే యున్నాను. నన్ను పంపుము అని చెప్పవలసి

## Just One Sentence 70

ఒకే ఒక్క వాక్యము మాత్రమే

ఆధునిక యుగములో సంక్షిప్త పరచుట, కుదించుట యనునది అతి ప్రాముఖ్యత పొందియున్నది. పాలను గడ్డ కట్టించుట నుండి గ్రుడ్డును పొడిగా మార్చుట, బంగాళ దుంపలను పొడిగా చేయుట వంటివి ఎన్నో విచిత్రములు జరుగుచున్నవి. ఇలా అనేక రకాలైన వస్తువు వాటివాటి ఆక్రమణ స్థలమును కుదించుటకు నిర్నీకరణము చేయుచున్నారు పెద్ద రికార్డులను మైక్రోఫిల్మ్‌గా మార్చుచున్నారు. తుదకు మరణించిన దేహములను కూడ కాల్చికుప్పేడు బూడిదగా మార్చుచున్నారు.

ఇశ్రాయేలు, యూదా రాజుల జీవిత చిత్రను కూడ ఒకే ఒక వాక్యమునకు కుదించి యున్నారు. వారి 30 నుండి 70 సంవత్సరాల జీవిత చరిత్రలు ఒకే వాక్యములో కుదించియున్నారు. అతడు దేవుని దృష్టికి యదార్థముగా నడచుకొనెను, మరియు అతడు తన తండ్రియైన దావీదు మార్గములలో నడిచెను. మరియు అతడు దేవుని దృష్టిలో చెడుగా ప్రవర్తించి యరోబాము దూర్గములో నడిచి ఇశ్రయేలు పాపము చేయుటకు కారకుడయ్యెను. పైన చెప్పబడిన విభిన్నమార్గములలో అతడు దేవుని దృష్టిలో సరిగా ప్రవర్తించెనుగాని హృదయ పూర్వముగా నడువలేరు. మరియు అతడు దేవుని దృష్టిలో చెడుగా వడచుకొనెను గాని తనకు ముందున్న ఇశ్రాయేలీయుల రాజులవలె మాత్రము నడువలేరు. ఇలా అనేక రకముల రాజులన వారి ప్రవర్తనలను గమనించుడి.

అయితే మన జీవితము కూడ ఈ క్లుప్తపరచబడిన ఒక్కవాక్యము వంటిదేనా? ఆ వాక్యము మనలను గూర్చిఏమంటుంది? గతమంతా ఒక్కసారి జ్ఞాపకం చేసికొనండి, గతంలో మన ఆశలు, మన ఆలోచనలు, మన కార్యక్రమాలు, మనము నేర్చుకున్నవి, మనం చూసిన ప్రదేశాలను, మనకు తెలిసిన మనుష్యులు, పొందిన మంచివి, సంపాదించిన ధనము, ఖర్చుపెట్టిన ధనము, మనం చేస్తున్న ఉద్యోగములు, సంపాదించిన యిండ్లు, మనం ఉపయోగించే కార్లు, పుట్టిన పిల్లలను, పొందిన డిగ్రీలు మనము పొందిన అవార్డును, తిన్న భోజన పదార్థాలు, జీవన చిత్రాలు ఇలాంటివన్నీ ఒకే ఒక్క వాక్యనికి కుదించవచ్చు అయితే మనమిక్కడ ఆగి, పై వాక్యాని ధ్యానించుదాము. పై సన్నివేశములు, సందర్భములు ఈనాటివైతే మనమేవాక్యముతో సమాధానం యివ్వగలము? ఇచ్చట పౌలు చెప్పిన హెచ్చరిక ఒక్కసారి జ్ఞాపకము చేసికొందాము - తనను తాను మెచ్చుకొనువాడు గొప్ప వాడు కాదుగాని ప్రభువు మెచ్చుకొను వాడే గొప్పవాడు. మన పూర్తి జీవితమునుగూర్చి ఒక్క వాక్యములో కుదించి చెప్పాలంటె మనమేమి చెప్పగలము? గాని మనకు మనమేమి మాటలలో నిర్వజింపగలడు. ఆయన మన గురించి ఏమి చెపుతారు? తీర్పు తీర్చువాడు దేవుడైనప్పటికి అందుకు కావలసిన అంశములను అందజేయు వారము మనమే విటన్నింటి నుండియే ఆయన జీవితాన్ని ఒక్క ముక్కలో నిర్ణయించును. పాలు గడ్డ కట్టించినప్పుడు దానిలోని వ్యర్థపదార్థములన్నియు వేరు పరచబడి పోషక విలువగల పదార్థము మాత్రమే నిలిచియుండును. బంగారము కరిగించినపుడు మలినములన్నియు కానిపోయి బంగారము మాత్రమే మిగులును, గోదుమను తూర్పార బట్టినపుడు పొట్టు మాత్రమే ఎగిరిపోవును. అలాగే దేవుడు మన జీవితాలను కుదించినపుడు సంబంధములేని వ్యర్థకార్యక్రమములన్నియు అంతరించిపోవును. అయితే చివరకు ఏమి మిగులుతుంది? మనము క్రీస్తుకొరకు చేసినవి మాత్రమే మిగులును.

66 సంవత్సరాల జీవితాన్ని తీసుకుందాము. అందులో 22 సంవత్సరాల నిద్ర తీసివేద్దాము. ఇంకొక 22 సంవత్రరాల ఉపాది సమయము తీసివేద్దాము. అంటే 44సంవత్సరాలు గతించి పోయినట్లే 6 సంవత్సరాలు ఆహారము భుజించుటకు తీసివేయవచ్చు 4 లేదా 5 సంవత్సరాలు అక్కడకు ఇక్కడకు తిరుగుటకు సరిపోవును. ఒకవేళ 3 సంవత్సరాలు వార్తపత్రిక చదువటకు సరిపెట్టవచ్చును. స్కూలు కొరకు 3 స॥ల కాలము వినియోగించవచ్చు అయితే వ్యర్థముగా ఎన్నిసంవత్సరాలు అర్థం లేకుండా గడిపామో దేవునికే తెలుసు.

సరే యిప్పడు ఒక జీవిత కాలము కాకుండా ఒక్క వారాన్ని కుదించుదాము; పోయిన వారం 168 గంటలు గడిపాము. ఎవ్వరూ అంతకంటే ఎక్కువగాని, తక్కువగాని గడపలేరు. కాని వాటిని ఎలాగడిపాము? మనలనుగూర్చి క్రీస్తు మీరు హృదయపూర్వకముగా మంచిగా గడిపారని చెప్పనా? మంచిగా గడిపియుండవచ్చుగాని హృదయపూర్వకముగా కాదని మాత్రం చెప్పవచ్చును. దేవుని కొరకు మనము చేసిన పనులు మాత్రమే లెక్కలోనికి వచ్చును, పోయిన 168 గంటలు దేవుని కొరకు ఎన్ని గంటలు గడిపారు?

క్రీస్తు ఈ వారము రాకపోయినట్లైతే ఆయన వచ్చుటకు మరియొక 168 గంటలు కలవు. ఈ సంవత్సరము ఆయన రాని

పాతవాటికి నూతన హృదయములు New hearts for Old

ఈ మధ్య రేడియోలో ఒక జానపదగేయాన్ని విన్నాము అది యిలావుంది - నా హృదయానికి కిటికీలు ఉంటే నీవు నా హృదయం నిండా నీకోసం దాచిన ప్రేమని చూస్తావు. అయితే నిజంగా మన హృదయానికి కిటికీలు ఉంటే ఏమి చూడగలము దైవ గ్రంథమందు మొట్టమొదటి ఆజ్ఞ ఏమనగా - నీవు నీ పూర్ణహృదయముతో నీ దేవుడైన యెహోవాను ప్రేమించుము. గనక మన హృదయంనిండా దేవుని యెడలగల ప్రేమ చూచు వారికి కనిపిస్తుటుంది.

ఎక్కువ మంది హృదయాలు దేవుని గూర్చిన ప్రేమతో నిండి యుండలేదు. అకస్మాత్తుగా ఈ హృదయాలన్ని ఎంతో మార్పుచెందుతు ఒక శవంనుండి గుండెను తీసి బ్రతుకుతున్న మనిషి యొక్కచెడిపోయిన హృదయానికి బదులుగా అమర్చుతున్నారు. వైద్య శాస్త్రము ఎంతో అభివృద్ధిచెంది విచిత్రమైన విజయాలను సాధించింది.

అయితే పైన చెప్పిన ఆపరేషన్ క్రొత్త వేమి కాదు. ఎందుకంటే ఇశ్రయేలీయుల గూర్చిచెపుతూ దేవుడిలా అన్నాడు - నేను మీకు నూతన హృదయమును, నూతన అత్మనుకూడ అనుగ్రహిస్తాను. అయితే రాతివంటి మీ హృదయాన్ని మీ శరీరం నుండి తిసివేస్తాను. మీకు మాంసపు గుంజను దయచేస్తాను.

మనుష్యునికంటే చాల ముందుగానే దేవుడు ఈ ఆపరేషన్ గురించి చెప్పియున్నాడు. మనలోని రాతిహృదయాన్ని తీసివేసి దేవుని ప్రేమించగల హృదమాన్ని పెడతానను మాట యిచ్చియున్నాడు.

మన హృదయాలు ఎలాంటివి మనకు హృదయమివ్వడం అవసరమా? అయితే ఈ ఆపరేషను మనకు మనమేచేసికొనగలము. దేవుడు మనలను ఈలాగు గద్దించుచున్నాడు- మీరు పశ్చాత్తాపపడి మీ పాపములన్నింటి నుండి వెనుకకు మళ్ళుడి. అప్పడు మీ జీవితములకు అన్యాయము జరుగదు. మీ పాపములన్నియు దూరముగా త్రోసివేయుడి. మీ హృదయమును మీ ఆత్మలు కుడనూ కను పరచుకొనుడి. మీరెందుకు నశించెదరు? మరణించువారి మరణమును గూర్చి నాకేమియు సంతోషము లేదు - అని దేవుడు చెప్పచున్నాడు. అందువలన మీ హృదయములు త్రిప్పకొని జీవించుడి.

ఈనాడు మనచుట్టునున్న ప్రపంచములో హృద్రోగములు ఎక్కువగానున్నవి. వీటితోనే నశించి పోవుచున్నారు. అన్నింటికంటే ముఖ్యముగా హృదయము మోసకరమైనది. ఎంతో కుశలమైనది గనుక అది మరణించును. అయితే నూతన హృదయమును పొందుటయే నిరీక్షణయై యున్నది. మన హృదయము దేవుని యెడల ప్రేమతో నిండియుండుటయే మూలాధారమై యున్న ది. పౌలు చెప్పిన దేమనగా -దేవుడు, క్రీస్తును మృతులలో నుండి లేపెనని మనము విశ్వసించిన యెడల తప్పక రక్షణ నొందుదుమని యేలయనగా హృదయమే నీతిని విశ్వసించవలసి యున్నది. అందువలన మనము పూర్ణ హృదయముతో, పూర్ణ మనస్సుతో, పుర్ణ విశ్వాసముతో చెడు మనస్తత్వమునుండి దూరముగా దేవుని సమీపించవలసి యున్నది.

పేతురు వైద్యుడు కాదుగాని అతడు ఈలోకములో ఒక్కొక్కని సమస్యలు, వ్యాధులు వెంటనేగ్రహించి యుండెను. అనగా అనేకుల హృదయమును అత్యాశలతో నింపుకొనియున్నారు.

క్రీస్తుకనుగొనిన దేమనగా హృదయమునుండే చెడు ఆలోచనలు, హత్యలు, వ్యభిచారములు, దొంగతనములు, అబద్ధసాక్ష్యములు, దైవ దూషణలు మొదలగునవన్నియు బయలువెడలును. మరణమునుండి రక్షించుటకు ఆపరేషన్ చేయుట సహజమే. హృదయమునకు సంబంధించినవన్నియు మరణకరమైన వ్యధులే.

అయితే మన నిరీక్షణ ఏమనగా నూతన హృదయము. దేవుడు యిర్మియా ద్వారా తన ప్రజల గురించి ఈలాగు చెప్పచున్నాడు - వారికి నన్ను తెలిసికొను హృదయము నిత్తును, నేనే దేవుడనని తెలియజేతును మరియు వారు నా ప్రజలు, నేను వారి దేవుడను. ఏలయనగా వారు తమ పూర్ణ హృదయముతో నా తట్టు తిరుగుదురు.

మనము దేవునివైపు మళ్ళుకొనిన యెడన అప్పడాయన మనకు నూతన హృదయమును దయచేయును. ఈ హృదయము ద్వారా బ్రతుకుటయే గాక నిత్య జీవము పొందును. దేవుని ప్రేమ మనలో ఉన్నయెడల మనమంతా మన పరలోకపు తండ్రికి మనకు కిటికీలున్న యెడన దేవా! దాని నిండా నీ కొరకు దాచబడిన ప్రేమయే కనిపించును. అప్పడు హృదయాంతరంగము ఎరిగిన దేవుడు కిటికీలలో పని లేకయే ఈలాగు చెప్పను. ప్రభువునైన నేను నీ హృదయమును వెదకితిని. నేను ఎవని క్రియల ఫలమును వారికిచ్చుటకు ప్రయత్నింతును. సంతోషకరమైన వ్యాధిగ్రస్తులమగు మనము దేవుని ఈ విధముగా స్తుతింతుము. ప్రతభువా నన్నుస్వస్థతపరచుము, రక్షించుము. నీవే నా స్తుతికిమూలమైయుండగా నేను రక్షింపబడుదును.

## పాతవాటికి క్రొత్త హృదయములు
# New hearts for Old 71

ఈ మధ్య రేడియోలో ఒక జానపదగేయాన్ని విన్నాను. అది ఇలావుంది - నా హృదయానికి కిటికీలు ఉంటే నీవు నా హృదయం నిండా నీకోసం దాచిన ప్రేమని చూసావు. అయితే నిజంగా మన హృదయానికి కిటికీలు ఉంటే ఏమి చూడగలము? దైవ గ్రంథములోని మొట్టమొదటి ఆజ్ఞ ఏమనగా - నీవు నీ పూర్ణ హృదయముతో నీ దేవుడైన యెహోవాను ప్రేమించుము. గనుక మన హృదయం నిండా దేవుని యెడల గల ప్రేమ చూచె వారికి కనిపిస్తుంటుంది.

ఎక్కువ మంది హృదయాలు దేవుని గూర్చిన ప్రేమతో నిండి యుండలేదు. అకస్మాత్తుగా ఈ హృదయాలన్నీ ఎంతో మార్పు చెందుతూ ఒక శవము నుండి గుండెను తీసి బ్రతుకుతున్న మనిషి యొక్క చెడిపోయిన హృదయానికి బదులుగా అమర్చుతున్నారు. వైద్య శాస్త్రము ఎంతో అభివృద్ధి చెంది విచిత్రమైన విజయాలు సాధించింది. అయితే పైన చెప్పిన ఆపరేషను క్రొత్తవేమీ కాదు. ఎందుకంటే ఇశ్రాయేలీయుల గూర్చి చెపుతూ దేవుడిలా అన్నాడు - నేను మీకు క్రొత్త హృదయమును, క్రొత్త ఆత్మను కూడ అనుగ్రహిసాను. అయితే మీ రాతివంటి మీ హృదయాన్ని మీ శరీరం నుండి తీసివేసాను. మీకు మాంసపు గుండెను దయచేసాను.

మనుష్యునికంటే చాల ముందుగానే దేవుడు ఈ ఆపరేషను గురించి చెప్పియున్నాడు. మనలోని రాతి హృదయాన్ని తీసివేసి దేవుని ప్రేమించగల హృదయాన్ని పెడతానని మాట ఇచ్చియున్నాడు.

మన హృదయాలు ఎలాంటివి? మనకు హృదయ మార్పిడి అవసరమా? అయితే ఈ ఆపరేషను మనకు మనమే చేసికోనగలము. దేవుడు మనలను ఈ లాగు గద్దించుచున్నాడు. మీరు పశ్చాత్తాపపడి మీ పాపములన్నింటి నుండి మనస్సుకు మళ్ళుడి. అప్పుడు మీ జీవితములకు ఆటంకము జరుగదు. మీ పాపములన్నియు దూరముగా త్రోసివేయుడి. మీ హృదయములు మీ ఆత్మలు కుడ క్రొత్త పరచుకొనుడి. మీరెందుకు నశించెదరు? మరణించువారి మరణమును గూర్చి నాకేమియు సంతోషము లేదు - అని దేవుడు చెప్పుచున్నాడు. అందువలన మీ హృదయములు త్రిప్పుకొని జీవించుడి.

ఈనాడు మన చుట్టు నున్న ప్రపంచములో హృద్రోగములు ఎక్కువగా నున్నవి. వీటితోనే నశించి పోవుచున్నారు. అన్నింటికంటే ముఖ్యముగా హృదయము మోసకరమైనది. ఎంతో కుటిలమైనది గనుక అది మరణించును. అయితే క్రొత్త హృదయమును పొందుటయే నిరీక్షణయై యున్నది. మన హృదయము దేవుని యెడల ప్రేమతో నిండియుండుటయే మూలాధారమై యున్నది. పౌలు చెప్పిన దేమనగా మనము దేవుడు క్రీస్తును మృతులలో నుండి లేపెనని విశ్వసించిన యెడల మనము తప్పక రక్షణ నొందుదుమని యేలయనగా హృదయమే నీని విశ్వసించవలసి యున్నది. అందువలన మనము పూర్ణ హృదయముతో, పూర్ణ మనస్సుతో, పూర్ణ విశ్వాసముతో చెడు మనస్సాక్షి నుండి దూరముగా దేవుని సమీపించ వలసి యున్నది.

పైరు వైద్యుడు కాదుగాని అడు ఈలోకములో ఒక్కొక్కని సమస్యలు, వ్యాధులు వెంటనే గ్రహించి యుండెను. అనగా అనేకుల హృదయమును ఆశ్యాశలతో నింపుకొని యున్నారు. క్రీస్తు కనుకొనిన దేమనగా హృదయము నుండే చెడు ఆలోచనలు హత్యలు, వ్యభిచారములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దైవ దూషణలు మొదలగున వన్నియూ బయలువెడలును. మరణము నుండి రక్షించుటకు ఆపరేషను చేయుట సహజమే. హృదయమునకు సంబంధించిన వన్నియు మరణకరమైన వ్యాధులే.

అయితే మన నిరీక్షణ ఏమనగా క్రొత్త హృదయము దేవుడు యిర్మీయా ద్వారా తన ప్రజల గురించి ఈలాగు చెప్పుచున్నాడు - వారికి నన్నెరిగికొను హృదయము నిత్తును, నేనే దేవుడనని తెలియజేతును, మరియు వారు నా ప్రజలు, నేను వారి దేవుడను. ఏలయనగా వారు తమ పూర్ణ హృదయముతో నాతట్టు తిరుగుదురు.

మనము దేవునివైపు మళ్ళుకొనిన యెడల అప్పుడాయన మనకు క్రొత్త హృదయమును దయచేయును. ఈ హృదయ వ్యాధి గ్రస్తుడు బ్రతుకుట యే గాక నిత్య జీవము పొందును. దేవుని ప్రేమ మనలో పెల్లుబికిన యెడల మనమంతా మన పరలోకపు తండ్రికి మనకు కిటికీలున్న యెడల దేవా! దాని నిండా నీ కొరకు దాచబడిన ప్రేమయే కనిపించును. అప్పుడు హృదయాంతరంగము తెలిసిన దేవుడు కిటికీలలో పని లేకయే ఈలాగు చెప్పును. ప్రభువునైన నేను నీ హృదయమును వెదకితిని. నేను కళ్ళతో ఎవని క్రియల ఫలమును వారికిచ్చుటకు ప్రయత్నింతును. సంతోషకరమైన వ్యాధిగ్రస్తులముగ మనము దేవుని ఈ విధముగా స్తుతింతుము. ప్రభువా నన్ను స్వస్థపరచుము. రక్షించుము. నీవే నా స్తుతికి మూలమై యుండగా నేను రక్షింపబడుదును.

## కదలండి

**Move 72**

నీవు సరియైధ దారిధ ధ్నప్పటికీ నీవు కదలకుండా నిటారుగా నిలుచంటే ఎవరివల్లధైధా పడిపోవచ్చుధ. అందువల్ల నీవు ప్పకుండా కదలాలి!! ఈ చిధ్న వాక్యవ పీర చదివిధపుడు అందులోని లాజిక చూసే ఆశ్చర్యంగా వుంటుంది. ఈ విషయాన్ని ప్పకుండా దేవుని విషయంలో కూడా వధకు వరించ వచ్చుధ.

చాలా సార్ల అధేక వుంది స్యాన్ని లుసుకొని బాపిస్మవ పొందిధ రవ్ ఇక ావు చేయవలసిధ దేవీ లేదని లంచి సంోషవుగా విశ్రాం తీసికొధ చందరు. స్యాధ్వేషణ వురచి పోవుదరు. ఈ వధ్య బంగారు గని ఒకటి గురించి లుసుకుధ్నావ. వారు ఆ గనిలో ఏవీలేదని లుసుకొధ వరకు కృషిచేసూధ వుంటారు. సాధారణంగా బంగారం కొన్ని వేల వందల అడుగుల లోలో భూవిలో దాచబడి వుంటుంది. ఎక్కడో ఊరిబయుట నిర్జధ ప్రదేశంలో వుంటుంది. ఒక్కసారి బంగారు గని దొరికిధ రవ్ వెంటధ పని ప్రారంభవవుుంది. ్రవ్వుట, పగులగొట్టుట, శుద్ధిచేయుట ఎంో శ్రద్ధగా ప్రారంభిసారు. లివైధ వాడు ఎవరైధధ ధ జీవివురా శ్రవుించి బంగారం కొరకు వెదకడు. ఒకవేళ కధగొధ్నా వెంటధ దానిని శుద్ధి చేయకుండా ఊరకొధడు.

స్యవాక్య విషయవలో కూడా ఇదే సూ్రవ వరించధ. ఈ స్యవధ లిసికొధటకు వధవ శ్రవుించి వైక వలసి యుధ్నది. ఒక విషయవధ దాచిపెట్టుట దేవుని వహివయైయుధ్నది. దేవుడు భూగర్భవలో బంగారవధ వాత్రవే దాచిపెట్ట లేదు. ఆయధ ధ స్యవాక్యవధ గూడ జ్ఞాధలధండి వివేకులధండి వరుగ పరచి యుధ్నాడు. అందువలధ బెరయులోని వారు వెదకిధట్లుగా లేఖధవలధ వధవ నిరంరవ వెదక వలసి యుధ్నది. దేవుని విషయవలధ వెదకుటలో వధవ ఎంో జాగ్రగా ధండవలసి యుధ్నది. అజాగ్ర వల్లధ చాలావుంది బంగారవ గాని స్యవగాని కధగొధలేరు.

స్యవధ కధగొధ్న ర్వా వధవేవి చేయవలసియుధ్నది. యేసు వధకు చెప్పిధ దేవధగా ఒక వధష్యుడు ధధవధ కధగొని ఏవి చేసెధో చూడుడి. అతడు ధకుధ్న దంయు అవ్మివేసి ఒక పొలవధ కొధధ. అతడు సరియైధ దారిలో పని చేయుటకు లంచెధ. కదలండి!! అంే పధల చేసిధంర వాత్రవధ రక్షింపబడవు. గాని పధల జరుపకుండ రక్షణ దొరకదు.

వరియొక విషయవ లిసకొధట ఎంో చివ్రవగా ధండధ. యేసు క్రీసు తీర్పు సింహాసధవపై కూర్చుండి శపించబడిధ వారలారా! ధా యెద్దధండి పొండి యని ఆయధ సెలవిచ్చెధ. ఇది ఎందుకధగా వాళ్ళు పాపవ చేసియుధ్నారని కాదుగాని వారు జీవించి యుండగా దేవునికొరకు ఏ పనియు చెయలేదని వారు శపించ బడుదురు. ఎట్లధగా - ధధ ఆకలిగొని యుండగా ధాకు భోజధవ పెట్టలేదు. దప్పిగొని యుండగా దాహవియ్యలేదు అని యుధ చెప్పుచుధ్నాడు.

వధవ ఆలోచిసే సోవరంధవే పాపవంటికీ వూలవ. ఒక్క లాంు ఉధ్న వాడు దానిని జాగ్రగా భూవి్రవ్వి భూవిలో పాపెట్టెధ. అని యజమాని రిగి వచ్చిధప్పుడు అతడు దానిని ంచివేయుటకు సిద్ధపడెధ. అంే ంది దేవునికి అంగీకారవగా లేదు. దేవునికి వరి యెక్కువగా కావలసి యుధ్నది. ఆయధకు వధవ కూడా అధేకులవ కావలసి యుధ్నది. వధవ స్యవధ లుసుకుధ్న ర్వా ఏవి చేసుధ్నావ? వధవ ఏసుక్రీసు శిష్యులవలె స్య సాక్షులవలె జీవిసుధ్నావా?

ధధ్న పంపిధ వాని ంష్ట ప్రకారవ ధడచుకొధటయె ధా శరీరవ పని యని యేసు క్రీసో వధవ చెప్పుగలవా?

అంే ఇది స్యవార్గవే. ఇందులో సందేహవ లేదు. వధ వైకవేళ బంగారు గని కధగొధ్నావధకోండి. అంే దాసో వధవేవి చేయుదువు అధధదే ప్రశ్న. ్వరలో వధ యజమానికి వధ కార్యక్రమాలన్ని వివరించవలసి యుధ్నది, అంే వధవ వట్టిచేలో ఆయధధ సవీపించకుండ చూచుకొధవలసి యుధ్నది.

## అవివేకులు

**Fools 73**

ఒకప్పుడు ఒక చక్కని సామెత యున్నది. అదేమనగా - ఒకడు తనకేమియు తెలియక పోయినను, తనకేమియు తెలియదని తెలియకపోయినను అట్టి వాడు అవివేకి యనబడును. అట్టి వారి నుండి తప్పించుకొనుము. ఒకని కేమియు తెలియక, తనకు ఏమియు తెలియదని గ్రహించిన వాడు అమాయకుడై యున్నాడు. అట్టి వానికి నేర్పించుము.

ఒక అవివేకికి, అమాయకునికి చాలా భేదమున్నది. ఇట్టి వారిని గూర్చి సొలొమోను ఈలాగు చెప్పుచున్నాడు - అవివేకి యొక్క త్రోవ అతని దృష్టిలో సరియైనదిగా కనిపించును. కాని ఆలోచన వినువాడు ఎంతో జ్ఞానియై యున్నాడు. మరియు జ్ఞానులు ఇలా చెప్పుచున్నారు - అవివేకి తన తండ్రి మాట వినడొల్లడు. అంతే గద్దింపును లక్ష్యపెట్టువాడు వివేకి యనబడును.

పౌలు చెప్పిన విధముగా బైబిలు స్కూలు నందు ఒక్క వారము గమనించినచో ఎవరైనను తనకు తెలుసు అని తలంచిన యెడల అతనికేమియు తెలియదు అని అర్థము. మరియు అతడెంతో తెలిసికొన వలసి యున్నది. దీనికి అర్థమేమనగా మనకేమియు తెలియదు. అంతే దేవుని సహాయముతో మనము తెలిసికొనవలసి యున్నది. ఇట్టి ఆలోచనా విధానము లేనిచో అతడేమియు తెలిసికొనలేడు.

మనమందరము ఒక యవ్వనస్తుడైన కుర్రవాడు తన తండ్రిని విడిచి వెళ్ళిపోవుట గురించి విని యున్నాము. అతడు తన తండ్రి కేమియు తెలియదని తలంచెను. అంతే అతడు కొన్ని సంవత్సరముల తర్వాత తిరిగి రాగా తన తండ్రి ఎంతో సంపాదించి యుండుట చూచి ఎంతో ఆశ్చర్య పోయెను. అతడు తనకేమియు తెలియదని గ్రహించక తండ్రి మాటను తృణీకరించి సొలొమోను చెప్పిన ట్లుగా అవివేకి యయ్యెను.

నిజంగా ఆలోచిస్తే దేవుని దృష్టిలో మనమందరము చిన్న పిల్లలమై యున్నాము. మనమెట్లుండవలెనో మనకేమియు తెలియదు. సొలొమోను తన పరిస్థితిని గ్రహించి ఈలాగు చెప్పియుండెను. నేను ఎంతో బాల్యములో నున్న వాడను. బయటికి పోవుటయైనను, లోనికి వచ్చుటయైనను నాకు తెలియదు అని తలంచెను. అనేకమంది తమ కేమియు తెలియదని గ్రహించక గాలికి కొట్టుకొని పోవుదురు. ఈలోక జ్ఞానము వారిని అట్లు నడిపించుచున్నది. ఎవరిలోనైనను ఈలోక జ్ఞానము అధికమైన కొలది దేవునికి దూరముగుట సహజముగును. ఈలోక జ్ఞానము అత్యధికముగా సంపాదించి దేవుని దృష్టిలో గాలికి కొట్టుకొని పోవుట ఎంతో అవివేకమును, విచారకరమునై యున్నది. దేవుడు పౌలు ద్వారా చెప్పిన దేమనగా - నేను జ్ఞానుల జ్ఞానమును నాశనము చేయుదును. గర్విష్ఠుల గర్వమును ఎందుకు పనికి రాకుండ చేయుదును. గనుక ఈలోకపు జ్ఞానము దేవుని దృష్టిలో వెర్రినై యున్నది.

మన జీవిత విషయాలను ఆలోచిస్తే మన చుట్టు నున్న నేటి ప్రపంచము అజ్ఞానములో మునిగి యుండియు తనకేమియు తెలియదని వారికి తెలియదు. అందును వారేమాత్రము లెక్క చేయుటయు లేదు. వీరందరూ దేవుని దృష్టిలో వెర్రివారై యున్నారు. వీరందరూ ఎల్లప్పుడూ చదువుచు, కాలేజీలలో, యూనివర్సిటీలలో విద్యార్థులను కూడబెట్టి వారికి రకరకాల అంశాలను బోధిస్తూ వాళ్ళ శక్తి సామర్థ్యాలను, సమయాన్ని ఈలోక సంబంధ విషయముల కొరకు వాడుచున్నారు గాని దేవుని సత్యమును మాత్రము తెలిసికొన లేక పోవుచున్నారు. దీనికి అర్థము వారికేమియు తెలివితేటలు లేవని కాదు. ఎట్లనగా వారివారి సబ్జెక్టులలో సైన్సులో గాని, ఆర్ట్సులో గాని ఎంతో సాధించిన విజయాలు ఉన్నను వారు దేవుని విషయములో క్రీస్తు వచ్చునాటికి తమ తమ పరిస్థితులు ఏమిటని ఆలోచించవలసి యున్నది. అంతేగాక నేనెప్పుడు ఎక్కువనుకొను అనేకులు బయట వర్షములో నిలబడి యుండుట ఒక్కసారి జ్ఞాపకము చేసికొనవలసి యున్నది. ఈలోక జ్ఞానము కంటే దేవుని గూర్చిన జ్ఞానము ఎంత విలువైనదో గ్రహించవలెను.

క్రీస్తు తననెరుగని వారిపై, సువార్తకు అవిధేయులైన వారిపై పగ తీర్చుకొనుటకు ఆయన అగ్ని మంటలలో ఈ భూమిపైకి వచ్చునని పౌలు చెప్పియుండెను.

అజ్ఞానము సంతోషింప దగినది కాదు. మనమందరము సొలొమోను, పౌలు చెప్పినట్లుగా అజ్ఞానులమని తెలిసికొని జ్ఞానము కొరకు తండ్రిని వేడుకొనవలసి యున్నది. అట్లు వేడుకొనిన ప్రతి వారికి జ్ఞానము అనుగ్రహించబడును. అలాగని మనము నిద్రాసకులమై యుండక మెళకువగలిగి దేవుని జ్ఞానమును పొందుటకు అర్హులముగునట్లుగా రక్షణ మార్గములో నడువవలసి యున్నాము. మనము తెలిసికొన్నకొలదీ మనము దేవుని గూర్చిన జ్ఞానము అభివృద్ధి యగుచుండును. వినుట ద్వారా విశ్వాసము కలుగును. వినుట యనునది దేవుని వాక్యము ద్వారా జరుగును.

మనము తెలిసికొనిన మరియు తెలిసికొన్నామని తెలిసికొనవలెను. తమ దేవుని తెలిసికొనిన జనులు బలవంతులై యుండి తాము తెలిసికొన్నది ఇతరులకు కూడ బోధింతురు. మరియు దేవుని గూర్చిన జ్ఞానము గలవారందరు అంతరిక్షములోని జ్యోతులవలె ప్రకాశించి కాంతి లీనుచు నిత్యరాజ్యమును స్వతంత్రించు కొందురు.

కావలసిన వాటిని ఇవ్వక నీవు సమాధానముతో పొమ్మ నీ శరీరమును వెచ్చగా కాపాడుకొనుము అని చెప్పుట ఎంతో వ్యర్థము. ఆహారము లేనివారికి ఆహారమును, వస్త్రములు లేని వారికి వస్త్రములను ఇచ్చుటలో నిజమైన ప్రేమ కనిపించును.

అధికముగా మాటలాడుట ద్వారా కాదుగాని అధికముగా సహాయము చేయువారు దేవుని కిష్టులుగా నుందురు. ఒక పాత సామెత ఈలాగు చెప్పుచున్నది. క్రియలు పెద్ద పెద్ద మాటల కంటే గట్టిగా మాటలాడును. పరిసయ్యులు వేషధారులై పొడవైన అంగీలు వేసికొని తిరుగుచుండగా వృద్ధురాలైన ఒక విధవరాలు తన కున్న రెండే రెండు కాసులను కానుకల పెట్టెలో వేసి యుండెను. సీమోను పేతురు యేసు క్రీస్తు నొద్దకు కూర్చొని ఆయన పాపాత్మురాలైన స్త్రీ తన పాదములు పట్టుకొని నిచ్చినందుకు ఖండించు చుండగా మరియు ఆయన పాదములు తైలముతో అభిషేకించుచు వాటిని ముద్దుపెట్టుకొనుచు తన జుట్టుతో ఆ పాదములను తుడుచు చుండెను.

విధవరాలు గాని, మరియ గాని ఘన కార్యములెవ్వియు చేయలేదుగాని తమకు తోచిన రీతిలో అత్యధికముగా చేసిరి. రెండు కాసులు గొప్ప ధనము కాదుగాని ఆ విధవరాలికున్న సమస్తమును ఆ రెండు కాసులే. మరియ చేసిన కార్యము ఎంతో స్వల్పమేగాని అది ఎంతో ప్రేమను సూచించుచున్నది. వారికి చేతనైనది వారు చేసిరి. అంతే మనలను మనమే ఒక ప్రశ్న వేసి చిన్న చిన్న పనులు చెయటకు పెద్ద అవకాశం కొరకు కనిపెట్టుచు కాల యాపన చెయుచున్నామా? మనం పెద్ద మొత్తం కోసం చిన్న చిన్న కాసులను కూడబెట్టుచు కాలం వ్యర్థపరుస్తున్నామా? ఒక పెద్ద ఘనకార్యం చెయ్యాలని తలంచుకొని ఏమియు చేయక

ఊరుకున్నామా?

ఈ రోజుకంటే ముందేమియు చేయలేము కాని ఈ రోజు దాటకూడదు. ఎందుకంటె ఈ రోజు మన జీవితాల్లో మళ్ళీ రానే రాదు. మన మెవరి కైన దయ చూపించదలచినచో, ఏదైన మంచి పని చేయదలచినచో ఇప్పుడే చేయుట ఉత్తమమైన కార్యము.

# అది ఇప్పుడే చేయుము

**Do it Now 74**

ఈ జీవితములో గెలవాలని తలంచుచున్నావు. కాని ఒకేసారి నీ పొరుగువానికి నీవు ఏదైనా సహాయం చెయ్యాలన్నా, ఏదైనా మంచిపని చెయ్యాలన్నా అది ఇప్పుడే చెయ్యాలి. ఎందుకంటే ఈ నిముషాన్ని తిరిగి నీవు చూడలేవు.

ఆ మంచి పని చెయ్యడానికి తగిన సమయం ఎన్ని సార్లు మనం జబ్బుతో ఉన్న మనిషికి ఒక కార్డు ముక్క వ్రాయాలని తలంచుచూ కాలం గడుపుతుంటాము. చివరకు ఆ పోస్టు చేసిన కార్డు చేరేసరికి ఆ వ్యాధి గ్రస్తుడు మరణించేసాడు. అందుకే ఏ మంచి పనైనా చెయ్యడానికి తగిన మంచి సమయం. ఈ విషయంలో సామ్యూల్ జాన్సన్ ఇలా అన్నాడు. ఎవరైనా ఏదో ఒక పెద్ద ఘనకార్యం ఒక్కసారిగా చెయ్యాలని తలంచితే చివరకు ఏదీ చెయ్యలేడు. ఒక కప్పు చల్లని నీరు ఎంతో గొప్ప విషయం కాదుగాని అందును క్రీస్తు చెప్పిన ప్రకారముగా నేను మీతో చెప్పున్న ప్రకారముగా కొంచెము దాహము నా సహోదరుని కిచ్చిన యెడల అట్టి వాడు తన బహుమానమును కోల్పోడు.

ఒక మంచి పని చేయుటకు ఎల్లప్పుడు తగిన మంచి సమయము. నిన్నెవరూ గమనించవలసిన పని లేదు. ఇవి మన దైనందిన జీవితములో చేయవలసిన దేవునికి ప్రీతికరమైన చిన్న చిన్న పనులైయున్నవి. దేవుడు నీగలవారిని రోగులను దర్శించమని అజ్ఞాపించియుండెను. ఆకలి గొన్న వానికి ఆహారము పెట్టుమని, బీదలకు వస్త్రములిమ్మని ఆజ్ఞాపించి యుండెను. మిక్కిలి అల్పులైన ఈనా సహోదరులలో ఏ ఒక్కరికి మీరు సహాయము చేసిన యెడల అది నాకు చేసినట్లే యని యేసు క్రీస్తు చెప్పినప్పుడు వారెంతో అశ్చర్యపడిరి. యాకోబు చెప్పిన ప్రకారముగా నిజమైన మతము అనగా తల్లిదండ్రి లేని వారిని, విధవరాండ్రను, బాధలలో నున్న వారిని దర్శించుట వారు ఈ ప్రపంచములో నిరాక్షేపణులై యుండుటయని.

మనము దేవుని సంతోషపెట్టు ఒకే ఒక మార్గము ఏమనగా ఆయన బిడ్డలైన మన సహోదరులకు దయ చూపించుటయే. దేవుని యెడల గల మన ప్రేమను మన సహోదరుని ప్రేమించుట ద్వారా గాక మరెట్లు చూపగలము? యోహాను ఈ విషయమును ఈ విధముగా స్పష్టపరచుచున్నాడు - ఒకడు నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పుచు తన సహోదరుని ద్వేషించిన యెడల అట్టివాడు అబద్ధికుడగును. ఎట్లనగా ఒకడు తాను చూచుచున్న తన సహోదరుని ప్రేమించలేని యెడల తాను చూడని తన దేవుని ఎట్లు ప్రేమించగలడు? ఆ ప్రకారముగా ఆజ్ఞాపించుచున్నాడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమించవలెను.

ప్రేమ అనునది విశ్వాసము వలెనే మాటల ద్వారా కాదుగాని క్రియల ద్వారా వ్యక్తపరచబడును. మనము ఒకరిని ప్రేమించిన యెడల దానిని వ్యక్తముచేయక నిర్లక్ష్యము చేసిన యెడల మన ప్రేమను బుజువు చేసికొనలేము. మన నీ క్రియలను గూర్చి యాకోబు ఈలాగు చెప్పుచున్నాడు - బాధలో నున్న వానికి శరీరమునకు